తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ : fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
25-9-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 238 పేజీలు: 10+4 వెల: 6.50





మంగళశారం హైదరాబాద్‌లో మొగిలయ్యకు ఇంటిస్థలం పత్రాలను అందజేస్తున్న సిఎం రేవంత్

## మొగిలయ్యకు ఇంటిస్థలం పత్రాలను అందజేసిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్24:** ప్రముఖ కిన్నెర వాయిద్యకారుడు పద్మశ్రీ దర్శనం మొగిలయ్యకు ఇంటి స్థలం ధృవపత్రాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు. మొగులయ్యకు హయత్‌నగర్‌లో 600 చ.గజాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఇందుకు సంబంధించి స్థల ధృవీకరణ పత్రాలను మొగిలయ్యకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ కూడా పాల్గొన్నారు. స్థల ధృవీకరణ పత్రం అందజేయడంపై మొగిలయ్య సంతోషం వ్యక్తం చేశారు.

## నగరంలోని చెరువుల వద్ద ఇక 'నిఘా నేత్రాలు'

>> డెవలప్‌మెంట్, హైదరాబాద్ మెట్రో రైలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపు విషయంలో అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఆక్రమిత చెరువులు, నాలాలతో పాటు మూసీ పరివాహక ప్రాంతాల పరిధిలో నివసించే అర్హులైన పేదల వివరాలు సేకరించాలని ఆదేశించారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం లేదా ఇతర ప్రత్యామ్నాయం చూపి వారికి భరోసా ఇచ్చే ప్రయత్నం చేయాలని ఆదేశించారు. ఔటర్‌రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు,కుంటలు,నాలాలు అన్నింటిని గుర్తించి ఎఫ్‌టిఎల్,బఫర్ జోన్లను గుర్తించాలని చెప్పారు. హైదరాబాద్ సిటీలో అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రతీ చెరువు,నాలాల ఆక్రమణల వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. వీటికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో నిజమైన అర్హులైన పేదలకు నష్టం జరగకుండా ప్రభుత్వం చేపట్టే చర్యలు ఉండాలని అప్రమత్తం చేవారు.

మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ అభివృద్ధిలో భాగంగా నిర్వాసితులయ్యే కుటుంబాలకు 16వేల డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ రివర్ బెడ్(నదీ గర్భం),బఫర్ జోన్‌లో ఉన్న నిర్మాణాలకు పునరావాసం కల్పించేందుకు వీటిని ఉపయోగించనున్నారు. ఇప్పటికే అధికారులు చేపట్టిన సర్వే ప్రకారం 10,200 మందిని నిర్వాసితులుగా గుర్తించారు. రంగారెడ్డి,హైదరాబాద్,మేడ్చల్... మూడు జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారుల బృందాలు బుధవారం ఇంటింటికి వెళ్లి అక్కడున్న ప్రజలకు ఎక్కడెక్కడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయిస్తారో తెలియజేయనున్నారు. ముందుగా రివర్‌బెడ్‌లో ఆక్రమణలో ఉన్న 1600 ఇళ్లను తొలగించి... అక్కడ ఉన్న వారిని తరలిస్తారు. మూసీ బఫర్ జోన్‌లో నివసించే వ్యక్తులు,నిర్మాణాలకు ఆర్‌ఎఫ్‌సిటిఎల్‌ఏఆర్‌ఆర్ చట్టం ప్రకారం పరిహారం చెల్లిస్తారు. నిర్మాణ ఖర్చుతో పాటు వారికి పట్టా ఉంటే భూమి విలువను పరిహారంగా చెల్లిస్తారు. డబుల్ బెడ్రూం ఇల్లు కూడా కేటాయిస్తారు. మూసీ బాధిత ప్రజలందరికీ చట్ట ప్రకారం పునరావాసం కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే భరోసా ఇచ్చారు. ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా అధికారులతో కలిసి మూసీ పరివాహక ప్రాంతంలో పర్యటించారు. నిర్వాసితులను సంప్రదించి పునరావాసం కల్పించే ప్రక్రియను కలెక్టర్లు బుధవారం ప్రారంభించనున్నారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గానికి సంబంధించి పూర్తి స్థాయి నివేదికను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓల్ట్ సిటీ మెట్రో విస్తరణ పనులను వేగంగా చేపట్టాలని చెప్పారు. మెట్రో మార్గాలకు సంబంధించిన భూసేకరణ,ఇతర అడ్డంకులుంటే అధికారులు వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించి,పరిష్కరించాలని సూచించారు. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్,ఎంజీబీఎస్ నుంచి చంద్రాయణగుట్టతో పాటు మెట్రో విస్తరణకు సంబంధించి పలు అంశాలను ఈ సందర్భంగా అధికారులు సిఎంకు వివరించారు. దసరాలోపు మెట్రో విస్తరణ రూట్‌కు సంబంధించి పూర్తిస్థాయి డిపీఆర్‌ను సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాలని సిఎం చెప్పారు. సిఎం వద్ద జరిగిన సమావేశానికి మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్, మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జిహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి,హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సలహాదారు శ్రీనివాసరాజు, రంగారెడ్డి,హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఎన్ఆర్ఐ కోటా మోసం

### ఎంబిబిఎస్ ప్రవేశ నిబంధనలపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** ఎంబీబీఎస్ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం ఇటీవల పంజాబ్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఆర్ఐ కోటా నిబంధనను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. ఆ కోటా మోసం తప్ప మరొకటి కాదని ఘాటుగా వ్యాఖ్యానించింది. వైద్య కళాశాలల ప్రవేశాల్లో భాగంగా పంజాబ్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఆర్ఐ కోటా నిబంధనపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్ఆర్ఐ అనే పదం పరిధిని విస్తృతం చేస్తూ పంజాబ్ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం నోటిఫికేషన్ ఇచ్చింది. ఎన్ఆర్ఐ బంధువులు కూడా ఈ కోటా కింద ఎంబీబీఎస్ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చని అందులో పేర్కొంది. దీనిని పంజాబ్, హరియాణా హైకోర్టు తొసిపుచ్చింది. ఈ నిబంధన దుర్వినియోగానికి దారితీయొచ్చని వ్యాఖ్యానించింది. దీంతో భగవంత్ మన్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా అదే పరిస్థితి ఎదురైంది. ప్రవేశాల సమయంలో ఎన్ఆర్ఐ దగ్గరి బంధువును కూడా పరిగణనలోనికి తీసుకుంటామని మీరు చెప్పున్నారు. అసలు అదేంటి ఇదంతా ఆదాయం పొందే వ్యూహం అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మరో న్యాయమూర్తి జస్టిస్ జేబీ పార్థీవాలా కూడా హైకోర్టు తీర్పును సమర్థించారు. ఈ ఎన్ఆర్ఐ కోటా బిజినెస్‌ను మనం ఆపివేయాలి. ఇది పూర్తిగా మోసం, మీరు చెప్పున్న అభ్యర్థితో పోల్చుకుంటే మూడు రెట్లు ఎక్కువ మార్కులు వచ్చిన వారికి అడ్మిషన్ దొరకదు. సదరు అభ్యర్థులంతా భారతీయులే. కానీ, వారు కేవలం ఎన్ఆర్ఐకు బంధువులు అంటూ సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ నిబంధనను తప్పుపట్టింది. చట్టవిరుద్ధమైన వాటిని కోర్టు నిస్సంకోచంగా తోసిపుచ్చుతుందని పేర్కొంది. పంజాబ్‌లోని మెడికల్, డెంటల్ కళాశాలల్లో 185 ఎన్ఆర్ఐ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# తెలంగాణ ఓ రోల్ మోడల్

>> అని అన్నారు. మంగళవారం ఢిల్లీలోని పార్లమెంట్‌లో సుస్థిరమైన అభివృద్ధిలో శాసన వ్యవస్థల పాత్ర' అనే అంశంపై స్పీకర్ గడ్డ ప్రసాద్‌కుమార్ ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా సుస్థిరమైన అభివృద్ధి కోసం ఐక్యరాజ్యసమితి పేదరికం, అసమానత్వం, పర్యావరణ క్షీణత,వాతావరణ మార్పులపై 2015లో రూపొందించిన నియమాలు మన పార్లమెంట్,రాష్ట్రాల శాసన వ్యవస్థలకు మార్గదర్శకాలుగా ఉన్నాయన్నారు. మన పార్లమెంట్‌లో,రాష్ట్రాల శాసనసభలలో సుస్థిరమైన అభివృద్ధి అమలు కోసం నిత్యం సమావేశాలు,సమాలోచనలు,చర్చలు జరపడం,చట్టాల రూపకల్పన,నియమావళి రూపొందిస్తారన్నారు. పార్లమెంట్ కమిటీలు అయిన పర్యావరణ,సైన్స్,టెక్నాలజీ స్టాండింగ్ కమిటీలు చట్టాల రూపకల్పనలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. 1986లో రూపొందించిన పర్యావరణ పరిరక్షణ చట్టం, 1980లో రూపొందించిన అటవీ సంరక్షణ చట్టం శాసన వ్యవస్థల నిబద్ధతకు నిదర్శనమన్నారు.సుస్థిరమైన అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వాలు కేటాయించే విధంగా శసన వ్యవస్థలు కృషి చేస్తున్నాయని వివరించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని చట్టంగా రూపొందించడం ద్వారా ప్రభుత్వాలు పేదలకు ఉపాధి కల్పించడాన్ని హక్కుగా మార్చాయన్నారు. అదే విధంగా ప్యారిస్ ఒప్పందానికి అనుగుణంగా సుస్థిరమైన అభివృద్ధిలో భాగస్వామ్యమైన అంతర్జాతీయ కమిటీలపై పార్లమెంట్ విభాగాలు నిత్యం పర్యవేక్షిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం నూతనంగా 2014లో ఏర్పడిందని, అయినా సుస్థిరమైన అభివృద్ధిలో చెప్పుకోదగిన మార్పును నమోదు చేస్తుందన్నారు. అసెంబ్లీ,శాసనమండలిల సహకారంతో క్షేత్ర స్థాయిలో సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. సుస్థిరమైన అభివృద్ధి కోసం తెలంగాణ శాసనసభ రూపొందించిన చట్టాలు రాష్ట్రంతో పాటు జాతీయ,అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉన్నాయని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర శాసనసభ రూపొందించిన చట్టాలు తెలంగాణ రాష్ట్రం విద్య,ఆరోగ్యం,సమానత్వం,పరిశుభ్రమైన త్రాగునీరు,ఆర్థిక వృద్ధి వంటి రంగాలలో జాతీయ ర్యాంకింగ్‌లో అగ్రస్థానంలో ఉండటానికి దోహదం చేశాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తుందని, అధికారంలోకి వచ్చిన మొదటి వారం రోజులలోనే ప్రభుత్వం ఆర్టీసి బస్సులలో రాష్ట్రమంతా మహిళలకు ఉచిత ప్రయాణం,రూ.500లకే గృహ వినియోగ గ్యాస్ సిలెండర్ పథకాలను అమలు చేసిందన్నారు.ఈ రెండు పథకాల అమలు రాష్ట్రంలో మహిళా సాధికారతకు తోడ్పడిందన్నారు. అదే విధంగా పేదలకు ఉచితంగా వైద్య సౌకర్యం కల్పించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచిందని, ఈ పెంపుదలతో పేదలకు ఖరీదైన వైద్య ఉచితంగా అందుతుందన్నారు. 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వాడే పేద గృహ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి రాష్ట్రంలోని చిన్న,మధ్య తరహా రైతాంగం మేలు కోసం దేశ చరిత్రలో మొదటిసారిగా రూ. రెండు లక్షల రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. 2030 సంవత్సరానికి భారతదేశ సుస్థిరాభివృద్ధి లక్ష్యంలో చట్టసభలు నిర్మాణాత్మక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. పాలన వ్యవస్థ,కమ్యూనిటీ భాగస్వామ్యంతో క్రియాశీల పాత్ర పోషించాలని అభిప్రాయపడుతున్నట్లు ప్రకటించారు.


సదస్సు ప్రారంభానికి ముందు లోక్‌సభ స్పీకర్ రెండోవసారి పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న ఓం బిర్లాకు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ అభినందనలు తెలిపారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్ సందర్భంగా రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంత నారాయణ సింగ్‌ను అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ శాలువాతో సన్మానించారు. శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్,అసెంబ్లీ సెక్రటరీ డా.వి.నరసింహాచార్యులు పాల్గొన్నారు.

### బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో

# ఒకేసారి వాయుగుండం

### అందుకే తాడ్వాయి అటవీ ప్రాంతంలో పర్యావరణ విపత్తు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** బంగాళా ఖాతం, అరేబియా సముద్రంలో ఒకేసారి వాయుగుండం ఏర్పడిన కారణంగానే ఇటీవల ములుగు జిల్లాలోని ఏటూరునాగారం వన్యప్రాణుల అభయారణ్యం తాడ్వాయి అటవీ ప్రాంతంలో పర్యావరణ విపత్తు చోటు చేసుకుందని పలువురు శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం అరణ్యభవన్‌లో అటవీ శాఖ పీసీసీఎఫ్ డోబ్రియాల్ ఆధ్వర్యంలో సమావేశమై ఈ సంఘటనకు సంబంధించిన శాస్త్రీయ ఆధారాలపై చర్చించారు. ఈ సమావేశంలో పీసీసీఎఫ్ (హాఫ్) పీసీసీఎఫ్ (కాంపా) చీఫ్ విల్ఫ్ వార్డెన్, అటవీ శాఖ రిటైర్డ్ అధికారులు, ఐఎండి శాస్త్రవేత్తలు, ఎన్ఐటీ వరంగల్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్లు హాజరై ఈ సంఘటనకు సంబంధించిన శాస్త్రీయ ఆధారాలపై చర్చించారు. ఈ సందర్భంగా ములుగు డీఎఫ్‌వో రాహుల్ కిషన్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అక్కడ జరిగిన నష్టాన్ని కూలంకశంగా చర్చించారు. ఎన్ఆర్ఎస్‌సి, ఎన్ఎఆర్ఎల్‌కు చెందిన శాస్త్రవేత్తలు మాట్లాడుతూ బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో రెండు ప్రాంతాల్లో ఒకేసారి వాయుగుండం సంభవించడం వల్ల ఇక్కడ గంటకు 140 కి.మీల వేగంతో గాలి వీచిందని తెలిపారు. గాలి వీచే దిశ ఈ ప్రాంతంలోనే బలంగా వీయడం వల్ల ఈ విపత్తు జరిగి ఉండవచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో పాటు బలమైన మేఘాలు ఒకే ప్రాంతంలో కేంద్రీకృతమైన కారణంగా ఇక్కడ కురిసిన భారీ వర్షపాతం కూడా ఈ విపత్తుకు కారణమన్నారు. అక్కడ ఉన్న సారవంతమైన నేల కూడా ఈ విపత్తుకు మరో కారణంగా వివరించారు. ఈ నేలలో చెట్లు త్వరగా ఎదగడం వల్ల ఆ చెట్టు యొక్క వేర్లు భూమిలో లోతుగా కాకుండా అడ్డంగా వెళ్లడం కూడా చెట్లు త్వరగా పడిపోవడానికి కారణం కావొచ్చని తెలిపారు. ప్రభావిత ప్రాంతం దాదాపు 332 హెక్టార్లుగా ఉందనీ, దాదాపు 50 వేల చెట్లు నేలకొరిగాయని తెలిపారు. పీసీసీఎఫ్ మాట్లాడుతూ సంఘటన జరిగిన ప్రదేశాన్ని స్థానిక ప్రజల నుంచి పశువుల నుంచి నిప్పు నుంచి పూర్తిగా సంరక్షించాలనీ, తద్వారా ఆ ప్రాంతంలో జరిగే వృక్ష జాతులను సంరక్షించడం జరుగుతుందన్నారు. విపత్తు జరగిన ప్రాంతంలో ఉండే వన్యప్రాణుల సంరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు. చెట్లు నేలకొరిగిన ప్రాంతంలో కలుపు మొక్కలు నివారణకు చర్యలు తీసుకోవాలనీ, తద్వారా చెట్లు త్వరగా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఎస్‌సి నుంచి ఎంవి రమణ, ఎన్ఎఆర్ఎల్ నుంచి డా.అమిత్ పి.కేసర్కర్, ఎన్‌జిఆర్ఐ శాస్త్రవేత్త డా.తన్వి అరోరా, షకీల్ అహ్మద్, పీసీసీఎఫ్ వైల్డ్ లైఫ్‌ఈలు సింగ్,పీసీసీఎఫ్ కంపా సువర్ణ, పీసీసీఎఫ్ అడ్మిన్ సునీతా భగవత్ తో పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐఎండి అధికారి డా.నాగరత్నం ఇతర అటవీ అధికారులు పాల్గొన్నారు.



మంగళవారం న్యూయార్క్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోడీ భేటీ దృశ్యం

## ఉక్రెయిన్ అధ్యక్షుడితో ప్రధాని మోడీ భేటీ

**న్యూయార్క్, సెప్టెంబర్ 24:** మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి 79వ సర్వసభ్య సమావేశంలో భాగంగా ప్రపంచ భవితపై శిఖరాగ్ర సదస్సులో ప్రధాని ప్రసంగించారు. అయితే దానికంటే ముందు ప్రధాని మోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఈ భేటీలో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపినట్లు స్వయంగా మోడీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో నెలకొన్న యుద్ధ వివాదాన్ని త్వరగా పరిష్కరించేందుకు ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి భారత్ మద్దతుగా ఉంటుందని మోడీ తెలిపారు.

## జమ్ముకాశ్మీర్‌లో నేడు రెండో విడత పోలింగ్

**హైదరాబాద్,సెప్టెంబర్24,ప్రభాతవార్త:** జమ్ముకాశ్మీర్‌లో బుధవారం రెండో విడత పోలింగ్ జరుగుతోంది. 25.76 లక్షలకుపైగా ఓటర్లు వారి ఓటుహక్కును వినియోగించుకోనున్నారు.239 మంది అభ్యర్థుల భవితవ్యం తేల్చునున్నారు. ఇందులో మగ ఓటర్లు 13.12 మంది కాగా మహిళా ఓటర్లు 12.65 మంది కలరు. ట్రాన్స్‌జెండర్లు 53మంది కూడా ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. జమ్ముకాశ్మీర్‌లో మూడు విడుతల్లో పోలింగ్ జరుగుతుంది. తొలిడుత 18న ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఆరుజిల్లాల్లో 26 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది.ఓటర్లు సజావుగా ఓటు వేసేందుకు 3502పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేశారు. 1056 పట్టణపోలింగ్ స్టేషన్లు 2446గ్రామీణ పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయి. ఎన్నికలు పారదర్శకంగా ఉండేలా ఎన్నికల కమీషన్ వెబ్‌కాస్టింగ్ చేస్తున్నది.13వేల మంది పోలింగ్ సిబ్బంది ఎన్నికల విధులలో పాల్గొంటున్నారు. మూడవ దశ ఎన్నికలు అక్టోబర్ 1న 40 నియోజకవర్గాలకు జరుగుతాయి అక్టోబర్8న ఫలితాలు వెలువడుతాయి.

## వారం - వర్జ్యం

తేది : 25-09-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
అష్టమి మ.12.11
ఆరుద్ర రా.10.23
వర్జ్యం : ఉ.6.28-8.06
దు.11.43-12.31
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి విదేశీపర్యటనలు వుంటాయి.

**వృషభం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. భూ వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మిథునం:** కొత్త పనులు చేపడతారు. మీ అంచనాలు, ఊహలు నిజమవు తాయి. వృత్తి-వ్యాపారాలు విస్తరిస్తారు.

**కర్కాటకం :**అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందుతారు. ఎంతోకాలంగాఎదురు చూస్తున్న అవకాశాలు పొందుతారు.

**సింహం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**కన్య :** ఉద్యోగులకు ఎదురైన ఒత్తిడులు సన్నిహితుల సాయంతో తొలగించుకొంటారు.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి. సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు.

**వృశ్చికం:** కుటుంబ బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**ధనుస్సు:** తండ్రి నుండి కీలక సమా చారం అందుతుంది. ఇంటర్వ్యూలు, పోటీపరీక్షల యత్నాలు ముమ్మరంచేస్తారు.

**మకరం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం:** ప్రయాణాలు లాభసాటిగా సాగు తాయి. నూతన వ్యక్తులు పరిచయమై సహాయసహకారాలు అందిస్తారు.

**మీనం :** వృత్తి-వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురైనా అధిగమిస్తారు. ధన, వస్తు లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## బ్యారేజ్‌కు డ్యామేజి

>> బ్యారేజికి నష్టం వాటిల్లిందనే అంశంను జస్టిస్ ప్రస్తావించగా డ్యామేజి జరుగగానే ఏజన్సీలకు లేఖలు రాశామని ఇంజనీర్లు తెలిపారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం బ్యారేజిలు ముఖ్యంగా మేడిగడ్డ డిజైన్ డ్రాయింగ్ ఎవరు తయారుచేశారని పిసిఘోష్ ప్రశ్నకు ఇంజనీర్లు టక్కున వ్యాప్కోసంస్థ చేసిందని సమాధానం ఇచ్చారు.సిడివో సిఇ వీటిని ఉపయోగించడానికి అనుమతించారా అని పిసిఘోష్ అడిగారు. నిర్మాణంకు ముందు సైట్లో ఏమైనా పరీక్షలు బాధ్యత కలిగిన పరిశోధక సంస్థలతో చేయించారా అని కూడా వారి నుంచి సమాధానం రాబ్టేందుకు పలు విధాలుగా జస్టిస్ ప్రశ్నించారు. వరంగల్ ఎన్ఐటి నిపుణుల సలహాలు కూడా డిజైన్ డ్రాయింగ్ అంశాలలో తీసుకున్నామని సెకాంట్‌ఫైల్ విధానం ఆచరణలో పెట్టడానికి కూడా వారి సలహా తీసుకున్నామని ఇంజనీర్లు వివరించారు. గేట్లు మ్యానువల్ ఆపరేషన్‌అండ్ మెయింటెనెన్స్ ప్రోటోకాల్‌ను బ్యారేజి వద్ద అమలు చేశారాఅని కమీషన్ ప్రశ్నకు ఇంజనీర్లు పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటుకు ఇరువై మంది ఇంజనీర్లను బాధ్యులని జస్టిస్ పినాకి ఘోష్ కమీషన్ తేల్చినట్లు తెలిసింది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం కాళేశ్వరం విచారణ చేపట్టిన జస్టిస్‌కు ఇచ్చిన మధ్యంతర నివేదికలో ఇప్పటికే 10 మంది ఇంజనీర్లను బాధ్యులుగా పేర్కొంది. ఈనెలాఖరులోగా మధ్యంతర నివేదిక ఇచ్చే అవకాశం ఉందని పలువురు ఇంజనీర్ల అవినీతి,ఆశ్రిత పక్షపాతం,అలసత్వం బ్యారేజి వైఫల్యానికి కారణమని భావిస్తున్నట్లు సమాచారం. విచారణను తప్పుదోవ పట్టించిన, నేరపూరితంగా వ్యవహరించిన ఇంజనీర్లపై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేసే యోచనలో కమీషన్ ఉంది అవినీతి నిరోధక చట్టం కింద వారిపై క్రిమినల్ కేసులు నమోదుకు ప్రభుత్వంకు సిఫార్సులు చేయాలని కమీషన్ భావిస్తోంది.

## హైదరాబాద్‌లో అర్ధరాత్రి ఒంటి గంట వరకు ఫుడ్‌స్టాల్స్‌కు అనుమతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్24:** హైదరాబాద్ నగరంలో అర్ధరాత్రి ఒంటి గంట వరకు ఫుడ్‌స్టాల్స్‌కు పోలీస్ శాఖ అనుమతి ఇచ్చింది. ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని రకాల ఫుడ్‌స్టాల్స్ ఉదయం 5 గంటల నుంచి రాత్రి ఒంటి గంట వరకు నిర్వహించుకోవచ్చని పేర్కొన్నారు. ఫుడ్‌స్టాల్స్ కాకుండా ఇతర దుకాణాలకు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు,మద్యం షాపులకు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.


## THE GOVERNMENT OF BODOLAND

Bodoland Territorial Council Secretariat, Kokrajhar

Results of 24/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 610329
2nd Prize Rs.7000/- 78324
3rd Prize Rs.3500/-
04144 10678 17938 27567 69311
72061 75258 78735 82597 94877
4th Prize Rs.200/-
0592 4813 5529 7090 7732
7752 7874 8350 9318 9969
5th Prize Rs.100/-
1032 1642 1998 3145 3647
4780 6635 7578 8695 9282
6th Prize Rs.50/-
0084 2131 4399 6330 7619 8991
0170 2462 4603 6369 7628 9033
0218 2532 4632 6658 7708 9066
0219 2611 4744 6713 7709 9177
0577 2803 4782 6746 7768 9197
0756 3015 4805 6758 7903 9291
0792 3090 4863 6930 7941 9399
0962 3197 4988 6960 8115 9427
1046 3221 5363 7005 8138 9521
1117 3579 5525 7058 8157 9550
1178 3736 5537 7120 8373 9603
1446 3788 5645 7122 8379 9653
1487 3806 5824 7210 8437 9740
1520 3866 5833 7214 8627 9820
1611 3934 6122 7254 8693 9876
2025 3959 6139 7277 8730
2127 4365 6324 7549 8818

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 223869
2nd Prize Rs.7000/- 05676
3rd Prize Rs.3500/-
39529 55230 60258 61527 62361
63141 66681 75877 78346 87752
4th Prize Rs.200/-
0252 1554 1943 1981 3500
7006 7600 7899 9617 9894
5th Prize Rs.100/-
0095 1135 1217 1662 2140
2731 4022 4068 4359 6208
6th Prize Rs.50/-
0007 2382 4081 5666 7172 8762
0022 2556 4116 5762 7327 8765
0288 2667 4206 5988 7344 8806
0373 2961 4272 6068 7368 8829
0388 3128 4282 6116 7544 8860
0491 3219 4324 6170 7682 8968
0539 3237 4534 6198 7709 9060
0954 3308 4674 6349 7768 9115
1486 3400 4717 6395 8165 9119
1501 3596 4828 6428 8390 9275
1574 3611 4930 6505 8395 9308
1637 3632 5200 6710 8525 9342
1748 3676 5356 6754 8539 9363
1895 3743 5490 6791 8573 9819
2124 3769 5526 6808 8664 9967
2129 3940 5560 6919 8751
2204 4027 5634 7020 8757

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 912839
2nd Prize Rs.7000/- 36977
3rd Prize Rs.3500/-
00693 04220 05651 15474 25051
71164 83791 84805 87437 94182
4th Prize Rs.200/-
0007 0397 0614 0902 1422
3491 7258 8006 8125 8986
5th Prize Rs.100/-
2706 3162 3189 4797 4853
5871 6022 7929 8702 9838
6th Prize Rs.50/-
0453 2161 4514 5795 7356 9079
0496 2181 4517 5845 7376 9133
0855 2217 4577 5914 7393 9135
1214 2257 4641 6003 7531 9164
1290 2278 4762 6414 7634 9167
1311 2354 4815 6450 7650 9251
1316 2415 4834 6461 7688 9418
1695 2940 4865 6548 7746 9473
1745 2996 4928 6584 7960 9475
1786 3004 5127 6657 8194 9480
1886 3168 5161 6743 8245 9541
1906 3422 5181 6999 8271 9600
1946 3443 5243 7069 8326 9667
2050 3802 5302 7072 8811 9723
2105 3862 5324 7193 8818 9943
2135 4008 5362 7266 8893
2137 4219 5672 7337 8895

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 695451
2nd Prize Rs.7000/- 68708
3rd Prize Rs.3500/-
06523 30339 36556 38814 51619
54628 60304 68302 72563 85912
4th Prize Rs.200/-
0621 1428 2307 2605 3234
3334 3455 5276 9530 9598
5th Prize Rs.100/-
0989 1534 2528 4332 6609
7703 7873 8454 9148 9349
6th Prize Rs.50/-
0075 1754 2938 4661 6263 8059
0151 1861 2999 4842 6271 8183
0345 1918 3075 4902 6320 8230
0517 1929 3156 4962 6422 8235
0538 1951 3273 5027 6442 8314
0570 1957 3480 5242 6634 8349
0826 2012 3572 5269 6849 8373
0930 2301 3582 5446 7094 8518
0964 2405 3705 5489 7184 8674
0985 2433 3747 5665 7244 8822
1015 2457 3867 5871 7273 8963
1023 2476 3965 5919 7552 9124
1028 2602 4106 5965 7731 9146
1258 2603 4210 6022 7759 9451
1477 2682 4267 6034 7983 9609
1630 2776 4285 6153 8033
1685 2877 4461 6240 8034

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 644293
2nd Prize Rs.7000/- 16651
3rd Prize Rs.3500/-
10060 35730 37015 50265 55985
62888 75600 76957 79463 95899
4th Prize Rs.200/-
1413 2478 4628 5889 6410
6725 7828 9307 9479 9514
5th Prize Rs.100/-
0522 1875 3217 4096 5220
5420 7282 7364 8619 8659
6th Prize Rs.50/-
0002 1897 3383 4974 7124 9003
0138 1976 3673 5003 7238 9042
0357 1990 3697 5225 7261 9063
0540 2021 3710 5302 7293 9175
0742 2259 3725 5303 7414 9306
0774 2348 3740 5328 7575 9313
0851 2362 3787 5355 7609 9318
0896 2476 3908 5374 7633 9394
1016 2508 4063 5421 7641 9448
1336 2547 4110 5669 7818 9471
1487 2569 4240 6104 7965 9511
1605 2579 4550 6172 8256 9719
1633 2899 4606 6291 8353 9728
1664 3072 4615 6297 8483 9789
1772 3344 4747 6490 8613 9794
1876 3375 4775 6824 8924
1877 3382 4903 6858 8968

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 948334
2nd Prize Rs.7000/- 93351
3rd Prize Rs.3500/-
05040 21424 31221 41691 43994
74041 82012 88269 94123 98383
4th Prize Rs.200/-
0972 1663 1867 2162 3908
5245 5438 7330 7828 8256
5th Prize Rs.100/-
0384 0860 1998 2843 4889
5941 6058 7251 7375 7570
6th Prize Rs.50/-
0017 1545 3564 5011 6833 8650
0055 1914 3690 5024 7126 8674
0178 2045 3750 5158 7161 8691
0202 2262 3782 5368 7235 8695
0211 2514 3801 5385 7356 8817
0340 2521 3917 5474 7571 9108
0442 2672 4030 5661 7631 9182
0482 2709 4079 5731 7826 9461
0492 2712 4205 5743 7847 9499
0505 2738 4295 5788 8010 9512
0523 2771 4310 6087 8246 9596
0815 2836 4436 6142 8425 9784
1069 2868 4469 6227 8468 9800
1178 3126 4488 6341 8517 9893
1347 3166 4782 6353 8546 9968
1388 3188 4963 6380 8555
1508 3416 4984 6390 8617

## THE GOVERNMENT OF BODOLAND

Bodoland Territorial Council Secretariat, Kokrajhar

Results of 24/09/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 431995
2nd Prize Rs.7000/- 37748
3rd Prize Rs.3500/-
05306 10275 13316 30771 45734
47257 58462 87377 89169 97999
4th Prize Rs.200/-
0011 2311 4669 6115 6558
7220 7419 7595 7926 8800
5th Prize Rs.100/-
0467 2230 2544 3004 3829
6800 6897 7140 7581 8402
6th Prize Rs.50/-
0026 2113 3872 5679 6887 8469
0364 2122 3907 5812 6976 8520
0633 2217 3943 5915 7063 8572
0679 2349 4042 6049 7157 8885
0835 2399 4218 6065 7214 9002
0884 2441 4231 6124 7415 9014
0889 2582 4433 6173 7514 9262
0984 2809 4511 6219 7525 9284
1124 2831 4553 6237 7596 9423
1148 2853 4846 6271 7658 9599
1245 3078 4855 6273 7750 9700
1387 3300 4878 6300 7819 9897
1558 3482 4923 6423 7821 9900
1783 3780 5179 6454 7838 9924
1822 3817 5532 6610 8017 9947
2063 3819 5557 6704 8280
2074 3832 5660 6844 8364

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 337303
2nd Prize Rs.7000/- 29162
3rd Prize Rs.3500/-
05958 23648 26809 27511 56127
66400 76711 87786 89078 99261
4th Prize Rs.200/-
0270 0872 1229 1261 1304
1367 2174 5996 7444 8224
5th Prize Rs.100/-
0882 2833 3166 4575 5509
5644 6381 6494 9278 9488
6th Prize Rs.50/-
0138 2986 4185 5833 7837 8899
0267 3112 4269 5919 7915 8929
0328 3123 4270 5947 7921 9065
0575 3330 4316 6285 7958 9111
0597 3347 4360 6404 7989 9166
0675 3368 4649 6491 8065 9209
0890 3392 4665 6544 8154 9303
1182 3407 4689 6547 8248 9362
1649 3409 4694 6684 8256 9373
1849 3603 4800 6806 8281 9502
1876 3675 4906 7118 8288 9677
2336 3684 4933 7140 8320 9698
2552 3754 5036 7246 8361 9870
2562 3927 5594 7264 8714 9887
2722 3999 5629 7434 8760 9899
2896 4065 5675 7473 8811
2945 4083 5811 7626 8850

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 913137
2nd Prize Rs.7000/- 21557
3rd Prize Rs.3500/-
06569 14802 17622 51952 53929
55720 70406 79000 80757 88466
4th Prize Rs.200/-
0443 0657 1477 3086 3955
4190 4740 8731 8921 9231
5th Prize Rs.100/-
1715 2244 4120 4360 6118
6566 7465 7664 8184 8438
6th Prize Rs.50/-
0061 2139 3610 5701 7342 8557
0275 2234 3938 5854 7343 8634
0444 2257 3960 6076 7395 8652
0608 2279 4057 6215 7446 8776
0619 2388 4521 6312 7470 8930
0621 2681 4557 6321 7546 9067
0684 2796 4953 6330 7638 9094
0691 2800 5000 6360 7651 9166
0782 2874 5029 6380 7712 9276
0871 3048 5232 6398 7755 9342
0983 3183 5256 6405 7949 9419
1008 3192 5263 6661 8024 9483
1024 3264 5301 6677 8079 9522
1254 3400 5434 6737 8230 9533
1497 3411 5451 7133 8329 9751
1529 3515 5595 7225 8430
2100 3534 5682 7274 8453

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 792201
2nd Prize Rs.7000/- 95644
3rd Prize Rs.3500/-
12446 19721 25750 30906 30972
35614 79590 79995 84189 87690
4th Prize Rs.200/-
1815 2525 3382 3391 3785
5870 7096 7418 8268 9515
5th Prize Rs.100/-
0118 0913 1987 2110 4250
4625 6283 8517 8740 8993
6th Prize Rs.50/-
0004 1462 3355 5502 7563 9123
0030 1598 3693 5509 7642 9218
0189 1943 3814 5563 7777 9274
0206 1964 3928 5594 7882 9294
0282 2002 3989 5713 7935 9311
0378 2131 4238 6036 8008 9392
0477 2229 4299 6235 8042 9487
0540 2475 4341 6352 8068 9525
0558 2481 4361 6429 8130 9527
0593 2527 4757 6457 8252 9670
0982 2562 4831 6518 8845 9707
1228 2807 4873 6654 8921 9803
1248 2819 5123 6713 8977 9877
1287 2950 5185 6725 9009 9956
1321 2994 5237 6864 9026 9973
1458 3150 5363 7415 9028
1459 3185 5381 7458 9059

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 237580
2nd Prize Rs.7000/- 72309
3rd Prize Rs.3500/-
15354 15763 26949 37910 48434
59346 61197 72994 83763 94464
4th Prize Rs.200/-
1821 2108 2373 3267 4091
4952 5355 7141 7402 8480
5th Prize Rs.100/-
0546 1300 3015 3835 3902
4599 5198 7029 8093 9886
6th Prize Rs.50/-
0036 1476 2695 4285 6718 8111
0181 1487 2739 4478 6823 8318
0195 1523 2798 4596 6859 8390
0226 1539 3006 4820 6930 8506
0256 1779 3022 4865 6969 8611
0313 1793 3304 4880 7284 8684
0339 1865 3325 5154 7411 8717
0383 1944 3371 5318 7472 8861
0589 1969 3413 5339 7691 8864
0645 2085 3427 5604 7723 9193
0650 2216 3437 5865 7786 9235
0693 2344 3508 6118 7909 9406
0963 2374 3510 6285 7953 9736
0980 2410 3514 6326 7972 9760
1179 2420 3988 6330 8002 9903
1186 2489 3990 6343 8030
1390 2545 4063 6357 8051

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 469622
2nd Prize Rs.7000/- 36228
3rd Prize Rs.3500/-
14752 25528 36801 47302 58169
69411 71542 82450 93416 93861
4th Prize Rs.200/-
1075 1851 2127 3712 6337
6644 7044 8584 9090 9749
5th Prize Rs.100/-
0498 2932 3048 5849 6628
7629 8324 9069 9463 9802
6th Prize Rs.50/-
0060 2306 3772 4678 6646 8516
0100 2344 3785 4892 6941 8620
0211 2352 3899 4930 7003 8677
0454 2622 3905 4985 7196 8839
0500 2763 3910 5038 7211 8857
0642 2983 3982 5675 7801 8867
0681 2996 4043 5823 7807 8942
1022 3017 4073 5856 7846 9165
1028 3040 4138 5886 7938 9228
1058 3086 4216 5973 8000 9363
1462 3136 4241 5979 8034 9672
1538 3159 4317 6004 8292 9680
1664 3174 4320 6059 8317 9739
1788 3282 4491 6079 8339 9744
1802 3345 4539 6151 8390 9762
2137 3487 4632 6409 8455
2266 3504 4637 6425 8469



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ f : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

25-9-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 238 పేజీలు: 10+4 వెల: 6.50



సిద్దరామయ్య విచారణకు ఆమోదించిన హైకోర్టు

శ్రీలంక కొత్త ప్రధానిగా హరిణి అమరసూర్య

9



ఇక విదేశీ వైద్య కళాశాలలపై ఆధారపడాల్సిన అవసరం లేదు



75 వేల

కొత్త మెడికల్ సీట్ల కేటాయింపు అనే చారిత్రాత్మక నిర్ణయం

100 రోజుల మోదీ 3.0 పాలన

వికసిత భారత్‌కు మార్గం సుగమం

CBC 22201/13/0021/2425


## నగరంలోని చెరువుల వద్ద

# ఇక 'నిఘా నేత్రాలు'

### సిసి కెమెరాలు కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం

### ఎయిర్‌పోర్ట్ నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం: ముఖ్యమంత్రి రేవంత్

### మూసీ అభివృద్ధి ప్రాజెక్టు నిర్వాసితులకు డబుల్‌బెడ్ ఇళ్లు: జీఓ జారీ

### 10,200 మంది నిర్వాసితులుగా గుర్తింపు, నేటి నుంచి పునరావాసం



మంగళవారం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌పై అధికారులతో సమీక్ష చేస్తున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్24:** హైదరాబాద్‌లో అక్రమిత చెరువులు, నాలాలతో పాటు మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే అర్హులైన పేదల వివరాలు సేకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అర్హులైన పేదలకు భరోసా కల్పించేందుకు తప్పకుండా ప్రయత్నం చేయాలని అధికారులకు సూచించారు. అర్హులైన పేద కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉండకూడదని, వారికి డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించాలని లేదా ఇతర ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణను బాధ్యతగా చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని కాపాడుకోవాల్సిన అవశ్యాన్ని గుర్తు చేశారు. ఇకపై చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురికాకుండా పర్యవేక్షణకు మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా సిటీలో ఉన్న అన్ని చెరువుల దగ్గర సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని చెప్పారు. మంగళవారం సాయంత్రం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి మూసీ రివర్ ఫ్రంట్

>>2



ఢిల్లీలో మంగళవారం జరిగిన సదస్సుకు హాజరవుతున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్

## దేశంలో తెలంగాణ

# ఓ రోల్ మోడల్

### జాతీయ ర్యాంకింగ్స్‌లో తెలంగాణకు అగ్రస్థానం

### ఢిల్లీలో జరిగిన పార్లమెంటు సదస్సులో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్24:** సుస్థిరమైన అభివృద్ధి అనేది సామాజికంగా, ఆర్థికంగా, పర్యావరణ పరంగా ప్రస్తుత కాలంతో పాటుగా భవిష్యత్తు తరాలకు కూడా వర్తిస్తుందని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పేర్కొన్నారు. భారతదేశంలోని పార్లమెంట్, రాష్ట్రాల శాసన వ్యవస్థలు సుస్థిరమైన అభివృద్ధి కోసం ఉద్దేశించిన చట్టాలను,అవసరమైన నియమాలను రూపొందించడంతో పాటుగా వాటిఅమలును నిత్యంవివిధ స్థాయిలలో పర్యవేక్షిస్తున్నాయి

>>2

## రాజ్యసభకు ఆర్ కృష్ణయ్య రాజీనామా



**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ నుంచి వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజ్యసభకు ఎన్నికయిన బిసి నాయకుడు ఆర్,కృష్ణయ్య ఆ పార్టీకి రాజీనామా చేసారు. సోమవారం ఆయన తన రాజీనామా లేఖను రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు అందజేసారు. కృష్ణయ్య రాజీనామాను ఆమోదిస్తున్నట్లు రాజ్యసభ ఛైర్మన్ మంగళవారం ప్రకటించారు.పదవి కాలం ఇంకా నాలుగేళ్ళు ఉండగానే ఆర్,కృష్ణయ్య రాజీనామా చేసారు.

తెలంగాణాలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కొన్ని అడ్డంకులు ఉన్నాయని అందుకు ఎంపీ పదవి రాజీనామా చేసినట్లు ఆర్.కృష్ణయ్య తెలిపారు.తెలంగాణాలో బీసీ ఉద్యమాన్ని బలపర్చేందుకు తాను ఎంపీ పదవికి రాజీ నామా చేసానన్నారు. తెలంగాణాలో బీసీలకు రాజ్యాధికారం రావడనికి సహకరించేందుకు ఏ పార్టీ ముందుకు వస్తే ఆ పార్టీతో కలిసి పనిచేస్తానన్నారు.టీజీ రాష్ట్రంలో బీసీలకు కాంగ్రెస్ న్యాయం చేయడం లేదన్నారు. ఇటీవలే వైకాంగ్రెస్‌కు చెందిన ఎంపీలు బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణలు రాజ్యసభ్యత్వాలకు రాజీనామా చేసారు.

## డిఎస్సీ -2008 బిఇడి అభ్యర్థులకు

# కాంట్రాక్ట్ ఉద్యోగాలు

### హైదరాబాద్ మినహా మిగిలిన 9 జిల్లాల్లో నియామకాలు

### 27 నుంచి అక్టోబర్ 5 వరకు అభ్యర్థులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 2008 డీఎస్సీలో అర్హత సాధించిన బీఈడీ అభ్యర్థులకి తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. వారికి ఉద్యోగాలు ఇవ్వడానికి అంగీకారం తెలిపింది. అయితే వారికి రెగ్యులర్ ఉద్యోగాలు కాకుండా కాంట్రాక్ట్ పద్దతిలో నియామకాలు చేపట్టనున్నట్టు పాఠశాల విద్య డైరక్టర్ ప్రకటించారు. రాష్ట్రంలోని హైదరాబాద్ మినహా మిగిలిన పాత 9 ఉమ్మడి జిల్లాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలను చేపట్టనున్నట్టు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ ఉత్తర్వుల మేరకు సుమారు 2వేల మంది నిరుద్యోగులు కాంట్రాక్ట్ ఉపాధ్యాయులుగా చేరే అవకాశం కలిగింది. 2008 డీఎస్సీలో అర్హత సాధించిన బీఈడీ అభ్యర్థులు జీవో ఎంఎస్ నంబర్ 28 మూలంగా.. సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) నియామకాల కోసం కేవలం డీఈడీ వారికి 30 శాతం కేటాయించిన మూలంగా నష్టపోయిన బీఈడీ అభ్యర్థులకి అవకాశం కల్పించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు చేపట్టనున్నట్టు తెలిపారు. వారికి ఈ నెల 27 నుంచి అక్టోబర్ 5 వరకు పాత ఉమ్మడి జిల్లా డీఈవో ఆఫీసుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు తెలిపారు. డీఎస్సీ-2008లో జీవో ఎంఎస్ నంబర్ 28 మూలంగా నష్టపోయిన వారి జాబితాను పాత ఉమ్మడి 9 జిల్లాలకి చెందిన అభ్యర్థుల వివరాలను పాఠశాల విద్య డైరక్టర్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు తెలిపారు. బాధిత అభ్యర్థులు తాము కాంట్రాక్ట్ ఉద్యోగానికి సమ్మతిస్తున్నట్టు అంగీకార పత్రాన్ని ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన ప్రొఫార్మాను డౌన్‌లోడ్ చేసుకొని వివరాలను పూర్తి చేసి డీఈవోలకి సమర్పించాలని సూచించారు. అలా సమర్పించిన వారు ఈ నెల 27 నుంచి వచ్చేనెల 5 వరకు డీఈవో ఆఫీసుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరు కావల్సి ఉంటుందని తెలిపారు. ఈ నెల 27 నుంచి అక్టోబర్ 5 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరు కాని వారి తరువాత ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని పాఠశాల విద్య డైరక్టర్ ప్రకటనలో స్పష్టం చేశారు. 2008 డీఎస్సీ బాధితులను ఆదుకుంటామని ఎన్నికలకి ముందు కాంగ్రెస్ నేతలు నిరుద్యోగులకి హామీ ఇచ్చారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కూడా వారిని ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీఎస్సీ-2008 బాధితులకి హామీ ఇచ్చారు. ఇప్పుడు వారికి కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది.





## వరదల వల్లే బ్యారేజ్‌కు

# డ్యామేజి

### గుట్టుగా రూ.1600 కోట్ల బ్యాంకు గ్యారంటీ తిరిగి ఇచ్చిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

### జరిగిన నష్టంపై లేఖ రాసినా పట్టని ఏజెన్సీ

### జస్టిస్ ఘోష్ ముందు ఇంజనీర్లు వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ వైఫల్యం అక్రమాలపై విచారణ చేస్తున్న జస్టిస్ పిసిఘోష్ ముందు దెబ్బతిన్న బ్యారేజి మరమ్మతులు చేయడానికి కాంట్రాక్టు సంస్థ ముందుకు రాపోవడానికి కారణం ఉన్నతాధికారులకు తెలియకుండా ఇఇ తిరుపతిరావు కాంట్రాక్టు ఏజెన్సీలకు రూ.1600కోట్ల బ్యాంకు గ్యారెంటీని తిరిగి ఇవ్వడమే అని ఇంజనీర్లు అన్నారు. మంగళవారం వివిధ స్థాయిల్లో పనిచేసిన ఇంజనీరు అధికారులను జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామ్ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు గ్యారెంటీలను ఏజన్సీలకు ఇచ్చే ముందు ఏదైనా అండర్ టేకింగ్ తీసుకున్నారా అని జస్టిస్ పిసిఘోష్ ఇంజనీర్లను ప్రశ్నించారు. ఇఎన్‌సి కార్యాలయంలో జరిగిన సమావేశంలోని మినిట్స్ ఆధారంగానే బ్యాంకు గ్యారెంటీలను విడుదల చేశామని విచారణకు హాజరైనా 20 మంది కిపైగా ఇంజనీర్లు తెలిపారు. బ్యారేజికి గల కారణాలపై జస్టిస్ ప్రశ్నించగా 2022 జులైలో వచ్చిన భారీ వరదల కారణంగా సిసి బ్లాక్‌లు దెబ్బతిన్నట్టు ఇంజనీర్లు వివరించారు. బ్యారేజికి వూహించి దానికంటే ఎక్కువ వరదలు వచ్చాయని దాని వల్లనే సిసి బ్లాక్‌లు దెబ్బతిని కొట్టుకొని పోయాయని తెలిపారు. కాఫర్ డ్యామ్ అవశేషాలు కూడా తొలగించలేదని అందువల్లే నీటి ఒత్తిడి పెరిగి

>>2




వార్త

శ్రమతో సంపాదించిన సంపదను అనుభవించడమంత మాధుర్యం మరొకటి లేదు. శ్రమించే వారున్నచోటే సంపద ఉంటుంది.

-గోథే

# ముంచుకొస్తున్న మాదకద్రవ్యాల ముప్పు

చేయబోయే పని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడంనైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం. మానవజాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలనేది పాలకులతో సహా అందరికి తెలిసిందే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారితీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు పదేపదే చెబుతున్నారు. దీన్ని ఎలా నిరోధించాలో తెలియందికాదు. కానీ రక్కసిని పారద్రోలలేకపోతున్నారు. యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసిపోరులో చతికిలపడిపోతున్నాడు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా మత్తు సామ్రాజ్యం విస్తరిస్తుంది. అంతర్జాతీయంగా హెరాయిన్ వాడకం దాదాపు రెండువేల టన్నులకు మించిపోయిందంటే పరిస్థితి ఏ స్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్దమార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటి ఎనభైలక్షల మంది మైనర్లు మత్తు పదార్థాలకు అలవాటుపడినట్లు కేంద్ర అధ్యయనంలోనే న్యాయస్థానాల ఆదేశాలమేరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో పదహారు కోట్లమందికిపైగా మద్యానికి అలవాటుపడ్డారని, మూడుకోట్ల పది లక్షల మంది గంజాయి తాగుతున్నారని మరో రెండు కోట్ల అరవైలక్షల మందికి పైగా డ్రగ్స్‌కు అలవాటుపడ్డారని వెలుగుచూసింది. మారుతున్న జీవన విధానం, అధికమొత్తంలో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంలో నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు, ఇంకొన్ని రెస్టారెంట్లు, పబ్బులు, క్లబ్బులు చివరకు విద్యాలయాలు, నగర శివారులలోని పారిశ్రామిక వాడల దాకా వ్యాపించిన ఈదుస్సంస్కృతి జాతి భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నది. దీన్ని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. పట్టుబడిన కేసుల్లో అధికశాతం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. జైళ్లకు వెళ్లినవారు తిరిగివచ్చి మళ్లీమళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. కేసులను సమర్థవంతంగా దర్యాప్తుచేసి తిరుగులేని సాక్ష్యాలు, రికార్డులతో న్యాయస్థానాల ముందు దర్యాప్తు అధికారులు రుజువు చేయలేకపోతున్నారు. కేసులను నమోదు చేసే సమయంలో ఉన్న శ్రద్ధ ఆ తర్వాత దర్యాప్తులో అధికారులకు ఉండడంలేదనే వాదన తోసిపుచ్చలేం. యువతను నిర్వీర్యం చేసి జాతి ప్రయోజనాలను దెబ్బతీసే ఈ మత్తుమందును నిర్మూలించేందుకు ఎన్నో దేశాలు పకడ్బంది వ్యూహాలతో, పదునైన చట్టాలతో అడుగులు ముందుకు వేస్తున్నాయి. చైనా, వియత్నాం, థాయిలాండ్, సౌదీఅరేబియా, కంబోడియా, ఇండోనేషియా, ఉత్తరకొరియా తదితర దేశాలు మత్తు మందుల నేరాల్లో మరణశిక్ష వేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఫిలిప్పీన్స్‌లోనైతే ఒకసారి ఆ పాలకులు మరో అడుగు ముందుకువేసి మత్తుమందుల వ్యాపారంలో భాగస్వాములైనవారిని కాల్చిచంపింది. అమెరికా లాంటి దేశాలు మత్తుమందుల నియంత్రణ, నిరోధించేందుకుయేటా వేలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాయి. ఇలా ఎన్నో దేశాలు రకరకాల వ్యూహాలతో ఈ మత్తుపై యుద్ధాన్నే ప్రకటిస్తుంటే మనదేశంలో ఏదోనామ మాత్రపు కేసులతో చేతులు దులుపుకుంటున్నారు. మొత్తం మీద ఈ మాదక ద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను కూడా ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గంజాయితో తయారు చేసిన చాక్లెట్లను పిల్లలకు అమ్ముతూ పట్టుబడ్డారు. ఈ చాక్లెట్లు తిన్న పిల్లలు వెకిలి, వింత చేష్టలతో వ్యవహరిస్తుండడంతో ఆ ఉపాధ్యాయులు పోలీసుల దృష్టికి తీసుకురావడంతో బయటపడిన సందర్భాలెన్నో ఉన్నాయి. మాదకద్రవ్యాల వినియోగంతో జరుగుతున్న అరిష్టం అంతా ఇంతాకాదు. కోట్లాదిమంది చితికిపోతున్నారు. అనేక ప్రమాదాలకు కారణాలవుతున్నాయి. దీనికి తోడు ఉగ్రవాదులకు కూడా ఈ వ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందని పోలీసుల దర్యాప్తులోనే బయటపడింది. ఆ మత్తులో ఉన్నప్పుడు వారు ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. ఆ మధ్య తమిళనాడులో మత్తులో ఐదుగురు పిల్లలను, భార్యను గొడ్డలితో ముక్కలు ముక్కలుగా నరికిన సంఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. కుటుంబ మొత్తాన్నిచంపిన పిదప మత్తు దిగిన తర్వాత చేసిన ఘోరాన్ని చూసి ఆ వ్యక్తి కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. మరొక యువకుడు మాదకద్రవ్యాల మత్తులో కన్నతండ్రినే కిరాతకంగా నరికిచంపాడు. ఇలాంటి సంఘటనలు ఒకటి, రెండు కాదు. దేశవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. నగరాల శివార్లలో జరుగుతున్న రేవ్ పార్టీల్లో అధికశాతం యువతీయువకులు ఈ మత్తులో జోగుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడుతున్నాయి. దర్యాప్తుల్లోని డొల్లతనంతో వీగిపోతున్న కేసులే మళ్లీ మళ్లీ ఈ వ్యసనం విస్తరించడానికి దోహదపడుతున్నాయి. ఏదో రకంగా శిక్షల నుండి తప్పించుకోవచ్చనే నమ్మకం పెరిగిపోతున్నది. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. డ్రగ్స్ వినియోగంలో కానీ, వ్యాపారంలో కానీ పట్టుబడితేజీవిత కాలం జైళ్లలోనే మగ్గిపోవాలనే భయం నేరస్తుల్లో ఏర్పడాలి. జాతి భవిష్యత్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్న మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది.

# హైడ్రా సమన్యాయం సాధిస్తుందా?

**సమస్య ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ రకరకాల ప్రకటనలు వస్తున్న నేపథ్యంలో ప్రజలు మరింత గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటికే నిర్మాణాలు కూల్చివేసిన కుటుంబాలు రోడ్డున పడితే, కొన్ని సంవత్సరాల క్రితమే అన్ని అనుమతులతో గృహాలు నిర్మించుకొని ప్రభుత్వానికి అన్నిరకాల పన్నులను నేటికీ సక్రమంగా చెల్లిస్తున్న కుటుంబాలు ఏ రోజున తమ ఇళ్లపై బుల్డోజర్స్ వస్తాయో తెలియని మానసిక ఆందోళనతో కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్న మరికొన్ని కుటుంబాలు. ఇలా ఇబ్బందులు అన్ని కుటుంబాలకి మాట భరోసానే కాకుండా కూల్చివేత సమయం నాటికే, చేతికి ప్రత్యామ్నాయాన్ని అందించినట్లయితే వారిలో కొంతలో కొంతయినా ఊరట లభిస్తుంది.**


చిట్టెడి కృష్ణారెడ్డి

సక్రమంగా అక్రమార్కుల భరతం పడుతూ, చెరువులను పునరుద్ధరించడం, కుంటలు, నాళాలను సరి చేయడం అత్యంత కీలకమైనది. కానీ అక్రమ నిర్మాణాల తొలగింపులో సమతుల్యత లోపించి పేద ప్రజలపైన ఉక్కుపాదం మోపినట్లుగా కొన్ని ఘటనలు కనిపిస్తుండటం బాధాకరం. గతకొన్ని రోజుల క్రితం దుర్గంచెరువు పరిసర ప్రాంతాలలో ఎఫ్టిఎల్, బఫర్‌జోన్లు ఉన్నాయని మార్కింగ్ చేసిన తర్వాత నెలరోజుల సమయం ఇవ్వడం, మరికొన్ని ప్రాంతాలలో ఒకరోజు మాత్రం సమయం ఇవ్వడం, మరికొన్ని ప్రాంతాలలో ఆక్షణమే చెప్పినేరుగా కూల్చివేతలు చేయడం వివక్షతకు నిదర్శనంగా కనపడుతుంది. దుర్గం చెరువు ప్రాంతంలో ముఖ్యమంత్రి సోదరుడు నివాసాన్ని కూడా హైడ్రా అధికారులు మార్కింగ్ చేయడం తర్వాత ఆయా ప్రాంతాల ప్రతినిధులు కోర్టును సంప్రదించడంతో నేడు కోర్టు స్టేకూడా విధించడం గమనించవచ్చు. గృహాలు కూల్చివేస్తున్న సందర్భంలో వాటిలో ఉన్న యంత్రాలు, కుటుంబ సామాగ్రిని తీసుకోవడానికి సైతం కనీస సమయాన్ని ఇవ్వకుండా కూల్చివేయడంతో ఆ కుటుంబాలన్నీ మానసికంగా ఎంతో వేదన చెందుతున్నాయి. ఆనాడు ప్రభుత్వ పెద్దలు, అధికారులతో అనుమతులను ఇచ్చి, సంవత్సరాలు కొనసాగించి, నేడు ఆగమేఘాల మీదకూల్చివేస్తుండటంతో ఆ కుటుంబాలన్నీ రోడ్డున పడిపోయి ఆందోళన చెందుతున్నారు. హైడ్రా ఎఫ్టిఎల్, చెరువుల పరిధిలో వివరిస్తూ వెబ్‌సైట్లో పేర్కొనప్పటికీ నేటికీ ఆయా భూములలో అమ్మకాలు కొనుగోలు చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ శాఖ ఎటువంటి పరిమితులు విధించకపోవడంతో కొంతమంది అమాయకులు ఆ బారిన కూడా పడుతున్నారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో నిషేధంలేకుండా ఉండటంతో రిజిస్ట్రేషన్ ఆఫీసులో నేడు కూడా వాటిని రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా సామాన్యులు కొంత మందితమకు తెలియకుండానే ఇలాంటి ఆస్తులు కొనుక్కున్న అతి కొద్ది రోజుల్లోనే హైడ్రా వచ్చి కూల్చివేతలు చేస్తుండటం కూడా ఆందోళన కలిగిస్తుంది. ప్రభుత్వం తక్షణమే ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న సర్వే నెంబర్ల ప్రకారం ఆ నివాసాలు అన్నింటిని రిజిస్ట్రేషన్లు తక్షణం నిలిపివేయాలి. అంతేకాకుండా ప్రతి రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఆయా సర్వేనెంబర్లు ఆస్తుల వివరాలను కూడా తెలియచేసినట్లయితే, మరింత మంది మోసపోకుండా జాగ్రత్త పడడానికి అవకాశం ఉంటుంది. ఇలా కొన్ని సంవత్సరాల క్రితం అమ్ముకున్నటువంటి బిల్డర్లు, భూయజమానుల నుంచి కూడా ఎంతో కొంత నష్టపరిహారాన్ని బాధితులకు అందించే విధంగా కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. అంతేకాకుండా ఎఫ్టిఎల్, బఫర్‌జోన్లలో లీజుకు తీసుకొని లక్ష రూపాయల పెట్టుబడిపెట్టి నిర్మాణం చేసుకున్న వారికి కూడా కనీస సమయాన్నిఇచ్చి, లీజు రుసుము ఆయా కిరాయిదారులకు వచ్చే విధంగాను, నష్టపోయిన ఆస్తికి కొంత పరిహారాన్ని సైతం వారికి అందించినట్లయితే అమాయకులపైన భారం కాస్త తగ్గుతుంది. ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్లో అన్ని రకాల అనుమతులు తీసుకొని గృహాలు నిర్మించుకున్న కుటుంబాలు లక్షల రూపాయలు రిజిస్ట్రేషన్‌ల రూపంలో ప్రభుత్వానికి కట్టడం జరిగింది. ఈ రోజు అవినీతికి పాల్పడి అడ్డదారుల్లో అనుమతులు ఇచ్చిన అధికారులు నష్టపోతుంది లేదు, అదే విధంగా బిల్డర్లు కట్టి అధిక లాభాలు పొందివారు నష్టపోవడం లేదు. రిజిస్ట్రేషన్‌ల రూపంలో ఆదాయాన్ని పొందిన ప్రభుత్వం నష్టపోవడం లేదు. బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు పోటీపడి మరీ లోన్లు ఇచ్చి, నేడు చెరువుల పరిరక్షణ పేరుతో ఆ నష్టంమొత్తం సామాన్య ప్రజలకు అంటగట్టారు. ఇన్ని వ్యవస్థలు నిమ్మకు నీరెత్తినట్టు సంవత్స



రాలుగా కళ్లుమూసుకొని, నేడు నష్టాన్ని మాత్రం కేవలం సామాన్య సగటు కుటుంబాలు మాత్రమే భరించాలనడం ఎంతవరకు న్యాయం? కొంతమంది నిరాశ్రయులకు డబుల్ బెడ్ రూమ్‌లకు ప్రాధాన్యత ఇస్తామని చెపుతున్నప్పటికీ అది ఏనాటికీ వస్తుంది. ఆ గృహాలకు ఎవరు ఎవరు అర్హులు? ఆ అర్హులను ఏ ప్రాతిపదికన గుర్తించి వారికి కేటాయిస్తారు అనే విషయంలో స్పష్టత లేక గందరగోళ పరిస్థితి ఏర్పడింది. నేటికీ ఒక నిర్దిష్టమైన ఆలోచన కానీ, ప్రణాళిక కానీ లేకపోవడం, పేదవాడి గుండెను మరింత ఇబ్బంది పెడుతుంది. ఇప్పటికే నిర్మాణాలు పూర్తయి వాటిలో కొన్ని రోజులుగా నివాసం ఉంటున్నట్లయితే వాటిని కూల్చివేయం అనే ప్రకటన చేయడం జరిగింది. దీనితో ఇప్పటికే నిర్మాణంలో ఉన్న గృహాలను వేగవంతంగా పూర్తిచేసి, ఆ ఇంట్లోకి ప్రవేశిస్తున్నవారు కొంత మంది అయితే, మరికొంత మందిగృహ నిర్మాణం పూర్తికాకపోయినా వాటిల్లో వెళ్లి నివాసం కొనసాగిస్తున్నారు. కాబట్టి ఇప్పటికే నిర్మాణం పూర్తయి నివాసం ఉంటున్న కుటుంబాలు ఎంత కాలంనుంచి వాటిలో నివసిస్తే ఈ పరిధిలోకి వస్తారో ఇలాంటి అంశాలపైన కూడా స్పష్టత తీసుకురావాల్సిన అవసరం ఉన్నది. ఇలాంటివారికి రేపటి భవిష్యత్తులో ఈ నిర్మాణాలకు ఎటువంటి ఇబ్బంది కలిగించమని పూర్తిస్థాయిలో స్పష్టమైన హామీని హైడ్రా ఇవ్వగలుగుతుందా? అంతేకాదు ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన గృహాలను కూల్చివేయకపోతే నాళాలు, చెరువులు బఫర్ జోన్లను ఏ విధంగా కాపాడుతారో కూడా ప్రజలకు అర్థమయ్యే విధంగా ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. సమస్య ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ రకరకాల ప్రకటనలు వస్తున్న నేపథ్యంలో ప్రజలు మరింత గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటికే నిర్మాణాలు కూల్చివేసిన కుటుంబాలు రోడ్డున పడితే కొన్ని సంవత్సరాల క్రితమే అన్ని అనుమతులతో గృహాలు నిర్మించుకొని ప్రభుత్వానికి అన్ని రకాల పన్నులను నేటికీ సక్రమంగా చెల్లిస్తున్న కుటుంబాలు ఏ రోజున తమ ఇళ్లపై బుల్డోజర్స్ వస్తాయోతెలియని మానసిక ఆందోళనతో కంటి మీద కునుకులేకుండా గడుపుతున్న మరికొన్ని కుటుంబాలు. ఇలా ఇబ్బందులు అన్ని కుటుంబాలకి మాట భరోసానే కాకుండా కూల్చివేత సమయం నాటికే, చేతికి ప్రత్యామ్నాయాన్ని అందించినట్లయితే వారిలో కొంతలో కొంతనైనా ఊరట లభిస్తుంది. నగరాలలో అభివృద్ధి కేంద్రీకృతమై జనవాస కేంద్రాలు అత్యధికంగా ఉన్నచోట చెరువులను, నాళాలను ఏవిధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వాటి వైశల్యాలను తగ్గించి, ప్రత్యామ్నాయంగా పట్టణాలకుశివారు ప్రాంతాలలో అవసరమైనటువంటి చెరువులు కుంటలను అభివృద్ధి చేసే ప్రణాళికలను కూడా చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. ఎన్నో సంవత్సరాలు కొంత మంది కొన్ని తరాలు కూడబెట్టిన సంపాదనతో ఏర్పరుచుకున్న ఆ చిన్న గృహాన్ని నేడుకూల్చివేస్తుంటే గుండెలు పగిలేలా రోధిస్తున్న కుటుంబాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే ఆల్రెడీ నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేయనప్పుడు కేవలం నిర్మాణంలో ఉన్న వాటిని లేదా ఖాళీ స్థలాల్లో కొత్త అనుమతులు ఇవ్వకపోవడం ద్వారా చెరువులను ఎలా కాపాడగలుగుతున్నాం అనే విషయంపైన స్పష్టత రావాల్సి ఉంది. అంటే ప్రభుత్వం ఎఫ్టిఎల్ బఫర్ జోన్‌లో ఉన్న ఖాళీస్థలాలు, నిర్మాణంలో ఉన్న బిల్డింగులను కూల్చివేసి ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ అవసరాలకు ఆ ఖాళీస్థలాన్ని వాడుకుంటుందా లేకుంటే ఏ విధంగా అది చెరువుల పరిరక్షణకు ఉపయోగపడుతుందో కూడా ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత కూడా ఉంది. కాబట్టి హైడ్రా వేగంగా అక్రమ నిర్మాణం కూల్చివేసి చక్కదిద్దాల్సినంత అత్యవసర పరిస్థితులు నేడు లేవు. కాబట్టి ఆ ఇంటి యజమానులకు కనీస సమయాన్ని ఇస్తూ వారికి తగినట్టుగా నష్టపరిహారాన్ని అందిస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లినట్లయితే ఈ కుటుంబాలకు న్యాయం జరుగుతుంది. అదే విధంగా ఈ రాష్ట్రాన్ని కూడా వరద ముప్పు ప్రాంతాల నుంచి కాపాడుతూ భూగర్భజలాలను పెంచి, రాష్ట్ర సర్వతోముఖాభి వృద్ధికి పెద్దపీట వేసిన వారు అవుతారు. కాబట్టి ప్రభుత్వం దీనిపైన మరింత లోతైన అధ్యయనాన్ని వీలైనంత త్వరగా చేసి ఈ కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా రాష్ట్రవ్యాప్తంగా తీసుకెళ్లవలసిన అవసరం ఉన్నది. ●

అనుభవమనేది మనకున్న ఒకే ఒక్క గురువు. మనం జీవితాంతం ఎన్నో విషయాల గూర్చి మాట్లాడవచ్చు. కానీ ఒక సత్యమైన విషయాన్ని అనుభవించేంతవరకు అది అర్థం కాదు.



స్వామి వివేకానంద

విజ్ఞానం సాధించువారు ధన్యులు. బంగారాన్ని సంపాదించడం కంటే విజ్ఞానం సంపాదించడం మంచిది.



రవీంద్రనాథ్ ఠాగూర్

# దేశాభివృద్ధిలో పోషకాహారం పాత్ర కీలకం

డి.జె.మోహన రావు

ఆరోగ్యవంతులు కలిగిన దేశంలో అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఆరోగ్యంలో పోషకాహారం కీలకపాత్ర వహిస్తుంది. పౌష్టికాహార లోపం భారంతో మనదేశం గణనీయమైన సవాలును ఎదుర్కొంటోంది. ఈ సమస్య దేశంలోని సామాజిక, ఆర్థిక సాంస్కృతిక వ్యత్యాసాల సంక్లిష్ట మిశ్రమంతో ముడిపడి ఉంది. పోషకాహార లోపం అనేది ఐదేళ్ల కంటే తక్కువైన పిల్లల్లోను, గర్భిణీ స్త్రీలలోనూ, యుక్త వయసు వారిలో ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ఒక సంవత్సరం వ్యవధిలో రోజువారీ కనీస ఆహార శక్తి అవసరాలను తీర్చడానికి తగినంత ఆహారాన్ని పొందలేకపోవడాన్ని పౌష్టికాహార లోపం అని అంతర్జాతీయ సంస్థలు నిర్వచించాయి. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆహార భద్రత పోషకాహార స్థితి తాజా నివేదిక 2024 ప్రకారం దేశ జనాభాలో 55.6శాతం (79 కోట్లు) ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులో లేదు. ఐదేళ్ల వయస్సుకంటే తక్కువ ఉన్న పిల్లల్లో వేస్టింగ్ 18.7శాతం, స్టన్టింగ్ 31.7 శాతం, తక్కువ బరువు 27.4 శాతం పిల్లలున్నారని తెలిపింది. 15 నుండి 49 మధ్య వయస్సు మహిళలలో పోషకాహార లోపం 18.7శాతం ఉంది. దేశ జనాభాలోసరైన ఆహారం లభ్యంకాక, 16.6శాతం పోషకాహార లోపంతో ఉన్నారని, కనీసం 38 శాతం అనారోగ్యకరమైన ఆహారాన్ని తింటున్నారని గ్లోబల్ ఫుడ్‌పాలసీ రిపోర్టు2024 తెలిపింది. గ్లోబల్‌హంగర్ ఇండెక్స్ 2023లో మనదేశం 111వ స్థానంలో నిలిచింది. పోషకాహార లోపం ఉన్న పిల్లలు తరుచుగా వ్యాధులకు గురవ్వడమేకాక మరణించే అవకాశాలు ఎక్కువ. యుక్త వయస్సులో పోషకాహారలోపం వల్ల ఉత్పాదకత తగ్గి దేశ జిడిపి తగ్గుతుంది. రక్తహీనత తల్లులు అనారోగ్య శిశువులకు జన్మనిచ్చి పోషకాహార లోపాల చక్రాన్ని శాశ్వతం చేస్తారు. పోషకాహార లోపం తరచుగా ఆర్థికంగా అట్టడుగు, వెనుకబడిన వర్గాలను ప్రభావితం చేస్తుంది. ఇది సామాజిక అసమానతలను పెంచుతుంది. కారణాలలో అత్యంత ప్రధానమైనది పేదరికం. వీరిలో కొనుగోలుశక్తి తక్కువగా ఉండటం వల్ల సంతులిత ఆహారాన్ని తీసుకోలేకపోతున్నారు. ఒకరి సంపాదనపైనే ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తారు. గర్భంతో ఉన్నవారికి ఎక్కువ మోతాదులో పోషకాలు అవసరం. కాని వారికి సరైనఅవగాహన లేక పోషకాహారలోపానికి గురవుతున్నారు. కొన్ని కుటుంబాలలో బాలురులతో పోల్చితే బాలికలకు తక్కువ ఆహారాన్ని అందచేయడం ఈ లోపానికి ఒక కారణం. అనాథ పిల్లలు, వృద్ధులు ఎక్కువ శాతంలో పోషకాహారలోపానికి గురవుతారు. గిరిజనులు, సామాజికంగా వెనుకబడినవారు, మురికివాడ నివాసితులు, సంచార జాతులు తదితర వారికి తగినంత ఆర్థిక పరిపుష్టి లేక సమతుల్య ఆహారాన్ని పొందలేకపోతున్నారు. జాతీయ ఆరోగ్య విధానం 2025నాటికి ప్రభుత్వ ఆరోగ్య వ్యయాన్ని జిడిపిలో ప్రస్తుతమున్న 1.2 శాతం నుండి 2.5 శాతానికి పెంచాలని చేసిన సిఫార్సును అమలు చేయాలి. పోషకాహారం, ఆహార భద్రత, పేదరికం ఒకదానితో మరొకటి విడదీయరాని సంబంధం కలిగిఉంటాయి. పేదరికాన్ని రూపుమాపడానికి కృషి చేయాలి. అందరికీ ఆహార భద్రతను కలిగించాలి. గిరిజనులకు, ఆర్థికంగా అట్టడుగు వర్గాలకు, పోషకాలు కలిగిన ధాన్యాలను, పదార్థాలతోపాటు పండ్లను పౌర సరఫరాల దుకాణాల ద్వారా సబ్సిడీతో అందివ్వాలి. ●

# ప్రజావాక్కు



### జగన్ వ్యాఖ్యలు సబబుకాదు!

తిరుపతి లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడిన వైనం ల్యాబ్ పరీక్షలద్వారా ధృవపడింది. దానిపైప్రభుత్వం విచారణకు ఆదేశించడం, ఆరోపణలు, ప్రత్యారోపణలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో పులివెందుల శాసన సభ్యులు వై.ఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయం కోసం ముఖ్యమంత్రి దేవుడినివాడుకుంటున్నారనిఆరోపణ చేయడంసరికాదు. వాస్తవానికి గతంలో వైకాపానే తిరుమలలో దేవుని పింక్ డైమండ్ చంద్రబాబు దొంగిలించడానికి ఓ నిరాధార ఆరోపణలు చేశారు. అయిదేళ్లు అధికారంలో ఉండి ఆ ఆరోపణ నిజం నిగ్గు తేల్చలేకపోయారు. మరి దేవుని రాజకీయం కోసం వాడుకుంది జగన్‌మోహన్ రెడ్డే కదా! తన బాబాయ్ వివేకానందరెడ్డి హత్యపై చంద్రబాబుపై నిరాధార ఆరోపణలు చేశారు. ఇలాంటి చౌకబారు ఆరోపణలు, వ్యర్థప్రేలాపనలతో ప్రజల్లో మరింత చులకన కావడం తప్ప జగన్ మోహన్ రెడ్డి సాధించేది శూన్యం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### రైల్వే మార్గాలను విస్తరించాలి

రైలుమార్గాలు మరింత ఎక్కువగా విస్తరించవలసిన అవసరం, అవశ్యకతను కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ గుర్తించాలి. చాలా మార్గాల గుండా రైలులైన్ వేయాలని సర్వేలు చేసినప్పటికి క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కావడం లేదు. సామాన్యుడికి రైలుప్రయాణం ఒక కలగానే ఉండిపోతుంది. కొన్ని మార్గాల గుండా రైల్వేలైన్ వస్తుందని సంవత్సరాల నుంచి వింటున్నా, వాటి పనులలో మాత్రం ఎలాంటి పురోగతి లేకపోవడంబాధాకరం. ఇప్పటికైనారైల్వేమంత్రిత్వ శాఖ, తమ శాఖ పరిధిలో ఉన్న డిమాండ్‌లను సమీక్షించాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ప్రణాళికలు రూపొందించాలి

విపత్కర పరిస్థితులు దాపురించడానికి, పర్యావరణ కాలుష్యంలో కలుగుతున్న పెనుమార్పులే ప్రధాన కారణం. పట్టణాలు, నగరాలు అతివేగంగా విస్తరిస్తున్నాయి. చెట్లను ఇష్టారాజ్యంగా నరికివేస్తున్నారు. పర్యావరణానికి నష్టం కలుగుతుంది. పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చట్టాలను రూపొందించి, అమలు చేసినప్పుడే భావితరాలకు సహజ వనరులు అందించే అవకాశంఉంది. ఈ దిశగా ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకు ప్రణాళికలు రూపొందించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ఇండియా గోల్డెన్ హిస్టరీ

చదరంగానికి పుట్టినిల్లు భారత్. విశ్వనాథన్ ఆనంద్, కోనేరు హంపి వంటి ఛాంపియన్లు దేశానికి ఎన్నో టైటిల్స్ అందించారు. కానీ చెస్ ఒలింపియాడ్‌లో పసిడి కాంతులు మనదేశ ఖాతాలో ఇప్పటివరకు లేవు. కానీ ఆ ముచ్చట ఇప్పుడు తీరింది. బుడాపెస్ట్ వేదికగా జరిగిన 45వ చెస్ ఒలింపియాడ్‌లో భారత పురుషులు, మహిళలు జట్లు స్వర్ణాలు గెలుచుకొని సరికొత్త చరిత్ర సృష్టించాయి. 190 దేశాలు పోటీపడ్డ చెస్ ఒలంపియాడ్‌లో మన క్రీడాకారులు అపజయమే లేకుండా టైటిల్ గెలవడం విశేషం. ఈ విజయంలో తెలుగు క్రీడాకారులు పెంటేల హరికృష్ణ, ద్రోణవల్లి హారిక, అర్జున్ ఇరిగేసి కీలక పాత్ర పోషించడం మనకు మరింత గర్వకారణం. ఈ విజయం చెస్ క్రీడాకారులకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### గ్రంథాలయాలకు సొంత భవనాలు!

నేడు రాష్ట్రంలోని అనేక శాఖా గ్రంథాలయాలకు సొంత భవనాలు లేవు. ఇరుకైన అద్దె రూముల్లో సరైన వసతులు లేకుండానే ప్రభుత్వ గ్రంథాలయాలను కొనసాగిస్తున్నారు. ఆ భవనాలు మరీ చిన్నవిగా ఉండటంతోపాటు శిథిలావస్థకు చేరుకోవడంతో పాఠశాలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. దిన, వార, మాస పత్రికలు ఎన్నివస్తున్నాయి. ఎన్ని రావడంలేదు. ఎవరికీ తెలియదు. శాఖా గ్రంథాలయాల నిర్వహణ అగమ్యగోచరంగా ఉంది. శిథిలమవుతున్న పాత పుస్తకాల స్థానంలో కొత్తవి రావటం లేదు. ఇలాంటి దుస్థితులను తొలగించడానికి గ్రంథాలయ అధికారులు మిన్నకుండిపోతున్నారు. ఇకనైనా గ్రంథాలయాలకు సొంత భవనాలు నిర్మించి, కొత్త ఫర్నీచర్ కొనుగోలు చేసి ఇవ్వాలి. బ్రాంచ్ లైబ్రేరియన్ పోస్టులు భర్తీ చేయాలి. పాఠశాలకు అన్ని తెలుగు దినపత్రికలు చదివే భాగ్యం కల్పించాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### పేదలకు వరం

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు నూతనంగా డిజిటల్ కార్డును అందిస్తుంది. ఇది ఎంతో గొప్ప నిర్ణయం. ముఖ్యంగా పేద బడుగు బలహీనవర్గాలకు ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల ఎంతో మంది ప్రజలు లబ్ధిపొందుతారు. అంతేకాదు వారి ఆరోగ్య సంరక్షణకు, అన్ని విధాల ప్రభుత్వ పథకాలకు కూడా ఈ డిజిటల్ కార్డు ఉపకరించడం హర్షణీయం. అయితే దీన్ని అర్హులకే అందేలాచూడాలి. వీటి జారీ పారదర్శకంగా ఉండాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

# వడ్డీసహా లెక్క జమ చేయక తప్పదు!



రావులపాటి సీతారాంరావు

తిరుమల లడ్డూ ప్రసాదం వార్త కావటం దేశ ప్రజల దురదృష్టం. నిజానికి ఏ ఒక్క ప్రాంతమూ, ప్రజలూ వేంకటేశ్వర స్వామిని మా దేవుడని 'క్లయిమ్ చేసుకోలేరు! ఆ దేవుడు అందరివాడు. కలియుగ దైవంగా, ప్రతి రోజూ మనకు దర్శనమిచ్చే ప్రత్యక్ష దేవుడిగా కొలవబడే దేవుడిని సొంతం చేసుకోడానికి ఎవరు ప్రయత్నించినా అది అవధులు మించి ప్రవర్తించటమే! చిన్నతనంలో పెద్దగా అవగాహన లేని వయసులో తిరుమల స్వామి దర్శనానికి కుటుంబం అంతా వెళ్లినప్పుడు ఒక అనూహ్య సంఘటన జరిగింది. ఆ కుటుంబంలోని చిన్న పిల్లకు ఏదో ఆపద సంభవించినప్పుడు తల్లి తలనీలాలు (ఆ పిల్లవి) ఇస్తానని మొక్కుకున్నదట! ఆ ప్రస్తావన దేవుడి దర్శనానికి వెళ్తున్నప్పుడు తల్లి తీసుకొని వచ్చింది. దేవుని దర్శనానికి ముందు తల నీలాలు సమర్పించుకొని దర్శనానికి వెళ్దామని భర్తను కోరగానే, ఆయన గయ్యిమని అరిచాడు. 'ఆడపిల్ల జుట్టును ఎవరైనా సమర్పిస్తానని మొక్కుకుంటారా? నేను ఒప్పుకోను! నాకు చెప్పలేదుకూడా. దేవుని దర్శనం చేసుకొని వద్దాం పదండి! తల నీలాలు ఇవ్వడానికి నేను ఒప్పుకోను అని మొండికేయటం, తల్లితోపాటు ఆ కుటుంబంలోని అందరూ ఖిన్నులయ్యారు. అందరూ అదే విషయాన్ని గొడవ గొడవగా చర్చించుకుంటున్నప్పుడు ఏదో తింటూ కూర్చున్న ఆ పిల్ల గబుక్కున స్పృహ తప్పిపడిపోవడంతో కుటుంబంలోని అందరూ ఘొల్లుమన్నారు. తండ్రి బిక్కమొహం వేశాడు. తల్లి 'నాయనా స్వామీ మా తప్పును, అపచారాన్ని మన్నించు! ఈ క్షణమే వచ్చి అమ్మాయి తలనీలాలు సమర్పించుకుంటాం. ఈసారికి మమ్మల్ని క్షమించు అని నానా విధాలా ప్రార్థించడం మొదలు పెట్టింది. ఏడుపు ఆపకుండా! తండ్రి కూడా చెంపలు వాయించుకుంటూ ఏదో తనలో తానే గొణుక్కుంటున్న తరుణంలో ఆ పిల్ల నిద్ర నుంచి లేచినట్లుగా లేచి కూర్చొని ఏమైంది నాకు? అని అడిగింది. అంతే ఆ అమ్మాయిని తీసుకొని కుటుంబం అంతా దేవుని క్షౌరశాలకు క్యూకట్టారు. తిరుపతిలో పోలీసు ఉద్యోగం చేస్తున్నప్పుడు ప్రధానమంత్రి ఇందిరాగాంధీ బందోబస్తులో ఉన్న తరుణంలో ఆ ఆఫీసరుకు ఒక చిలిపి ఆలోచన వచ్చింది. 'ప్రధాన మంత్రి దర్శనానికి తిరుమల రావటం వల్ల బందోబస్తులో ఉండటం చేత స్వామి దర్శనాలు ఇన్నిసార్లు జరుగుతున్నాయి! అదే సామాన్యుడిగా ఉంటే ఇలాంటి దర్శనం నాకు ప్రాప్తిస్తుందా? అని మనసులో అనుకుంటున్న మరుక్షణమే ఆలయ పేష్కార్ పేరు పెట్టి ఆ అధికారాని పిలిచి 'రండి! వి.ఐ.పిలుఅందరూ హుండీ దగ్గరకు, ప్రదక్షణకు వెళ్లారుగా మీరు లోనికి వస్తే హారతితో స్వామి దర్శనం చేయిస్తాను, రండి, వారంతా వచ్చే లోపు మీకు ప్రత్యేక దర్శనం స్వామి ప్రసాదిస్తారు' అని అన్నారు. మనసులోని ఆలోచనను చదివినట్లుగా అనటంతో ఆ పోలీసు అధికారికి సంతోషంతో మూర్ఛవచ్చినంత పని అయింది. తన ఒక్కడికి ప్రత్యేకంగా ఆ అద్భుత దర్శనం



ప్రసాదించినందుకు సంతోషంతో పొంగిపోయినా, తన కోరికలో ఔచిత్యం వుందా లేదా పర్యవసానం ఏవిధంగా పరిణమిస్తుందో అని మనసులో సంతోషంతోపాటు ఆలోచనలతో మధనపడ్డారు. దర్శనం అయిన తర్వాత! బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా ముగుస్తున్నాయి. ఆరోజు చక్రస్నానంతో ఉత్సవాలు ముగిసినట్లే! సంతోషంతో తిరుమల దేవాలయం ఇ.వో, ఆ పోలీసు అధికారి 'మొత్తానికి అనుకున్నట్లుగానే ఆ స్వామి అన్నీ సవ్యంగా జరిపించుకున్నారు. మనం నిమిత్త మాత్రులం! ఎంతమంది దర్శనాలు చేసుకున్నారు! ఈసారి రికార్డు బ్రేక్, దైవదర్శనాల సంఖ్య చూస్తే! అని సంబరపడుతున్న తరుణంలో ఎవరో వచ్చి చెరొక కప్పు టీ ఇచ్చారు. మాటల్లో పడి ఆలోచించకుండా ఇద్దరూ ఈ టీని సేవించిన తర్వాత ఇ.వోకు చటుక్కున చేసిన తప్పు తెలిసింది. మనిద్దరం మాటల్లో పడి పొరపాటుచేశాం. ఎవడో అతనికి ఆలయ సాంప్రదాయాలు తెలిసి ఉండకపోవచ్చు. ప్రసాదాలు తప్ప ఆలయ ప్రాంగణంలో ఏమీ తీసుకోకూడదు. అతనిచ్చిన టీ మాటల్లో పడి మనం త్రాగేశాం. పర్యవసానం ఎలా ఉంటుందో? స్వామి క్షమిస్తే అంతే చాలు అని అనుకుంటూ వెళ్లిన గంటలోనే పర్యవసానం అనుభవంలోకి వచ్చింది. బ్రహ్మోత్సవాల బందోబస్తుకు వచ్చిన పోలీసు సిబ్బంది అంతా తిరుగు ప్రయాణంలో ఉన్నారు. ఒక పోలీసు తన కుటుంబంతో క్యూ రూల్‌ను పాటించకుండా దర్శనానికి వెళ్లడానికి ప్రయత్నించడంతో ఆలయ సిబ్బంది అభ్యంతరం తెల్పారు. అంతే శ్రుతిమించి రాగానపడ్డ గొడవ అంతటితో ఆగలేదు. చినికి చినికి గాలివానగా మారినట్లు, అనేక జిల్లాల నుంచి బందోబస్తు డ్యూటీలకు వచ్చిన పోలీసులుతిరుగు ప్రయాణానికి సిద్ధంగా ఉన్న తరుణంలో ఈ గొడవ సంగతి తెలిసిఅందరూ సమూహంగా ఆలయానికి రావడం, సిబ్బంది ఎదుర్కోవటం, ఎవరూ కంట్రోల్ చేయలేని పరిస్థితి ఏర్పడటం అన్నీ క్షణాల మీద జరిగిపోయాయి. తక్షణం అక్కడకు చేరుకున్న ఆలయ ఇ.వోకూ, పోలీసు అధికారికి ఇరుపక్షాలకూ వారి ఆవేశ కావేషాలను కంట్రోల్ చేయడం కష్టమైపోయి ఆలయ ముఖద్వారపు తలుపులు మూయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అటు ఆలయంలో ఇ.వో ఆలయ సిబ్బందిని అదుపులోకి తేవడానికి ఆలయం బయట పోలీసు అధికారి పోలీసులను కంట్రోల్ చేయడానికి నానాశ్రమ పడాల్సివచ్చింది. మాట వినని పోలీసులను గత్యంతరం లేక ఆ అధికారి 'క్రమశిక్షణ పాటించని పోలీసులకు నేను అధికారిగా ఉండలేను' అని తల మీదున్న పోలీసు టోపీని నడుముకున్న బెల్టునుతీసేసి విసిరికొట్టి 'ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నాను' అని గట్టిగా అరవటంతో పోలీసుల ఉద్రేకం ఆవేశం చప్పున చల్లారింది. ఏమయితేనేం ఇద్దరు అధికారులు తమ సిబ్బందులను నియంత్రించడంతో జరిగినతప్పులకు సంప్రోక్షణ ఆలయ అధికారులు భక్తి శ్రద్ధలతో చేయడంతో జ్యుడిషియల్ విచారణ రూపంలో తప్పు చేసిన వారిపై చర్యలు తలపెట్టడంతో ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయాలు పాటించాలనే పాఠాన్ని అనుభవ రూపంలో స్వామి ప్రత్యక్షంగా తెలియచేయడంతో, అంత అలజడీ టీకప్పుతో మొదలైన తుపాను సమిసిపోయింది. తిరుపతి వేంకటేశ్వరస్వామి ఎప్పుడు ఎవరిని ఏ రూపంలో ఏవిధంగా ఆదరిస్తాడో, శిక్షిస్తాడో, క్షమిస్తాడో అనుభవించిన భక్తులకే తెలుస్తుంది. వేంకటేశ్వరస్వామి లీలలు అనంతం. తెలుసుకోవడానికి జీవిత కాలం సరిపోదు. ఎవరికి ఏది ఏవిధంగా ప్రాప్తించాల్సోఅదే జరిగితీరుతుంది. తిరుమల లడ్డూ మనుషులు అపవిత్రం చేయాలనుకున్నా చేయలేరు. స్వామికి అపవిత్రత అంటదు. కానీ మానవ మాత్రుల సహజ న్యాయసూత్రాలూ, సాంప్రదాయాలూ ఆచరించటంలో ఏమరుపాటు వహిస్తే తానువడ్డీ కాసులు చెల్లించినట్లే. పాపప్రక్షాళనకు మూల్యం అణాపైసలతో సహా ఎవరైనా చెల్లించకతప్పదు. స్వామివారు కూడా కుబేరుడికి వడ్డీతోసహా లెక్కకట్టి జమ చేస్తున్నారుగా! ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అక్టోబర్ 16న విచారణకు రండి

## ఓటుకు నోటు కేసులో సిఎం రేవంత్‌కు సమన్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 24:** ఓటుకు నోటు వ్యవహారానికి సంబంధించిన ఈడీ కేసులో అక్టోబర్ 16న విచారణకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నాంపలి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. నాంపల్లి మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టులో మంగళవారం జరిగిన విచారణకు నిందితుడు ముత్తయ్య జెరూసలేం హాజరు కాగా రేవంత్‌రెడ్డి, ఉదయ్ సింహ, వేం కృష్ణకీర్తన్, సండ్ర వెంకట వీరయ్య, సెబాస్టియన్ గైర్హాజరయ్యారు. నిందితులు ఎందుకు హాజరు కావడం లేదని ధర్మాసనం అహసనం వ్యక్తం చేసింది. ఈ దశలో మంగళవారం నాటి విచారణకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ నిందితులు వేసిన పిటిషన్లను అనుమతించిన కోర్టు, అభియోగాల నమోదుపై విచారణ కోసం వచ్చే నెల 16న హాజరు కావాలని రేవంత్‌రెడ్డితో పాటు నిందితులందరినీ ఆదేశించింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసును తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్ భోపాల్ కోర్టుకు బదిలీ చేయాలంటూ బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి వేసిన ఇటీవలే సుప్రీంకోర్టు కొట్టివేసింది. కేసును బోపాల్‌కు ట్రాన్స్ ఫర్ చేయాల్సిన అవసరం లేదని, ఊహాజనిత అంశాలతో స్పష్టమైన ఆధారాలు లేకుండా పిటీషన్ దాఖలు చేశారని న్యాయస్థానం అభ్యంతరం చెప్పింది. ప్రస్తుత దశలో జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. కాగా, ఈ కేసు విచారణ కొనసాగిస్తున్న నాంపల్లి న్యాయస్థానం మాత్రం తదుపరి విచారణకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆదేశించడం సంచలనంగా మారింది. 2015లో తెలంగాణ సర్కార్ రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్ సన్‌ను టిడిపికి మద్దతుగా వ్యవహరించమని డబ్బు ఆశచూపిన ఆరోపణలపై అప్పటి టిడిపి శాసనసభ సభ్యుడు రేవంత్‌రెడ్డిపై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. స్టీఫెన్ సన్ ఇంట్లో రేవంత్‌రెడ్డి డబ్బు సంచులతో ఉన్నట్లు ఉన్న వీడియోలు అప్పట్లో పెను సంచలనంగా మారింది. దీంతో కేసు నమోదు చేసిన అవినీతి నిరోధక శాఖ దీనిపై సుదీర్ఘంగా విచారణ జరుపుతోంది. ఇందులో భాగంగానే నాంపల్లి కోర్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు నిందితులుగా ఉన్న సెబాస్టియన్, ఉదయ్ సింహ, మత్తయ్య జెరూసలేం, సండ్ర వెంకట వీరయ్య, వేం కృష్ణ కీర్తన్‌కు సమన్లు జారీ చేసింది.

# తమిళ దర్శకుడు మోహన్ అరెస్టు

## పళని మురుగన్ దేవాలయ ప్రసాదం పంచామృతంపై వివాదాస్పద వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** తమిళనాడులో ప్రసిద్ద పుణ్యక్షేత్రం పళని మురుగన్ దేవాలయంలో ప్రసాదంగా ఇచ్చే పంచామృతంపై వివాదాస్పద వ్యాఖ్య లు చేసిన తమిళ సినీ దర్శకుడు జి. మోహన్‌ను మంగళవారం అరెస్టు చేశారు. పళని మురుగన్ దేవాలయం దేశంలోని ప్రముఖ సుబ్రమణ్య దేవాలయాల్లో ఒకటిగా పేరొందింది. బాలుడిగా వున్న సుబ్రమణ్య స్వామి ఇక్కడ ఒక చేతిలో ఈటె పట్టుకుని మరో చేతితో అభయ హస్తం ఇస్తున్నట్లు దర్శనమిస్తాడు. నిత్యం వేల సంఖ్యలో భక్తులు వచ్చే ఈ దేవాలయంలో ప్రసాదంగా ఇచ్చే పంచామృతానికి మంచి పేరుంది. అయితే పళని దేవాలయంలో ప్రసాదంగా ఇచ్చే పంచామృతంలో గర్భనిరోధ మాత్రలు కలుపుతున్నారని దర్శకుడు జి.మోహన్ చేసిన వ్యాఖ్యలు తమిళనాడులో దుమారం రేపాయి. దీనిపై కొందరు ఆందోళనలు చేయడంతో తిరుచ్చి జిల్లా పోలీసులు కేసు నమోదు చేసి మంగళవారం ఉదయం చెన్నైకి వచ్చి మోహన్‌ను అరెస్టు చేశారు. పలు తమిళ సినిమాలకు మోహన్ దర్శకుడుగా పనిచేశాడు. మోహన్ అరెస్టుపై తమిళనాడు పోలీసులు అధికారికంగా ప్రకటన చేయకుండా ఈ కేసును విచారిస్తున్నామని తెలిపారు.

# జానీమాస్టర్ కస్టడీ, బెయిల్ పిటిషన్లు నేటికి వాయిదా వేసిన కోర్టు

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను విచారణ నిమిత్తం తమ కస్టడీకి 5 రోజులు ఇవ్వాలని నార్సింగి పోలీసులు రంగారెడ్డి జిల్లా కోర్టును ఆశ్రయించారు. అలాగే జానీమాస్టర్‌కు బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆయన తరపు లాయర్ కోర్టును కోరారు. ఈ రెండు పిటీషన్లకు సంబంధించిన వాదనలు మంగళవారం విన్న కోర్టు తీర్పును బుధవారానికి వాయిదా వేసింది. తన సహాయకురాలిపై లైంగికదాడి కేసులో జానీమాస్టర్‌ను ఈనెల 19వ తేదీన నార్సింగి పోలీసులు గోవాలో అరెస్టు చేసి ఉప్పరిపల్లి కోర్టులో హాజరు పరిచగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్‌ను విధించారు. బుధవారం కస్టడీ పిటిషన్, బెయిల్ పిటిషన్ రెండింటిపై కోర్టు తన తీర్పును వెల్లడించనుంది.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో శానిటేషన్, సెక్యూరిటీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి

## సిబ్బందికి సరైన వేతనాలు, ఇఎస్ఐ, పిఎఫ్ చెల్లించాలి

## నిబంధనలు ఉల్లంఘించే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా ఆదేశించారు. సానిటేషన్, సెక్యూరిటీ పేషెంట్ కేర్ సిబ్బందికి బయోమెట్రిక్ అడెండెన్స్ తప్పనిసరి చేయాలని స్పష్టం చేశారు. ఈమేరకు మంగళవారం ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీసులో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తు, ఆరోగ్యశ్రీ సీఈవో విశాలాచ్చి, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కర్ణన్, మెడికల్ కార్పొరేషన్ ఎండి హేమంత్, డీఎంఈ డా.వాణి, వీవీపీ కమిషనర్ డా.అజయ్‌కుమార్, డీహెచ్ డా.రవీందర్ నాయక్, ఎంఎన్‌జే డైరెక్టర్ డా.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డైట్, సానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ విభాగాలకు ప్రతీ నెలా సకాలంలో నిధులు మంజూరు చేయాలని సిబ్బందికి క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని ఆదేశించారు. ఈ విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలనీ, కాంట్రాక్ట్ నిబంధనల ప్రకారం సిబ్బందికి వేతనాలు చెల్లిస్తున్నారా లేదా అన్నది మానిటర్ చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలనీ, నిబంధనలు ఉల్లంఘించే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, సెక్యూరిటీ విభాగాల పనితీరు, హెచ్ఆర్, జాబ్ చార్ట్‌ను క్షుణ్ణంగా పరిశీలించి పదిరోజుల్లో నివేదిక అందజేయాలన్నారు.
అనారోగ్యంతో బాధలో పేషెంట్లు, హాస్పిటల్‌కు వస్తారనీ వారితో కటువుగా మాట్లాడి బాధపెట్టకుండా ప్రేమతో చూసుకోవాలన్నారు. హాస్పిటళ్ల లోపల ఇన్‌పేషెంట్ వార్డులో బయట అవుట్ పేషెంట్ ఏరియాలో లోడుకు తగ్గట్లుగా టాయిలెట్స్ ఉండాలని సూచించారు. అన్ని టీచింగ్ ఆసుపత్రుల్లో సెక్యూరిటీ అవుట్ పోస్టుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ, అవుట్ పేషెంట్‌ల వెయిటింగ్ సమయాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి దామోదర అధికారులను ఆదేశించారు.

# ప్రభాకర్, శ్రవణ్‌ను వెనక్కి రప్పించే యత్నాలు

## రాష్ట్రంలో మావోయిస్టుల ఉనికి లేదు

## మీడియాతో డిజిపి జితేందర్ వెల్లడి



మంగళవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న డిజిపి జితేందర్

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ సాగుతోందని, ఈ అంశం కోర్టులో వున్నందున ఎక్కువ మా ట్లాడడం సరికాదని డిజిపి జితేందర్ అన్నారు. అయితే ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతో పాటు మీడియా అధినేత శ్రవణ్ రావుల ను అమెరికా నుంచి భారత్‌కు తీసుకువచ్చే ప్రయత్నాలు సాగుతున్నాయని ఆయన తెలిపారు. మంగళవారం నాడు ఆయన డిజిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అమెరికాలో తలదాచుకున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయించేందుకు సిబిఐ ఇప్పటికే ఇంటర్ పోల్‌కు లేఖ రాసిందని తెలిపారు. ఇంటర్‌పోల్ నుంచి రెడ్ కార్నర్ నోటీసు జారీ కావడం అనేది పెద్ద ప్రక్రియగా ఆయన అభివర్ణించారు. ఈ తంతు జరిపేందుకు ఆలస్యం అయ్యిందని ఆయ న వెల్లడించారు. ఈ విషయంలో అంతర్జాతీయ ఏజెన్సీలతో కలిసి పనిచేయాల్సి వుంటుందని, ఇంటర్‌పోల్ నుంచి రెడ్ కార్నర్ నోటీసు జారీ కాగానే ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను భారత్‌కు వేగంగా తీసుకువస్తామని డిజిపి తెలిపారు. ఈ కేసును హైదరాబాద్ పోలీసులు విచారణ చేస్తున్నారని, పశ్చిమ మండల డిసిపి విజయ్ కుమార్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం (సిట్) విచారిస్తోందని, ఇప్పటికే అనేక ఆధారాలు సేకరించారని డిజిపి తెలిపారు. రాష్ట్రంలో నక్సలైట్ల ఉనికి లేదని మరో ప్రశ్నకు డిజిపి జితేందర్ సమాధానం ఇచ్చారు. పొరుగు రాష్ట్రాలు ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్రలలో నక్సలిజం సమస్య వుందని, అక్కడి నుంచి కొందరు రాష్ట్రంలో వచ్చేందుకు ప్ర యత్నిస్తున్నారని, అయితే రాష్ట్ర పోలీసులు వారిని సమర్థవంతంగా అడ్డుకుంటు న్నారని, ఈ క్రమంలోనే భద్రాద్రి జిల్లాలో ఒక ఎన్‌కౌంటర్ జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో మావోయిస్టుల సమస్య లేదని ఆయన పునరుద్ఘటించారు.

**డిజెలపై త్వరలో మార్గదర్శకాలు..**
**జైనూరు ఘటనలో రాజకీయ కోణం లేదు**

రాష్ట్రంలో ఇటీవల జరిగిన గణేష్ ఉత్సవాలు, మిలాద్ వున్నబి వేడుకలు ప్రశాంతంగా ముగిశాయని డిజిపి తెలిపారు. అయితే ఈ రెండు వేడుకల్లో డిజెల వల్ల అనేక చోట్ల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని ఆయన అన్నారు. దీనిపై అనేకచోట్ల తమకు ఫిర్యాదులు అందాయని డిజిపి తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో డిజెల ఏరా ్పటుకు సంబంధించి త్వరలో మార్గదర్శకాలను రూపొందిస్తామని ఆయన వెల్లడించారు. డిజెల శబ్ద కాలుష్యం చాలా మందిని ఇబ్బంది పెట్టిందని, దీనిపై చర్యలు తీ సుకుంటామని ఆయన తెలిపారు. గణేష్ ఉత్సవాలు, మిలాద్ వున్నబి వేడుకలు ప్రశాంతంగా ముగిశాయని డిజిపి తెలిపారు. గణేష్ ఉత్సవాలు, మిలాద్ వున్నబి వేడు కల కోసం రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు అహర్నిషలు శ్రమించారని, ట్రైనీ పోలీసు అధికారులు, సిబ్బంది కూడా పాల్గొన్నారని డిజిపి కొనియాడారు. ఈ క్రమంలోనే ఎక్కడా ఎలాంటి ఘటనలకు తావులేకు ండా చూడడంలో పోలీసు శాఖ సఫలం అయ్యిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో లక్షా 36 వేల 638 గణేష్ విగ్రహాలు నిమజ్జ నం అ య్యాయని, ఈ సందర్భంగా 300 చోట్ల ప్రత్యేకంగా యాత్రలు జరిగాయని, వీటికి అన్నిచోట్ల పక్కాగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ రెండు వేడుకలు సాఫీగా సాగేందుకు అన్నివర్గాల ప్రజలు పోలీసులకు సహకరించారని డిజిపి తెలిపారు. కాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జైనూర్‌లో జరిగిన లైంగిక దా డి ఘటన దుర్భష్టకరమైనదిగా డిజిపి జితేందర్ తెలిపారు. ఈ ఘటన చేయిదాటక ముందే అదనపు బలగాలను రంగంలో దించామని, ఘటనకు బాధ్యులైన 39 మం దిని అ రెస్టు చేశామని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన డిఎస్‌పిని బదిలీ చేశామని డిజిపి తెలిపారు. జైనూరులో పరిస్థితులు వెంటనే కుదుటపడేలా చేశామని, అ యి తే ఇం దులో ఎలాంటి రాజకీయ కోణం లేదని ఆయన తెలిపారు. కాగా సంగారెడ్డిలో సాంఘీక బహిష్కరణ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని, ఈ కేసులోనూ చట్టపరంగా చర్యలు తీసుకుంటామని డిజిపి వెల్లడించారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్‌తో పాటు ఐజిలు రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా

# అథ్లెట్ దీప్తిజీవాంజికి రూ.కోటి, కోచ్‌కు రూ.10 లక్షలు చెక్ అందజేత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 24:** పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్ దీప్తి జీవాంజికి రూ.కోటీ, కోచ్‌కు రూ.10లక్షలు చెక్స్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు. ఈనెల 7న దీప్తికి గ్రూప్2 ఉద్యోగం, రూ.కోటీ నగదు బహుమతి, వరంగల్‌లో 500 గజాల స్థలం, కోచ్‌కు రూ.10లక్షలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించిన విషయం తెలిసిందే. మంగళవారం జూబ్లీహిల్స్ నివాసంలో దీప్తి జీవాంజీ, కోచ్‌లకు చెక్స్‌ను సిఎం అందజేశారు. ఈ కార్యక్రమంలో శాట్ చైర్మన్ శివసేనారెడ్డి, క్రీడాశాఖ అధికారులు పాల్గొన్నారు. చెప్పిన రెండు వారాల్లోనే చెక్‌ను అందజేయడం పట్ల దీప్తి, కోచ్ సంతోషం వ్యక్తం చేశారు.


**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ T.G. లిమిటెడ్**
ఆపరేషన్ బంజారాహిల్స్ సర్కిల్
టెండర్ ప్రకటన 07/2024-25 (పత్రికా ప్రకటన)
TGSPDCL 1) సిటీ స్టోర్స్ వద్ద సామగ్రి లోడింగ్ & అన్‌లోడింగ్ 2) CBD గ్రీన్‌ల్యాండ్స్‌లో కేబుల్ జాయింటింగ్ కిట్స్ వివిధ రకాల తయారీ 3) బేగంపేటలో బహిరంగ మీటరింగ్ పద్ధతి అందుబాటులో ఏర్పాటు 4) మోతీనగర్‌లో 54KW యొక్క గృహయేతర లోడ్ 1 నం.కు సరఫరా యొక్క విస్తరణ 5) SS జనప్రియలో 11KV భరత్‌నగర్ ఫీడర్ యొక్క మార్పు 6) బంజారాహిల్స్‌లో 40KW యొక్క గృహయేతర లోడ్ 1 నం.కు సరఫరా యొక్క విస్తరణ 7) ఫిల్మ్‌నగర్‌లో కొత్త అదనపు 100KVA DTR. 1 నం. నెలకొల్పుట 8) బంజారాహిల్స్ CBDలో ప్రస్తుతం ఉన్న స్పన్ పోల్స్ స్థానంలో M+3 టవర్స్ నెలకొల్పుట. ఈ పనులలో అనుభవం ఉన్న వివిధ కాంట్రాక్టర్ల నుండి టెండర్ల ఉద్దేశంతో మరియు సీల్డ్ బిడ్స్ కోరుతోంది. తదుపరి వివరాలకు, దయచేసి www.tgsouthernpower.org వీక్షించండి.
DIPR.No.4511-PP/CL/Advt/1/2024-25, తేది: 24.09.2024 సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ బంజారాహిల్స్ సర్కిల్



సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీజ్ కాటేజ్ ఎంపోరియం
www.thecottage.in
**EOI-ప్రదర్శన నిర్వహించుట**
"ది కాటేజ్" న్యూఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై మరియు హైదరాబాద్‌ల వద్ద CCIC షోరూమ్‌లలో వెబ్‌సైట్ **www.cottageemporium.in**పై అందుబాటులోని నమూనా ప్రకారం, రుద్రాక్ష ప్రదర్శన నిర్వర్తించడానికి నిర్వాహకులను ఆహ్వానిస్తోంది. దరఖాస్తుకు చివరి తేది: ఈ ప్రకటన తేదీ నుండి 7 పని రోజులు.
**AGM (ప్రదర్శన)**
ది సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్
(ఒక భారత ప్రభుత్వ సంస్థ)
జవహర్ వ్యాపార భవన్, జనపథ్, న్యూఢిల్లీ-110001
ఇ-మెయిల్: agmsales@cottageemproium.in
టెలి: 011-2323825, 23320554


# దేశ క్షేమాన్ని కోరుకునే వారికి ఏచూరి మృతి తీరని నష్టం

## టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** మార్క్సిస్టు పార్టీ దిగ్గజం, పేదల ప్రజల గొంతుకైన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతికంగా దూరం కావడం వామపక్షాలతోపాటు దేశ క్షేమాన్ని కోరుకునే వారికి తీరని నష్టమని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మంగళవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన సీతారాం ఏచూరి సంతాప సభలో టి-పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జి.నర్సింహారావు తది తరులు ప్రసంగించారు. మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ సమ కాలీన రాజకీయాలలో సీతారామ్ ఏచూరి ఆదర్శప్రాయుడని, సామన్య కార్యకర్త స్థాయి నుంచి జాతీయ స్థాయి ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదగడమంటే మామూలు విషయం కాదన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి కమ్యూనిస్టు భావాలను పుణికి పుచ్చుకుని నమ్మిని సిద్ధాం తాల కోసం మరణించేంత వరకు పోరాడిన ధీశాలి అని కొని యాడారు. ఏచూరి 2004లో యుపిఎ ప్రభుత్వం ఏర్పాటులో కనీస ఉమ్మడి కార్యక్రమం రూప కల్పనాయనది క్రీయాశీలక పాత్రని గుర్తు చేశారు. స్వాతంత్ర్యానికి ముందు దేశంలో రెండు పార్టీలు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలేనని కాని స్వాతంత్ర్య ఉద్యమంలోగాని, ప్రజా పోరాటాల్లో గాని ఏ సంబంధం లేని బిజెపి నేడు మతం, కులం, ప్రాంతం పేరుతో ప్రజలను విభజించి గద్దెనెక్కిందని ఆయన ఆరోపించారు.

# ఐసెట్-2024 ఫైనల్ ఫేజ్‌లో 31,842 మందికి సీట్లు

## 27లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

## సాంకేతిక విద్యశాఖ కమిషనర్ శ్రీదేవసేన

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కాలేజీల్లో సీట్ల భర్తీకి కోసం నిర్వహించిన ఐ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా తుది విడత సీట్ల కేటాయింపు చేశారు. తుది విడతలో 31,842 మందికి సీట్ల కేటాయింపు చేశారు. మరో 3469 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని 99 కాలేజీల్లో 100 శాతం సీట్లను కేటాయించినట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 1308 సీట్లను కేటాయించారు. ఐసెట్-2024లో 71,647 మంది క్వాలిఫై అయ్యారు. వారిలో 39,647 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయింది. అందులో 22,153 మంది వెబ్‌ఆప్షన్లను ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 31,842 మందికి సీట్లు కేటాయించారు. రాష్ట్రంలో మొత్తం 285 కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏలో 35,311 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. కన్వీనర్ కోటాలో ఎంబీఏలో 28,345 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 25,747 సీట్లను కేటాయించారు. ఎంసీఏలో 6966 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 6095 సీట్లను కేటాయించారు. ఖాళీగా ఉన్న 3469 సీట్లలో 2598 ఎంబీఏ సీట్లు.. 871 ఎంసీఏ సీట్లున్నాయి. ఎంబీఏలో 21 ప్రభుత్వ కాలేజీల్లో 1639 సీట్లు ఉండగా.. వాటిలో 1574 సీట్లు కేటాయించారు. రెండు ప్రైవేటు యూనివర్సిటీల్లో 184 సీట్లు ఉండగా.. 180 సీట్లను కేటాయించారు. 243 ప్రైవేటు కాలేజీల్లో 26,522 సీట్లు ఉండగా.. 23,993 సీట్లు కేటాయించారు. మొత్తం 266 కాలేజీల్లో 28,345 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఎంసీఏలో 15 ప్రభుత్వ కాలేజీల్లో 990 సీట్లు అందుబాటులో ఉండగా. వాటిలో 974 సీట్లను కేటాయించారు. 74 ప్రైవేటు కాలేజీల్లో 5976 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 5121 సీట్లు కేటాయించారు. మొత్తంగా 89 కాలేజీల్లో 6966 సీట్లు అందుబాటులో ఉండగా.. 6095 సీట్లను కేటాయించారు. ఎంబీఏలో 90.50 శాతం సీట్లను కేటాయించగా.. ఎంసీఏలో 87.5 శాతం సీట్లను కేటాయించారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 27లోగా ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 28 లోగా ఆయా కాలేజీల్లో చేరాలని.. లేకపోతే సీటు రద్దు అవుతుందని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన ప్రకటనలో తెలిపారు.


**ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్**
అన్సారీ నగర్, న్యూఢిల్లీ-110029
వెబ్‌సైట్: www.aiims.edu
ప్రకటన
Advt.No.AIIMS/New Delhi/Fac.Rect/2024/2 తేది: 17.09.2024
న్యూఢిల్లీ, AIIMS వద్ద వివిధ విద్యా విభాగాల యొక్క అసిస్టెంట్ ప్రొఫెసర్ యొక్క ఉద్యోగానికి కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియామకానికి ప్రకటన
న్యూఢిల్లీ ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వద్ద వివిధ విద్యా విభాగాలలో కాంట్రాక్ట్ ప్రాతిపదికపై అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు వర్తించే చట్టం/నిబంధనలు క్రింద అనుమతి ప్రకారం అర్హులైన భారతీయ/ఇతర పౌరుల నుండి ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ AIIMS న్యూఢిల్లీ దరఖాస్తులు కోరుతోంది.
లభ్యమయ్యే ఉద్యోగాల గురించిన వివరాలకు, ఈ ఉద్యోగాలకు నిర్దేశిత నియామక నిబంధనలు మరియు సాధారణ నియమ & నిబంధనలకు AIIMS - న్యూఢిల్లీ యొక్క దిగువ రెండు వెబ్‌సైట్స్ దేనినైనా వీక్షించవచ్చును.
www.aiimsexams.ac.in
www.aiims.edu
ఈ విషయమై తదుపరి సమాచారానికి "నోటీస్" & "రిక్రూట్‌మెంట్" హెడ్ క్రింద సంస్థ యొక్క వెబ్‌సైట్స్ www.aiimsexams.ac.in మరియు www.aiims.edu క్రమం తప్పకుండా దయచేసి దర్శించండి.
ఆన్‌లైన్ దరఖాస్తు యొక్క తెరచు తేది: 21.09.2024
ఆన్‌లైన్ దరఖాస్తు యొక్క ముగింపు తేది: 05.10.2024
CBC 17112/11/0034/2425 డైరెక్టర్


# అమృత్ టెండర్లలో కెటిఆర్‌ను తప్పుదోవ పట్టించారు

## బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 24:** కేంద్ర ప్రభుత్వ 'అమృత్' పథకం టెండర్ల విషయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను ఎవరో తప్పుదోవ పట్టించారని, ఆ పార్టీకి చెందిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ విషయంలో కెటిఆర్‌కు అన్ని విషయాలు వివరిస్తానని, వాస్తవాలు చెబుతానని తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయాలు, వ్యాపారానికి సంబంధం లేదని, పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ హయాంలో లబ్ది పొందినవారే ఇప్పుడు కూడా ముందు వరుసలో ఉన్నారని తీవ్రంగా ఆరోపించారు. వ్యాపారానికి తాను రాజకీయాలను ఎప్పుడూ వాడుకోలేదని చెప్పారు. తన అల్లుడు సృజన్‌రెడ్డి... సిఎం రేవంత్‌రెడ్డికి సొంత బావమరిది కాదని, రేవంత్‌రెడ్డి చిన్న మామ కుమారుడు సృజన్‌రెడ్డి అని ఆయన తెలిపారు. సృజన్‌రెడ్డికి రాజకీయాలతో సంబంధం లేదని అన్నారు. వ్యాపారంలో జాయింట్ వెంచర్లు సహజమని, అమృత్ టెండర్లలోనూ అదే జరిగిందని పేర్కొన్నారు. అమృత్ టెండర్ల వ్యవహారంలో సిఎం రేవంత్‌రెడ్డికి సంబంధం లేదని అన్నారు. కెటిఆర్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించానని, ఆయనను కలిసి అన్ని విషయాలు వివరిస్తానని, వాస్తవాలు చెబుతానని ఉపేందర్‌రెడ్డి చెప్పారు. అర్హత లేదు కాబట్టే జాయింటన వెంచర్‌కు వెళ్లారని, రాజకీయం చేయడం తగదని సూచించారు. టెండర్లకు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏం సంబంధమని ప్రశ్నించారు. సీవీసీకి ఫిర్యాదు చేసుకోవచ్చని తెలిపారు. రాజకీయాల్లో ఎన్నో మాట్లాడుతుంటారని, మంత్రి పొంగు లేటిపై కూడా ఎన్నో ఆరోపణలు వచ్చాయని, అయినా తాను ఏమీ మాట్లలేదని తెలిపారు. వ్యాపారాలు ఎవరైనా చేసు కోవచ్చని, రాజకీ యాలతో సంబంధం లేదని అన్నారు. తాను బిఆర్ఎస్‌లోనే కొనసాగుతానని ఉపేందర్‌రెడ్డి తెలి పారు. జాయింట్ వెంచర్‌లో తక్కువ కోట్ చేసిన వారికి వచ్చిందని సృజన్‌రెడ్డి తండ్రి మనోహర్‌రెడ్డి తెలిపారు. పదేళ్లు మున్సిపల్ మంత్రిగా ఉండి ఇందులో తప్పు జరిగిందని చెప్పడం సరికాదన్నారు. టెండర్ ద్వారా తీసుకున్న దానికి ఏదో ఆపాదించడం సబబు కాదని అన్నారు. అవసరమైతే సృజన్‌రెడ్డి కూడా అన్ని వివరాలు


**సియస్ఐఆర్-జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ**
మీ అందరినీ
సియస్ఐఆర్ - ఎన్ జి ఆర్ ఐ ఓపెన్ డే
సందర్భంగా సాదరంగా ఆహ్వానిస్తోంది.
26 సెప్టెంబర్ 2024
ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు
(ప్రవేశం మధ్యాహ్నం 2.30 గంటలకు ముగుస్తుంది)
వివరాలకు సంప్రదించండి:
ఇన్ఫర్మేషన్ డివిజన్
040-27012796/27012364
సియస్ఐఆర్ - జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ
(వైజ్ఞానిక మరియు పారిశ్రామిక పరిశోధనా మండలి)
ఉప్పల్ రోడ్, హైదరాబాద్ - 500 007
ఈ క్రింది వాటిపై మమ్మల్ని అనుసరించండి
www.ngri.res.in facebook.com/csirngrihyd twitter.com/csirngri youtube.com/@csir-ngri/featured
అధిక వివరాల కోసం ఈ-మెయిల్: information@ngri.res.in పై మిమ్మల్ని సంప్రదించండి

# ములుగు మున్సిపాలిటీ బిల్లును ఆమోదించండి



## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు మంత్రి సీతక్క విజ్ఞప్తి

### గవర్నర్‌తో భేటీ, జైనూర్ పరిస్థితులను వివరించిన మంత్రి

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మారుస్తూ అసెంబ్లీలో పాస్ చేసిన బిల్లును ఆమోదించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రి సీతక్క కోరారు. మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జ పటేల్‌తో కలిసి రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో సమావేశం అయ్యారు. ములుగు మున్సిగలిటీ అంశంతో పాటు ఆదిలాబాద్ జిల్లాలోని జైనూర్ ఘర్షణ వివరాలను గవర్నర్‌కు మంత్రి వివరించారు. ములుగు మున్సిపాలిటీగా మారుస్తూ 2022లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్‌పాస్ చేసిందన్నారు. అయితే సాంకేతిక సమస్యలతో ఇప్పటి వరకు ములుగు మున్సిపాలిటీకి నోచుకోలేదన్నారు. జిహెచ్ఎంసి చట్ట సవరణ బిల్లులోనే ములుగు మున్సిపాలిటీ అంశాన్ని చేర్చారన్నారు. జిహెచ్ఎంసిలో కో ఆప్షన్ సభ్యుల సంఖ్యలను ఐదు నుంచి తొమ్మిదికి పెంచుతూ, మైనార్టీల కో ఆప్షన్ సభ్యుల సంఖ్యను రెండు నుంచి ఐదుకు పెంచుతూ చట్టసవరణ చేశారన్నారు. అదే బిల్లులో ములుగు మున్సిపాలిటీ అంశం ఉండడంతో బిల్లుకు అప్పటి గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ ఆమోదం తెలుపలేదన్నారు.

ఆ తరువాత రాష్ట్రపతి కార్యాలయానికి పంపారని, అప్పటి నుంచి పెండింగ్‌లో ఉందని, దీంతో ఆ బిల్లును ఆమోదించేలా చొరవ చూపాలన్నారు. దీంతో పాటు ఆదిలాబాద్‌లో ఈ మధ్య జరిగిన ఘర్షణ విషయాలను, ప్రస్తుత అక్కడ నెలకొన్న పరిస్థితులను, ఆదివాసులు, మైనార్టీ వర్గాల మధ్య సఖ్యత కుదుర్చేలా ప్రభుత్వం వైపు నుంచి జరుగుతున్న ప్రయత్నాలను గవర్నర్‌కు మంత్రి సీతక్క వివరించారు. గిరిజన ప్రాంతాల ప్రత్యేక పాలన అధికారిగా ఆదిలాబాద్‌లో పర్యటించాలని గవర్నర్‌ను సీతక్క కోరగా, గవర్నర్ సానుకూలంగా స్పందించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు మున్సిపాలిటీ బిల్లుతో పాటు పెండింగ్‌లో ఉన్న ఇతర బిల్లులకు ఆమోదం తెలుపాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. ములుగులోని ఓ గ్రామాన్ని గవర్నర్ దత్తత తీసుకునే ఆలోచనలతో ఉన్నట్లు తెలిపారు. గ్రామాల జాబితాను గవర్నర్‌కు పంపించినట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు గవర్నర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అయితే ములుగు మున్సిపాలిటీ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండడంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తుంది. పెండింగ్ బిల్లును రికాల్ చేసి ములుగును మున్సిపాలిటీగా మారుస్తూ కొత్త బిల్లును వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టేలా కసరత్తు చేస్తోందని తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న వి.హనుమంతరావు

## శ్రీవారి లడ్డూ ప్రసాదంపై సిబిఐచే విచారణ జరిపించాలి: విహెచ్ డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా నిత్యం కోట్లాది మంది భక్తులు పూజించే తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంపై వస్తున్న ఆరోపణలపై తక్షణమే సిబిఐచే విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. లడ్డూ ప్రసాదంపై సిబిఐచే విచారణ జరిపిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని చెప్పారు. హిమాయత్‌నగర్‌లోని టిటిడి శ్రీవారి దేవాలయంలో మంగళవారం లడ్డూ ప్రసాదంపై ఆయన దీక్షకు పూనుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో లడ్డూ ప్రసాదంపై జరుగుతున్న ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి ప్రసాదానికి ఒక పవిత్రత ఉంటుందని, అలాంటి పవిత్రమైన లడ్డూ ప్రసాదంలో కొవ్వును కలపడం దారుణమని, కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది శ్రీవారికి భక్తులుగా ఉన్నారని, నిత్యం కొలుస్తారని చెప్పారు. గతంలో వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఒట్టు వేస్తూ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. తాను చేస్తున్న దీక్షతోనైనా కేంద్ర ప్రభుత్వంలో చలనం రావాలని, ఈ సమస్యను త్వరితగతిన పరిష్కారించాలని, లేకపోతే భక్తుల్లో గందరగోళ పరిస్థితి ఏర్పడుతుందన్నారు. భగవంతుడి విషయంలో అవినీతి, అక్రమాలకు పాల్పడటం దౌర్భగ్య మన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, శంభుని శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎంబిబిఎస్ కన్వీనర్ కోటా ప్రొవిజనల్ మెరిట్ లిస్టు

### కాళోజి హెల్త్ వర్సిటీ వైస్-చాన్సలర్ కరుణాకర్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త : ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల ప్రొవిజనల్ లిస్టును బుధవారం విడుదల చేయనున్నట్లు కాళోజీ హెల్త్ వర్సిటీ వైస్‌చాన్సలర్ డా.కరుణాకర్ రెడ్డి తెలిపారు. గురువారం తుది మెరిట్ లిస్టును విడుదల చేస్తామనీ, అదేరోజు వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. కన్వీనర్ కోటా కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వెబ్ ఆప్షన్ల నమోదుకు సిద్ధంగా ఉండాలన్నారు. గత సంవత్సరానికి సంబంధించిన కాలేజీల వారి సీట్ల అలాట్‌మెంట్ వివరాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి తెలిపారు.



తెలంగాణభవన్‌లో మాట్లాడుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

## శేరిలింగంపల్లిలో త్వరలో ఉపఎన్నికలు

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ముఖ్యనేతలతో మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సమావేశానికి మాజీమంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కూకట్‌పల్లి, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, గోపినాథ్, భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి, శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ముఖ్యనాయకులు హాజరుకాగా మాజీ మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ శ్రేణులు అధైర్యపడాల్సిన అవసరంలేదని, త్వరలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉపఎన్నికల రావడం తథ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమ యిందని, రైతులకు 2 లక్షల రుణాల మాఫీ, రైతు భరోసా, వృద్ధులకు 4వేల ఫించను ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్లు పడగొడుతున్నారని, బడా బాబుల ఇళ్లకు నోటీసులు మాత్రమే ఇచ్చి కూల్చేందుకు ఎందుకు పోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హయాంలో 60వేల డబుల్ బెడ్ ఇళ్లు ఇచ్చామని, మిగతా 40 వేల డబుల్‌బెడ్ ఇళ్లను హైడ్రాలో ఇళ్లు కోల్పోయిన నిరుపేదలకు పంపిణీ చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

## సిపిఎస్‌ను రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలి

### టిపిపిసి చీఫ్‌కి సిపిఎస్ అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్(ఓపీఎస్)ను అమలు చేయాలని సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేసింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్‌ని సీపీఎస్‌ఈయూ నేతలు మంగళవారం కలిసి సీపీఎస్‌ను రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్నితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్‌తోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు మ్యాన పవన్, గడ్డం వెంకటేష్, బాలస్వామి, చంద్రకాంత్, కృష్ణారావు తదితరులు కలిశారు. సీపీఎస్ రద్దు కొరకు ప్రభుత్వ ఏర్పాటులో సీపీఎస్ ఉద్యోగుల మద్ధతును సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్నితప్రజ్ఞ గుర్తు చేశారు.



నర్సాపూర్‌లోని ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఆంజనేయులుగౌడ్, ఆవుల రాజిరెడ్డి తదితరులు

## కాంగ్రెస్ గేట్లు ఎత్తేస్తే బిఆర్ఎస్ పార్టీ ఖాళీ

### ఐదేళ్లలో పార్టీ అడ్రస్ గల్లంతు

### గోమారంలో జరిగిన చిన్న ఇష్యూకు రాద్ధాంతం చేసిన హరీశ్‌రావు

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

**నర్సాపూర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని శివ్వంపేట మండలం గోమారంలో జరిగిన గణేశ్ నిమజ్జనోత్సవ కార్యక్రమంలో జరిగిన చిన్న విషయాన్ని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పెద్ద రాజకీయం చేస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లోని ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులను గూండాలని అనడం సబబు కాదన్నారు. నిన్నటి దాక మీ పార్టీలో ఉన్నవారే కాంగ్రెస్ పార్టీలో చేరగానే గూండాలయ్యారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గేట్లు ఎత్తివేస్తే బిఆర్ఎస్ పార్టీలో ఏ ఒక్కరూ మిగలరని, నలుగురే దిక్కవుతారని బిఆర్ఎస్ పార్టీ అడ్రస్సే గల్లంతవుతుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి హుందాగా తన పాలన కొనసాగిస్తుంటే ఆయనపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని అన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు 50 యూట్యూబ్ చానెళ్లను నిర్వహిస్తున్నారని దీంతో తమ ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, నర్సిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలి

### టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ సంస్థ గతంగా బలపడేందుకు కృషిచేస్తూనే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చూపేందుకు కార్యకర్తలు తీవ్రంగా కృషిచేయాలని టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం టిపిసిసి అధ్యక్షుడిగా నూత నంగా బాధ్యతలు తీసుకున్న ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కార్యకర్తలు హైదరాబాద్‌కు వచ్చి ఆయనకు మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్‌కు పూర్వవైభం తీసుకొని వచ్చేందుకు మీతోపాటు నేను కూడా క్షేత్రస్థాయిలో పనిచేస్తానని కార్యకర్తలకు ఉద్బోదించారు. ఆదిలాబాద్ జిల్లా ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోట అని మహేష్ గుర్తుచేసుకున్నారు.

కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు కలిసిమెలసి పనిచేస్తే వేరే పార్టీకి అక్కడ చోటు ఉండదని ఆయన అన్నారు. విద్యార్థి దశనుంచి ఉద్యమాల బాటపట్టిన వెడ్మబొజ్జ ఎమ్మెల్యేగా గెలుపొందడానికి కార్యకర్తల టీం వర్క్ ప్రధాన కాం´ణమని ఆయన అన్నారు. కార్యకర్తల కష్టార్జితమే మా పదవులని బిఎంకే గౌడ్ అన్నారు.

త్వరలోనే జిల్లా రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తా మని ఆయన తెలిపారు. కార్యకర్తలు నామినేటెడ్ పదవుల్లో ఉంటూ ప్రజల సమస్యలు తీర్చాలని కార్యకర్తలను పెంచుకొని రాజకీయనాయకుడిగా ఎద గాలని ఆయన సూచించారు. పార్టీ విజయం కోసం కృషిచేసిన ప్రతి కార్య కర్తకు హైకమాండ్ నుంచి గుర్తింపు వస్తుందని ఆయన తెలిపారు. నామినెటెడ్ పోస్టులు కష్టపడిన కార్యకర్తకు లభిస్తాయని తెలిపారు.

## 30న బిజెపి ఇందిరాపార్కు వద్ద దీక్ష

### రైతు హామీల సాధన పేరుతో 24గంటల దీక్ష

### హామీలు నెరవేర్చే వరకు

### అన్నదాతలకు అండగా బిజెపి పోరాటం

### బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** అన్నదాతలకు కాంగ్రెస్ పాలకులు మోసం చేస్తున్నారని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలకు చట్టబద్దత కల్పిస్తామని ఇచ్చిన హామిలు నెరవేర్చలేదన్నారు. ఏ ఊరికిపోతే అక్కడ దేవుళ్ల మీద ఒట్లు వేసి రైతులకు రుణమాఫీ చేస్తామని మోసం చేశారన్నారు. రైతు రుణమాఫీ కోసం రూ.40వేల కోట్లు అవసరం అవుతాయని నిపుణులు చెప్పారు, మీరు కేబినెట్‌లో రూ.30వేల కోట్లకు ఆమోదం తెలిపారు. రైతుల కోసం మీరు ఖర్చు చేసి కేవలం రూ.17వేల కోట్లు మాత్రమే అన్నారు. మీరు రుణమాఫీ అయిందని చెపుతుంటే మీ మంత్రులు కాలేదని అంటున్నారు. రైతు భరోసాకు రూ.10వేలు కాదు రూ.15వేలు ఇస్తామన్నారు. రైతు భరోసాపై ఇప్పటికీ ఊసేలేదన్నారు. మళ్లీ రైతు భరోసా ఎగ్గట్టే ప్రయత్నం చేస్తున్నారా ? అంటూ ప్రశ్నించారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని ఇప్పుడు మోసం చేస్తున్నారన్నారన్నారు. మీ మంత్రి తుమ్మల యజమానులతో మాట్లాడుకోవాలని అంటున్నారన్నారు. రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తామని అన్నారు. అదీ ఊసేలేదన్నారు. వడ్లకు బోనస్ అని మేనిఫెస్టోలో పెట్టారు, ఇప్పుడు సన్నవడ్లకే బోనస్ అంటున్నారు. కాంగ్రెస్ సర్కారు చెబుతున్న బోనస్ మాటలంతా బోగస్ మాటలే అన్నారు. సన్న వడ్లు మంత్రి ఉత్తమ్ ప్రాంతాలు, హుజుర్‌నగర్, కోదాడ లాంటి ప్రాంతంలో పండుతాయి కావోచ్చు, తెలంగాణ అంతటా సన్న వడ్లు పండిచరు, ఇక్కడ పండించేది దొడ్డు వడ్లే అన్నారు. ఈనెల 30వ తేది నుంచి అక్టోబరు 1వ తేది వరకు ఇందిరాపార్కు వద్ద దీక్ష చేస్తామని, ఈ దీక్షలో బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపిలు అందరూ పాల్గొంటారన్నారు.

## ప్రధాని మోడీపై రాహుల్‌వి అర్ధరహిత వ్యాఖ్యలు

### నిత్యకృత్యమైన నిరాధార విమర్శలు

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** కశ్మీర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి రాహుల్‌గాంధీ అర్ధరహిత వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కశ్మీర్ ఎన్నికల ప్రచారం మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడిలో ఆత్మవిశ్వాసం తగ్గిందని, తమ కారణంగానే తగ్గిందని చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. మోడిపై 140 కోట్ల మంది ప్రజలు విశ్వాసంతో ఉన్నారన్నారు. కానీ ప్రజాస్వామ్య దేవాలయమైన పార్లమెంటు, స్పీకర్ వ్యవస్థను అగౌరపరుస్తూ, సుప్రింకోర్టు, ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగ బద్ద సంస్థలను అగౌరపరచడం, ఇండియన్ ఆర్మీ లాంటి సున్నితమైన వ్యవస్థలపై ప్రశ్నలను లేవనెత్తడం, దేశ వ్యతిరేక శక్తులతో దోస్తీ చేయడం, ఓట్ల కోసం కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించడం, దేశ ప్రధానిపై ప్రభుత్వంపై అర్ధరహిత విమర్శలు చేయడం రాహుల్‌గాంధీకి నిత్యకృత్యం అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గత మూడు ఎన్నికల్లో సాధించిన సీట్లను కలుపుకున్నా, బిజెపి గెలిచిన సీట్ల కంటే తక్కువే అన్నారు. 2024 ఎన్నికల్లో వారి కూటమి మొత్తం గెలిచిన సీట్ల కంటే బిజెపియే ఎక్కువ సీట్లు గెలిచిందన్నారు. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న పార్టీ వరుసగా మూడు సార్లు డబుల్ డిజిట్‌కే పరిమితం అయిందన్నారు. విదేశీ గడ్డపై భారతదేశ గౌరవ, మార్యాదలకు అవమానం కలిగించే వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ వాళ్లే నమ్మడం లేదన్నారు. దేశ విదేశాల్లో భారతదేశ గౌరవాన్ని పెంచుతూ దేశాభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తూ నీతి, నిజాయితీలతో పరిపాలన కొనసాగిస్తూ, నిస్వార్థంగా పనిచేస్తున్న మోడి మీద విమర్శలు చేసే నైతిక హక్కు రాహుల్‌గాంధీకి లేదన్నారు.

## వర్సిటీ సమస్యలు, అభివృద్ధిపై విద్యాకమిషన్ చైర్మన్ సమీక్ష

### నియామకాలపై వివరాల సేకరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్‌గా నియమితులైన విశ్రాంత ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీ ఉస్మానియా యూనివర్సిటీ అధికారులతో మంగళవారం సమావేశమయ్యారు. యూని వర్సిటీలో నెలకొన్న సమస్యలు, విద్యారంగ సవాళ్లు, పరిష్కారాలు, యూని వర్సిటీ అభివృద్ధికి తీసుకోవల్సిన చర్యలపై యూనివర్సిటీ అధికారులతో సుదీర్ఘంగా 4గంటలపాటు చర్చించారు.

సమావేశంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనిరాయణతోపాటు క్యాంపస్, అనుబంధ కాలేజీల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు. యూనివర్సిటీలో మౌలిక వసతులు, ఆర్థిక వనరులు, అడ్మిషన్లు, మెస్ బకాయిలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, పరిశోధన నిధుల కొరత, బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలు, నియామకాలపై అధికారులతో చర్చించారు. యూనివర్సిటీలో ప్రస్తుతం కొనసాగుతున్న పరిశోధనలు, అడకమిక్‌పై చైర్మన్ వివరాలను తెలుసుకున్నారు.

పరిమితమైన వనరులతో అద్భుతాలు సృష్టించేలా ఆలోచనలు ఉండాలని, విద్యార్థులు యువతలో నైపుణ్యాల ద్వారానే ఇది సాధ్యమన్నారు. నిబద్ధతతో వృత్తి ధర్మాన్ని పాటించేలా ఉద్యోగుల ఆలోచనా విధానంలోనూ మార్పు రావాలని సూచించారు. విద్యారంగంలో ప్రభుత్వం ఖర్చు పెడుతున్న మొత్తంలో మూడో వంతు కూడా ప్రైవేటు సంస్థల్లో జరగకపోయినప్పటికీ.. ప్రభుత్వ విద్యా వ్యవస్థ కుంటుపడిందన్నారు. యూనివరిసటీలో ఉన్న వివిధ సంఘాల నేతలు తమ సమస్యలను పరిష్కరించేలా చూడాలని విజ్ఞప్తులు విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీకి సమర్పించగా.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని చెప్పారని సంఘాల నాయకులు తెలిపారు.

## ఓఆర్ఆర్‌పై కారు ప్రమాదం.. ఇద్దరు దుర్మరణం

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఔటర్‌రింగ్‌రోడ్డుపై ముందుగా వెళ్తున్న లారీని ఎర్టిగా కారు ఢీకొట్టగా ఇద్దరు దుర్మరణం చెందగా మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా ఎడ్లపాడు మండలం ఉన్నవగ్రామంకు చెందిన ఇడ్లుపాలటి సురేశ్ ఈనెల 22న తన గ్రామానికి చెందిన సమినేని రాఘవరావు, కకుమాను అమ్మయ్య, ముక్త రమేశ్‌లతో కలిసి తన ఎర్టీగా కారు (ఎపీ16డిజి-2178)లో నిజామాబాద్ జిల్లా వర్ని మండలం పైడియాల్ గ్రామంలో భూమికి సంబంధించిన ఆన్‌లైన్ పనిమీద అక్కడి ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లారు. పైడియాల్‌లో పని ముగించుకొని ఈనెల 23న సాయంత్రం 7:30 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి హైదరాబాద్ నెహ్రూ ఓఆర్ఆర్‌పై వస్తుండగా అర్ధరాత్రి దాటగా 2:25 గంటలకు ఘట్‌కేసర్ సమీపంలోని ఓఆర్ఆర్ పిల్లర్ 951, 952 మధ్య వద్దకు రాగానే డ్రైవర్ నిద్ర మత్తులో కారును లారీ (ఎపీ39విబి-4329) వెనుకనుంచి ఢీకొట్టారు.




ఓఆర్ఆర్‌పై కారు ప్రమాద దృశ్యం

ఈప్రమాదంలో కారు నడుపుతున్న ఇడ్లుపాలటి సురేశ్, పక్కన కూర్చున్న సమినేని రాఘవరావులు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందారు. మృతదేహాలు కారులోంచి బయట పడ్డాయి. మధ్య సీట్లలో కూర్చున కాకుమాను అమ్మయ్య, ముక్త రమేశ్‌లకు గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న ఓఆర్ఆర్ పట్రోల్ సిబ్బంది, ఘట్‌కేసర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పరిశీలించి వివరాలు సేకరించి పోస్టుమార్టమ్‌కు గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో గాయపడిన అమ్మయ్య, రమేశ్‌లను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సురేశ్ తండ్రి 40 యేళ్ల క్రితం వర్ని మండలం పైడియాల్‌లో భూమి కొనుగోలు చేయగా భూమికి సంబంధించన పని చేయించ డానికి కారులో వచ్చి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈమేరకు మృతుడు సురేశ్ తమ్ముడు ఇడ్లుపాలటి రవీంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపారు.

## ప్రజాస్వామిక విలువలకు కట్టుబడి పనిచేయాలి

### ప్రభుత్వంలో బెదరింపులు, ట్యాంపింగ్‌లు లేవు: ప్రొఫెసర్ కోదండరామ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉద్యమకారులు ప్రజాస్వామిక విలువలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాసనమండలి సభ్యుడు, తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ పిలుపునిచ్చారు. ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని చూస్తున్నానని, మీ సమస్యల పరిష్కారానికి తనవవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ తెలంగాణ ఎంప్లాయిస్, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్, పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరామ్‌ను ఉద్యోగ సంఘాల నేతలు సత్కరించారు. అనంతరం ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ ఉద్యోగుల డీఏలు, పిఆర్‌సీలు, పెండింగ్ బిల్లులు తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ప్రజాస్వామిక వాతావరణాన్ని తీసుకు వచ్చిందని, ఎలాంటి బెదరింపులు, టాంపరింగ్‌లు కూడా లేవ న్నారు. ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఉన్న బిల్లు లను పూర్తిగా చెల్లించాలని, ట్రజరీ ద్వారా వేతనాలు చెల్లించడంతో పాటు పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ద రించాలని డిమాండ్ చేశారు.





ప్రసంగిస్తున్న శాసనమండలి సభ్యుడు, తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్



ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య.

## ప్రజావాణికి అందిన 360 దరఖాస్తులు

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 360 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ సమస్యలకు సంబంధించి 138 దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 38, పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 36, ఎస్సీ సంక్షేమ శాఖకు సంబంధించి 26, మున్సిపల్ శాఖకు సంబంధించి 17, ఇతర శాఖలకు సంబంధించి 105 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.జి. చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య పాల్గొని దరఖాస్తుదారుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని దరఖాస్తులను స్వీకరించారు.

## ఆంధ్ర ఒడిశా సరిహద్దు నుంచి తరలిస్తున్న 319 కిలోల గంజాయి పట్టివేత

### పదిమంది నిందితులు అరెస్టు

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు నుంచి పెద్ద మొత్తంలో హైదరాబాద్‌కు తరలిస్తున్న 319 కిలోల గంజాయిని తెలంగాణ ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. రూ.కోటి విలువ చేసే గంజాయితో పది మంది నిందితులను అరెస్టు చేశారు. రెండు కార్లు, మూడు బైకులు, తొమ్మిది సెల్ ఫోన్లను సీజ్ చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల అపర్ణ కుమారుడు నేరెళ్ల అఖిల్ ఆంధ్రా ఒరిస్సా సరిహద్దు నుంచి కారులో గంజాయిని తరలిస్తూ కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులకు పట్టుబడ్డారు. నేరెళ్ల భర్త సదయ్య సైతం గంజాయి వ్యాపారం చేస్తూ పలుమార్లు పోలీసులకు చిక్కి జైలుపాలయ్యాడు. ఈ క్రమంలో సదయ్యకు మిత్రుడైన నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన మహ్మద్ మునావర్ అలీ అనే అతడు కూడా చేతులు కలిపాడు. మునావర్ అలీ నేరెళ్ల అపర్ణ భర్త ఇద్దరు కలిసి గతంలో గంజాయి వ్యాపారం చేయగా, విజయవాడ పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో నేరెళ్ల అపర్ణ, ఆమె కొడుకు నేరెళ్ల అఖిల్ ఇద్దరు మునావర్ అలీతో కలిసి గంజాయిని తరలిస్తూ ఉండగా, ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పక్కా సమాచారంతో దాడి నిర్వహించి నిందితులను అరెస్టు చేశారు. కాగా, గంజాయిని పట్టుకున్న భద్రాచలం సీఐలు రహీమ్ ఉన్నీసా, ఎస్.రమేశ్, ఎస్సైలు కె.గౌతం, అల్లూరి సీతారామరాజులను ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి అభినందించారు.

# ఆదిలాబాద్ ఏజెన్సీ ప్రాంత ముస్లింలతో ప్రభుత్వం చర్చలు

ఆదివాసీ చట్టాలను గౌరవించాలి

మతశక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మత్తపెద్దలకు విజ్ఞప్తి

ప్రత్యేక సమావేశం నిర్వహించిన మంత్రి సీతక్క,పాల్గొన్న షబ్బీర్‌అలీ, వెడ్మా బొజ్జు

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త** :ఆదిలాబాద్‌లో జరిగిన జైనూరు ఘటన నేపథ్యంలో స్థానిక ఆదివాసి, మైనార్టీ వర్గాల మధ్య సయోధ్య కుదుర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం వరుస భేటీలు నిర్వహిస్తుంది. రెండు రోజుల క్రితం ఉట్నూర్‌లో ఆదివాసి సంఘాలతో ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జ పటేల్ చర్చలు జరపగా, తాజాగా మైనార్టీ వర్గానికి చెందిన పెద్దలతో మంగళవారం సచివాలయంతో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జ పటేల్, ఎమ్మెల్సీ దండె విఠల్, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారిలు సమావేశం అయ్యారు సమస్య మూలలతో పాటు పరిష్కార మార్గాలను సూచించాలని కోరగా, మైనార్టీ పెద్దలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వ్యక్తిగత విభేదాలకు మతం రంగు పూస్తూ మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు కొన్ని రాజకీయ పక్షాలు ప్రయత్నిస్తున్నాయని, ఆ శక్తులను కట్టడి చేసేలా బందోబస్తు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞపిన తచేశారు. ఎంతో కాలంగా సఖ్యతతో నివసించే రెండు వర్గాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే మూకలపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. మూడు గంటల పాటు సాగిన సమావేశంలో మైనార్టీ పెద్దలు వ్యక్తపరిచిన అభిప్రాయాలను సావధానంగా విన్నారు. అనంతరం ప్రభుత్వం తరుపున మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ మత రాజకీయాల పట్ల తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. నిజాంహాయం నుంచి ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో సఖ్యతగా మెలిగిన ఆదివాసీ, మైనార్టీ వర్గాల మధ్య విభేదాలు తలెత్తడం పట్ల మంత్రి సీతక్క విచారం వ్యక్తం చేశారు. సమస్య మూలాలను గుర్తించి పరిష్కరిస్తా మన్నారు. ఆదివాసీలకు ప్రత్యేక చట్టాలున్నందున వాటిని మైనార్టీలు గౌరవించాలన్నారు.
కొంత మంది యువకులు చేస్తున్న చేష్టలను చూపి మైనార్టీల పట్ల వ్యతిరేక భావనను కలిగించేందుకు కొన్ని దుష్టశక్తులు ప్రయత్ని స్తున్నాయన్నారు. అందుకే మైనార్టీ యువతకు అవగాహన కల్పించాలన్నారు. ఆదివాసీ చట్టాలను, మహిళలను గౌరవించేలా ప్రార్థన మందిరాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అయితే ఏజెన్సీ ఏరియాల్లో, వెనుకబడిన ప్రాంతాల్లో పదేండ్లుగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేనందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.
నిరుద్యోగ సమస్యను ఆసరాగా యువతను తమ స్వార్థ రాజకీయాలకు కొన్ని శక్తులు వాడుకుంటున్నాయని, వాటి పట్ల తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే శాంతియుతంగా నిరసన తెలపాలని, చట్టాన్ని తమ చేతుల్లోకి ఎవరూ తీసుకున్న ప్రభుత్వం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వర్గాలు, కులాల మధ్య గొడవలు జరిగితే అభివృద్ధి కుంటుపడు తుందన్నారు. అందుకే అన్ని వర్గాల ప్రజలు సఖ్యతతో మెగాలన్నారు.
రెండు వర్గాల మధ్య నెలకొన్న అపనమ్మకాన్ని పొగెట్టేలా ఇరు పక్షాల పెద్దతలతో త్వరంలో ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. త్వరంలో సిఎం ఇరుపక్షాల నేతలతో సమావేశం పరుస్తామన్నారు.
ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జ పటేల్ మాట్లాడుతూ ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఆదివాసి ఏరియాలో అభివృద్ధిలతో, శాంతిని నెలకొల్పడంతో మైనార్టీ సోదరులు సహకరించాలని కోరారు.



## మూడు రాష్ట్ర రోడ్లను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయండి

కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలిసిన అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 24:** వికారాబాద్ నియోజకవర్గంలోని అత్యంత ముఖ్యమైన మూడు రాష్ట్ర రోడ్లను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని కేంద్ర రోడ్డు రవాణా,జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో 7 రోడ్లకు సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్స్ స్కీమ్ పరిధిలో నిధులను మంజూరు చేసి విడుదల చేయాలని ఆయన కోరారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, అసెంబ్లీ కార్యదర్శి డా.వి.నరసింహాచార్యులు, స్పీకర్ ఓఎస్‌డి పి.వెంకటేశం, కాంగ్రెస్ నేత మాణిక్‌రెడ్డి తదితరులు స్పీకర్ వెంట ఉన్నారు.

**ఖర్గేని కలిసిన స్పీకర్**

రాజ్యసభలో ప్రతిపక్ష నేత,ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారంనాడు ఢిల్లీలోని ఆయన అధికార నివాసానికి వెళ్లి కలిశారు.

## ఆస్తులు అమ్ముకోకుండా తండ్రిని కొడుకు అడ్డుకోవద్దు: సుప్రీంకోర్టు

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** కుటుంబం రుణాన్ని చెల్లించడానికి చట్టపరమైన అవసరాల కోసం కుటుంబ పెద్దలు పూర్వికులు ఆస్తులు విక్రయిస్తే కొడుకులు కుటుంబసభ్యులు అడ్డ చెప్పరాదని కోర్టులో సవాల్ చేయరాదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. వారసత్వంగా వచ్చిన ఆస్తిని తండ్రి విక్రయించవద్దని 1964లో తండ్రిపై ఓ కొడుకు పెట్టిన కేసులో మంగళవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అనైతిక చర్యల్లోకి ఇది వస్తుందని వెల్లండించింది.

## యూట్యూబర్ హర్షసాయిపై కేసు నమోదు

పెళ్లి చేసుకుంటానని మోసం.. యువతి ఫిర్యాదు

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** ప్రముఖ యూట్యూబర్ హర్షసాయి పెళ్లి చేసుకుంటానని నమ్మించి, నన్ను మోసం చేశాడని, నా వద్ద నుంచి రూ.2కోట్లు తీసుకున్నాడని ఓ యువతి (బిగ్‌బాస్ ఫేమ్) నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మంగళవారం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో సదరు యువతి ఓ లాయర్‌ను వెంటబెట్టుకొని పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసింది. తన ఫిర్యాదులో యూట్యూబర్ హర్షసాయి, నేను కొంత కాలంగా ప్రేమించుకుంటున్నామని, పెళ్లి చేసుకోవాలనుకున్నామని, ఇప్పుడు అతడు నన్ను పట్టించుకోకుండా ముఖం చాటేస్తున్నాడని, మోసం చేశాడని తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరింది. తను మెఘా అనే సినిమా తీశాడని, దాని ఖర్చుల కోసం కట్నం కింద రూ.2కోట్లు నా వద్ద తీసుకున్నాడని పేర్కొంది. హర్షసాయితో పాటు ఆయన తండ్రిపై కూడా యువతి కేసు పెట్టింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. కష్టాల్లో ఉన్న పేదలకు సహాయం చేస్తూ హర్షసాయి యూటూబర్‌గా ఫేమస్ అయ్యాడు. ఇతడికి 12.మిలియన్ల సబ్‌స్క్రైబర్లు ఉండడం పరిశీలిస్తే ఎంత ఫేమస్‌గా ఉన్నాడో అర్థం అవుతుంది. గతంలో కూడా హర్షసాయి మోసగాడని, బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోషన్ చేస్తూ సంపాదిస్తున్నాడని పలువురు ఆరోపణలు చేశారు. ఈ కేసు నమోదుతో సాయి చేతిలో మోసపోయిన బాధితులు మరికొంత మంది పోలీసు స్టేషన్‌కు వచ్చి కేసు పెట్టే అవకాశలు కనిపిస్తున్నాయి.

## 'సిట్' చీఫ్‌గా ఐజి సర్వశ్రేష్ఠ

తిరుమల లడ్డూ కల్తీ వివాదం



**విజయవాడ, సెప్టెంబరు 24, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిపై విచారణకు సిట్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సిట్ చీఫ్‌గా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని ప్రభుత్వ నియమించింది.ఈ సిట్‌లో విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్‌జెట్టి,కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో పాటు మరి కొందరు డీఎస్పీలు, సీఐలు,ఎస్‌ఐలు ఉండవన్నారు.

## ఇక పంటలకు కచ్చిత లెక్కలు

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా పంటల వివరాలను ఖచ్చిత్వ లెక్కలు తేల్చనున్నారు. డిజిటల్ క్రాప్ సర్వేతో పక్కాగా పంటల వారీగా వివరాలను నమోదు చేయనున్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతీ సర్వే నంబరు, సబ్ సర్వే నెంబరులో ఫొటో తీసి డీసీఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. దీంతో ఖచ్చితమైన పంటల గాసు నమోదు అవుతుంది. ఈ సర్వే ఫలితంగా వ్యవసాయానికి సంబంధించిన వివిధ పథకాలను పగడ్బందీగా అమలు చేసేందుకు అవకాశం కలుగుతుంది. కాగా ప్రతీ సీజనులోనూ రైతులు పండిస్తున్న పంటల వివరాలను వ్యవసాయ శాఖ నమోదు చేస్తోంది. కొందరు వ్యవసాయ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించకుండా ఎక్కడో ఒక చోట అందరి వివరాలను సేకరించి వాటినే నమోదు చేసుకుంటున్నారు. ఫలితంగా పంటల సాగు వివరాలు పొంతన లేకుండా పోతున్నాయి. పంటల సాగు నమోదు చేసిన స్థాయిలో దిగుబడి ఉండటం లేదు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్న వివరాలకు, రాష్ట్ర వ్యవసాయ శాఖ వద్ద ఉన్న సమాచారానికి మధ్య తీవ్ర వ్యత్యాసం ఉంటోంది. ఈ విధంగా పంటల వివరాల్లో ఖచ్చితత్వంల లేకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ రైతు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అనర్హులకు సైతం అందుతోంది. ఈ నేపథ్యంలో పక్కాగా పంటల వివరాలను సేకరించేందుకు చర్యలు చేపట్టింది.

## విజయ పాల బకాయిలు రూ.50 కోట్లు విడుదల

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** విజయ డెయిరీకి చెందిన పాడి రైతుల పాల బిల్లుల బకాయిలను చెల్లించాలని రైతులు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు విజయ డెయిరీ పాల బకాయిలను చెల్లించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా విజయ డెయిరీకి చెందిన పాడి రైతుల పాల బిల్లుల బకాయిలను తక్షణం చెల్లించేందుకు వీలుగా మంగళవారం 50 కోట్ల రూపాయలను విడుదల చేసింది. బిల్లుల జాప్యంలో జరిగిన ఇబ్బందిని గుర్తించి వెంటనే బకాయిలను విడుదల చేశామని విజయ డెయిరీ ఎండి ఒక ప్రకనటలో వెల్లడించారు. పాడి రైతులు తమకు సహకరించాలని కోరారు. మిగిలిన పాల బిల్లుల బకాయిలను వీలైనంత త్వరగా చెల్లిస్తామని తెలిపారు.

## హిందువుల మనోభావాలను దెబ్బతీశారు

ఎపి మంత్రి సత్యకుమార్‌యాదవ్

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వ్యవహారంలో నీతిమాలిన చర్యలును సహించమని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన తప్పులు చేసినవారు ఎవరు అయినా సరే వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వైఎస్‌జగన్ మొదటి నుండి తిరుపతి పుణ్యక్షేత్రం పవిత్రతను దెబ్బ తీస్తువచ్చారని ఆరోపించారు. ఒక్క తిరుపతినే కాదు. హిందూ సంప్రదాయంపైన కూడా జగన్ దాడులు చేశాడని మండిపడ్డారు. తిరుపతి లడ్డూలో కలిపే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ఎన్డీబిబి సంస్థ కూడా చెప్పిందని గుర్తు చేశారు. ఇక, న్యాయవాది పొన్నవోలు పంది కొవ్వుని బంగారంతో పోల్చటం దేవుడిని అపహాస్యం చేసినట్లే అని మండిపడ్డారు.

## మూడక్షరాల కార్టూన్ గీతల్లో ముప్పై అర్థాలు

సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

సృజనాత్మకతకు హద్దు అంతరిక్షమే : ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్



ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌ను సత్కరిస్తున్న మంత్రి కృష్ణారావు, బుర్రా వెంకటేశం, మామిడి హరికృష్ణ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** కార్టూన్ అనే పదంలో మూడక్షరాలే .... కానీ ఆ కార్టూన్‌లో కనిపించే మూడు గీతల్లోనే ముప్పై అర్థాలు దాగి ఉంటాయని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, యువజన క్రీడాశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కార్టూన్లు ప్రతీఒక్కరినీ ఆలోచింప జేస్తాయని, కార్టూన్ అసామాన్యులనే కాదు, సామాన్యును కూడా ప్రభావితం చేయగల మహోన్నత కళ అని, అందుకే కార్టూన్లంటే అందరికీ ఇష్టమేనని జూపల్లి అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కాన్ఫడరేషన్ ఆఫ్ తెలుగు రీజియన్ మళయాళీ అసోసియేషన్స్, హైదరాబాద్ ఫోరమ్ ఫర్ పొలిటికల్ కార్టూనిస్ట్స్ అసోసియేషన్, కేరళ కార్టూన్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పేస్‌టూన్ కార్టూన్ ఎగ్జిబిషన్‌ను మంగళవారం సాయంత్రం ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇస్రో ఛైర్మన్ డా. ఎస్.సోమనాథ్‌లు ప్రత్యేక అతిథులు విద్యా, బిసి సంక్షేమశాఖల ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, బెంజమిన్, కేరళ కార్టూన్ అకాడమీ ఛైర్మన్ సుధీర్‌నాథ్, హైదరాబాద్ ఫోరమ్ ఫర్ పొలిటికల్ కార్టూనిస్ట్స్ అసోసియేషన్ ఛైర్మన్ శంకర్, కార్యదర్శి మృత్యుంజయ్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి స్పేస్‌టూన్ పేరిట కార్టూన్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రముఖ కార్టూనిస్టులు కె.శంకర్ పిళ్ళై, ఆర్.కె.లక్ష్మణ్, ఇ.పి.ఉన్నీ వంటి ఎందరో కార్టూనిస్టులు కార్టూన్ రంగాన్ని సుసంపన్నం చేశారని తెలిపారు. సమకాలీన రాజకీయాలపై ఆర్కే.లక్ష్మణ్ కార్టూన్లు కటువుగా ఉండేవన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం అన్నిరకాల కళాకారులతోపాటు కార్టూనిస్టులకు కూడా కేరాఫ్ అడ్రస్‌గా ఉందని, తెలంగాణ ప్రభుత్వం కార్టూనిస్టులను ఎంతో సగౌరవంగా ప్రోత్సహిస్తూ వస్తోందని విశదీకరించారు.
ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ డా. ఎస్.సోమనాథ్ మాట్లాడుతూ తాను యువకుడిగా ఉన్నప్పుడు కార్టూన్లు వేసేవాడినని, తనకు కార్టూనిస్టులన్నా, కార్టూన్‌లో ఉండే చమత్కారమన్నా ఎంతో ఇష్టమని అన్నారు. ప్రఖ్యాత కార్టూన్ సిరీస్ టిన్‌టిన్‌లో వేసిన స్పేస్‌షిప్ కార్టూన్ ఎంతో ఆశ్చర్యపరిచేదని, ఇప్పుడు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోకు అధినేత కావడం ఆనందంగా ఉందని తెలిపారు. భారతదేశం అతి తక్కువ కాలంలో, అతితక్కువ బడ్జెట్‌తో అద్భుత విజయాలు సాధిస్తుందని, కారణం మన సైంటిస్టులేనని, విక్రమ్ సారాబాయ్‌తో మొదలుపెట్టిన అంతరిక్ష ప్రస్థానం ఇప్పుడు చంద్రయాన్ 3 వరకు ఎంతో ప్రగతిని సాధించిందని వివరించారు.
సృజనాత్మకతకు అంతరిక్షమే హద్దని, కొత్తగా కార్టూన్ రంగాన్ని ఎంచుకునే వారికి సహకారం, ప్రోత్సాహం అందించి కొత్త కార్టూనిస్టులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత సీనియర్ కార్టూనిస్టులపై ఉందని సోమనాథ్ వ్యాఖ్యానించారు. స్పేస్‌థీమ్‌తో కార్టూన్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖను ఆయన ఎంతగానో అభినందించారు.
చివరిగా అంతరిక్ష పరిశోధనకు సంబంధించిన విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఇస్రో ఛైర్మన్ డా. ఎస్.సోమనాత్ సమాధానమిచ్చి సంతృప్తిపరిచారు. చివరిగా మంత్రి కృష్ణారావు ఇతర అతిథులతో కలిసి డా. ఎస్.సోమనాథ్‌ను ఘనంగా సత్కరించారు.

## కూల్చివేతల రావణకాష్టంలో మట్టి అంటనిది తిరుపతిరెడ్డికి మాత్రమే: మాజీ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 24:** ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతల రావణకాష్టంలో మట్టి కూడా అంటనిది బహుహా మీకు మాత్రమేనేమో అంటూ సిఎం రేవంత్‌రెడ్డి సోదరుడు అనుముల తిరుపతిరెడ్డిని ఉద్దేశించి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ట్వీట్ చేశారు. హైడ్రా కూల్చివేతలపై కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఇళ్ల వెంటనే కూలుస్తున్నప్పటికీ తిరుపతిరెడ్డికి మాత్రం మినహాయింపు లభిస్తోందని విమర్శించారు. ఎల్‌కెజీ చదివే వేదశ్రీకి తన పుస్తకాలు తీసుకునే సమయం కూడా ఇవ్వకుండా కూల్చేశారని, అలాగే 50 ఏళ్ల కస్తూరిబాయి తన జీవనాధారమైన చెప్పుల దుకాణం కోల్పోయిందని పేర్కొన్నారు. 72 గంటల క్రితం కొన్న ఇల్లును కూడా నేలమట్టం చేశారని విమర్శించారు. అన్ని కాగితాలు ఉన్నప్పటికీ వారం ముందే గృహ ప్రవేశం చేసిన ఇల్లును కూడా పేకమేడలా కూల్చేశారని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతల విషయంలో క్షణం కూడా సమయం ఇచ్చే ప్రసక్తి లేదని హైడ్రా పేర్కొందని, కానీ మీ విషయంలో మాత్రం నోరు మెదపడం లేదని తిరుపతిరెడ్డిని ఉద్దేశించి అన్నారు. వాల్టా ఏకంగా మీకు 30 రోజుల సమయం ఇచ్చిందని, కోర్టులో స్టే కూడా సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతల విషయంలో మట్టి అంటనిది మీకు మాత్రమే అని చురక అంటించారు. మీ సోదరుడి బుల్డోజర్ల కింద నలిగిపోతున్న సామాన్యులకు కూడా ఆ కిటుకు ఏమిటో చెప్పాలని ఎద్దేవా చేశారు.

## ఉల్లి ధరల నియంత్రణకు 4.7 లక్షల టన్నులు విడుదల

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** తారెత్తిస్తున్న ఉల్లి ధరలను నియంత్రించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే 4.7 లక్షల టన్నుల బఫర్ స్టాక్‌ను విడుదల చేసేందుకు నిర్ణయం తీసుకుంది.
మరోవైపు రాయితీ ఉల్లిని కూడా రిటైల్‌గా వినియోగదారులకు అందుబాటులో తెచ్చేందుకు ఆలోచన చేస్తోంది. దేశ వ్యాప్తంగా సబ్సిడీ ద్వారా కిలో 35 రూపాయలకు రిటైల్‌గా విక్రయించేందుకు ఏర్పాట్లు చేస్తోం ది. తెలంగాణతో పాటు, దేశ వ్యాప్తంగా ఉల్లి ధరలు గత కొన్ని రోజులుగా భారీగా పెరిగాయి.
ప్రస్తుతం హోల్ సేల్ కిలో 60 రూపాయల నుండి 80 రూపాయల వరకూ అమ్ముతున్నారు. నెల క్రితం కిలో ఉల్లి 20 రూపాయల నుండి 400 రూపాయల వరకూ ఉండగా, కేవలం 15 రోజుల్లోనే వాటి దరలు రెట్టింపు అయ్యాయి. ఇంకా బయట మార్కెట్లలో కిలో 85 రూపాయలకు పైగా విక్రయిస్తున్నారు. దీంతో సామాన్యులకు ఉల్లి ధరలు బెంబేలెత్తి స్తున్నాయి. ఇలా ఉల్లిధరలు పెరుగుతున్న నేప ధ్యంలో వాటిని నియంత్రించేందుకు కేంద్రం బఫర్ స్టాక్‌ను విడుదల చేసింది.

## శ్రీనిధి మహిళా సహకార బ్యాంక్‌పై విచారణకు సహకరిస్తాం

సహకార సమాఖ్య అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఇందిర, రాఘవదేవి

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** శ్రీనిధి మహిళా సహకార పరపతి బ్యాంక్ ఎండిపై విచారణకు ప్రభుత్వం ఆదేశించడాన్ని తాము స్వాగతిస్తున్నామని శ్రీనిధి పరపతి సహకార సమాఖ్య అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఇందిర, రాఘవదేవి, కోశాధికారి సరస్వతి వెల్లడించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఒక ప్రకటన విడుదల చేస్తూ శ్రీనిధి మహిళా సహకార బ్యాంకు ఎండిపై అవినీతి, ఆరోపణల నేపథ్యంలో నలుగురు ఉన్నతాధికారులతో రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిటీని నియమించింది.
దీనిపై స్పందించిన వారు ఈ విచారణ కమిటీకి సహకరిస్తామన్నారు. సంస్థపై అనవసరమైన అపోహలు కలిగించి దాని పనితీరు, అభివృద్ధిపై ప్రభావం చూపేలా కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సంస్థ ప్రతిష్టకు భంగం కలిగేలా కొందరు వాట్సాప్ గ్రూపుల్లో లేని పోని తప్పుడు ప్రచారాలు చేస్తూండటం సరికాదని తెలిపారు. ఈ విచారణ కమిటీ ద్వారా వాస్తవాలు తెలుస్తాయని, అపోహలు తొలగిపోతాయని చెప్పారు.

## నెలాఖరుతో ముగియనున్న పిఆర్సీ కమిషన్ గడువు

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ నిర్ణయించే అంశంపై నియమించిన పీఆర్సీ కమిషన్ గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. అయితే ఈ కమిషన్ పదవీ కాలాన్ని మరి కొన్ని నెలల పాటు పొడిగించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. దీనికి సంబంధి కమిషన్ పొడిగించే విషయమై రాష్ట్ర సర్కార్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. కాగా ఉద్యోగుల వేతన సవరణ సిఫారసులను చేసేందుకు 2023 అక్టోబరు 2వ తేదీన గత ప్రభుత్వం పిఆర్సీ కమిషన్‌ను నియమించింది. ఈ కమిటీ 6 నెలల లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని అప్పట్లోన ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.
ఈ గడువు గత ఏప్రిల్ నెల 2వ తేదీతో ముగియాల్సి ఉండగా, పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ కమిషన్ గడువును మరో 6 నెలల పాటు పొడిగిస్తూ నిర్ణయించింది.
ఇక ఈ కమిషన్ ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ తదితర సంఘాలతో సంప్రదింపులు జరిపింది. వారి నుండి విజ్ఞప్తిలను సైతం స్వీకరించింది. ద్రవ్యోల్బణం కారణంగా రూపాయి కొనుగోలు శక్తి క్షీణించి ఉద్యోగుల నిజ వేతనాలు క్రమంగా తగ్గుతున్నాయి.
దాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం 40 శాతం ఫిట్మెంట్‌ను ఇవ్వాలని, అలాగే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం అమలు, 25 సంవత్సరాల సర్వీస్‌కు ఎస్ఎస్‌పీ-2 స్టేల్ మంజూరు, గ్రాట్యుటీ 28 లక్షల రూపాయలకు పెంచాలని, హెచ్ఆర్ఎ నగ్రామాల్లో 16 శాతం, మున్సిపాల్టీలు, అన్ని జిల్లా కేంద్రాలకు 18 శాతం, మున్సిపల్ కార్పొరేషన్లలో 20 శాతం, జీహెచ్ఎంసిలో 24 శాతం మంజూరు చేయాలని తదితర అంశాలను వేతన సవరణ సంఘం దృష్టికి తీసుకువచ్చారు.

## ఆ ఎన్ఆర్ఐ కోటా మోసం

ఎంబిబిఎస్ ప్రవేశ నిబంధనపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** ఎంబీబీఎస్ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం ఇటీవల పంజాబ్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఆర్ఐ కోటా నిబంధనను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. ఆ కోటా మోసం తప్ప మరొకటి కాదని ఘాటుగా వ్యాఖ్యానించింది. వైద్య కళాశాలల ప్రవేశాల్లో భాగంగా పంజాబ్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఆర్ఐ కోటా నిబంధనపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్ఆర్ఐ అనే పదం పరిధిని విస్తృతం చేస్తూ పంజాబ్ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం నోటిఫికేషన్ ఇచ్చింది. ఎన్ఆర్ఐ బంధువులు కూడా ఈ కోటా కింద ఎంబీబీఎస్ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చని అందులో పేర్కొంది. దీనిని పంజాబ్, హరియాణా హైకోర్టు తోసిపుచ్చింది. ఈ నిబంధన దుర్వినియోగానికి దారితీయొచ్చని వ్యాఖ్యానించింది. దీంతో భగవంత్ మన్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా అదే పరిస్థితి ఎదురైంది. ప్రవేశాల సమయంలో ఎన్ఆర్ఐ దగ్గరి బంధువును కూడా పరిగణనలోనికి తీసుకుంటామని మీరు చెప్పున్నారు. ఆసలు అదేంటి ఇదంతా ఆదాయం పొందే వ్యూహం అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మరో న్యాయమూర్తి జస్టిస్ జేబీ పార్థివాలా కూడా హైకోర్టు తీర్పును సమర్థించారు. ఈ ఎన్ఆర్ఐ కోటా బిజినెస్‌ను మనం ఆపివేయాలి. ఇంది పూర్తిగా మోసం, మీరు చెప్పున్న అభ్యర్థితో పోల్చుకుంటే మూడు రెట్లు ఎక్కువ మార్కులు వచ్చిన వారికి అడ్మిషన్ దొరకదు. సదరు అభ్యర్థులంతా భారతీయులే. కానీ, వారు కేవలం ఎన్ఆర్ఐకు బంధువులు అంటూ సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ నిబంధనను తప్పుపట్టింది. చట్టవిరుద్ధమైన వాటిని కోర్టు నిస్సంకోచంగా తోసిపుచ్చుతుందని పేర్కొంది. పంజాబ్‌లోని మెడికల్, డెంటల్ కళాశాలల్లో 185 ఎన్ఆర్ఐ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## వ్యవసాయానికి 4 వేల మెగావాట్ల సౌర విద్యుత్

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వ్యవసాయం నిమిత్తం 4 వేల మెగా వాట్ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అన్ని రాష్ట్రాలకూ కలిసి ఇంత వరకూ 8112 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్లకు అనుమతి ఇవ్వగా, అందులో అత్యధికంగా తెలంగాణకు 4 వేల మెగావాట్ల యూనిట్లను మంజూరు చేసింది. ఒక్కో రైతు లేక ఇతర రైతులతో కలిసి 0.5 మెగా వాట్ల నుండి 2 మెగా వాట్ల వరకూ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యూనిట్లను ఏర్పాటు చేసుకునే వీలుంది. ఇందుకు అనుగుణంగా తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు సబ్ స్టేషన్ల వారీగా ఎంత సామర్థ్యం వరకూ రైతులు సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఎంత వరకూ ఉందో అనే వివరాలను తమ వెబ్ సైట్లలో అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. ఇక అసక్తి కలిగిన రైతులు మెగా వాట్‌కు 5 వేల రూపాయలకు మించకుండా పీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను వ్యవసాయ వినియోగానికి పోను మిగిలిన కరెంట్‌ను తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు రైతుల వద్ద నుండి విధిగా కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇందుకు గాను యూనిట్ విద్యుత్‌కు 3.13 రూపాయల చొప్పున రైతులకు పంపిణీ సంస్థలు చెల్లించాల్సి ఉంది. ఇదే సమయంలో రైతుల నుండి విద్యుత్ కొనుగోలు చేసినందుకు గాను యూనిట్‌కు 40 పైసలు చొప్పున విద్యుత్ పంపిణీ సంస్థలకు ఐదేళ్ల పాటు కేంద్రం ప్రోత్సాహకంగా అందించనుంది.

## హైదరాబాద్‌లోని ఓ న్యూస్‌ఛానల్ అధినేతపై ఐటి దాడులు

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని ఓ న్యూస్ ఛానల్ అధినేతపై ఐటీ అధికారులు దాడులు చేశారు. మంగళవారం తెల్లవారుఝామున నుంచే అధినేతకు సంబంధించిన కూకట్‌పల్లి, బంజారాహిల్స్, మాదాపూర్ ప్రాంతాలలో ఉన్న ఇళ్లు, కార్యాలయాలలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో 10.బృందాలు పాల్గొన్నాయి. కూక్‌పల్లిలోని రేయిన్‌బో విస్టాస్ ఐ బ్లాక్‌లో ఉన్న ప్లాట్‌లో కూడా దాడులు జరిగాయి. న్యూస్ ఛానల్‌తో పాటు ఫైనాన్స్, హాస్పిటల్, రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా ఆయన చేస్తున్నట్లు తెలిసింది. ఇళ్లు, కార్యాలయాలలో లభించిన ఆదాయ, వ్యయాలకు సంబంధించిన ఫైళ్లను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## రుణాలపై సర్కార్ ఫోకస్

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** రాష్ట్ర అవసరాల దృష్ట్యా నిధుల సేకరణపై తెలంగాణ సర్కార్ ఫోకస్ పెట్టింది. మూలధన వ్యయంతో పాటు, ఇతర పథకాల అమలు కోసం అవసరమైన అప్పులను రుణ మార్కెట్ నుండి దాదాపు 10 వేల కోట్ల రూపాయల మేర సమీకరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ ద్వారా రుణం తీసుకుంటోంది. రుణాల నిమిత్తం భూములను తనఖా పెట్టే ఆలోచన చేసింది. ఈ నిధుల సేకరణ ప్రక్రియ బాధ్యతలను రుణాలు ఇప్పించడంలో ఆరితేరిన మర్చంట్ బ్యాంకర్లకు సర్కార్ బాధ్యతలను అప్పగించింది. ఇవి కనీసం 5 వేల కోట్ల రూపాయల మేర నిధులు విధిగా సేకరించాల్సి ఉంటుంది. కాగా ఇప్పటికే ఆదాయం కంటే ఖర్చు ఎక్కువ కావడంతో ప్రతీ నెలా దాదాపు రూ.2 వేల కోట్ల మేర వ్యత్యాసం ఉంటోంది. ప్రభుత్వానికి ప్రతీ నెలా సగటున పన్నులు, పన్నేతర ఆదాయం సుమారు రూ.11 వేల కోట్ల వరకూ వస్తోంది. నెల ఆదాయం రూ. సుమారు రూ.15 వేల కోట్లు అనుకుంటే అందులో ఆసరాకు దాదాపు రూ.1,000 కోట్లు, ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు రూ.4 వేల కోట్లు విధిగా చెల్లించాల్సి ఉంటుంది. అలాగే అప్పులకు 8 నుండి 16 శాతం వరకూ వడ్డీలు కట్టాక తప్పడం లేదు. ప్రతీ నెలా అసలు కింద సుమారు రూ.213 కోట్లు, వడ్డీ కింద దాదాపు రూ.1,750 కోట్లను చెల్లిస్తోంది.

# 'దేవర' అందరికీ కన్నుల పండుగలా ఉంటుంది

మ్యాన్ ఆఫ్ మాసెస్ టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ చిత్రం దేవర. కొరటాల శివదర్శకత్వం వహించారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మించిన ఈ చిత్రం సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు కొరటాల శివ దేవర సినిమా గురించి ఆసక్తికర మైన విషయాలను తెలియచేశారు. ఆయన మాట్లాడుతూ, దేవర సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతోంది. ఎగ్జామ్ రాసిన తర్వాతరిజల్ట్ కోసం వెయిట్ చేసేటప్పుడు ఉండే ఎగ్జయిట్‌మెంట్, నెర్వస్‌నెస్ ఏదైనా అనుకోవచ్చు. మనసులో అలాఉంది. ప్రతి సినిమా రిలీజ్‌కు ముందే ఉండేదే. దేవర మూవీ కథ అంతా పిక్షనల్. ఎక్కడా నిజ ఘటనలను ఆధారంగా చేసుకోలేదు. మనిషికి మితిమీరిన ధైర్యం కూడా కరెక్ట్ కాదు. అది మూర్ఖత్వం అవుతుంది. మనకు తెలియకుం డానే మనలో ఓ భయం ఉంటుంది. దాన్ని గౌరవించాలని చెప్పటమే దేవర కథ. భయం లేకుండా ఉండాలనుకోవడం తప్పు. లా ఆఫ్ ల్యాండ్ అనేది ఒకటి ఉంటుంది కదా. ఎన్టీఆర్‌తో జర్నీ ఎప్పుడూ నాకు స్పెషలే, ఏ విషయం అయినా ఆయనతో డిస్కస్ చేసిన ప్పుడు బాగున్నా, బాగోలేకపోయి నా డిప్లొమెటిక్‌గా సమాధానం చెప్పారు. ఓపెన్‌గా మనసులో ఉన్న భావాన్ని చెబుతారు. దేవర లైన్ చెప్పినప్పుడు ఆయన స్పందించిన తీరుతోనే నెక్ట్స్ లెవల్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నాం. దేవర సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లడానికి 6నెలలు సమయం తీసుకున్నాం. సముద్రంపై ఎలా షూట్ చేయాలి. అక్కడ లైటింగ్ వేరియేషన్స్ ఉంటాయి. మనం సముద్రాన్ని ఎలా క్రియేట్ చేసుకోవాలి.



దర్శకుడు కొరటాల శివ

# 'కన్నప్ప' నుంచి ఐశ్వర్య 'మారెమ్మ' లుక్ విడుదల

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి అప్‌డేట్లు వస్తూనే ఉన్నాయి. విష్ణు చెప్పినట్లుగా ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి అప్‌డేట్లు వస్తూనే ఉన్నాయి. కన్నప్ప మూవీ నుంచి రివీల్ చేస్తున్న క్యారెక్టర్లు, వారి ఫస్ట్ లుక్ పోస్టర్లకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటి వరకు శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, అక్షయ్ కుమార్ పాత్రలకు సంబంధించి లుక్‌ను విడుద చేశారు. గతవారం కన్నప్ప నుంచి విధేయుడు, స్నేహితుడు అంటూ తిన్నడు ఉపయోగించే గుర్రం టిక్కి లుక్‌ను రిలీజ్‌చేశారు. ఈ సోమవారం కన్నప్ప నుంచి మారెమ్మ పాత్రకు సంబంధించిన లుక్‌ను రిలీజ్ చేశారు. నటి ఐశ్వర్య ఈ మారెమ్మ లుక్‌లో అందరినీ భయపెట్టేలా ఉన్నారు. అడివిని పీడించే అరాచకం మారెమ్మ కుతంత్రమే ఆమె మంత్రం అంటూ రిలీజ్ చేసిన పోస్టర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఇప్పటికే కన్నప్ప టీజర్‌తో సినిమా మీద నుంచి హైప్ ఏర్పడింది. విష్ణు మంచు టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రాబోతోంది. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. డిసెంబర్‌లో ఈ సినిమా విడుదల కానుంది.







# 'సత్యం సుందరం' ప్రెస్‌మీట్

హీరో కార్తీ, అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో రాబోతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ సత్యం సుందరం. 96 ఫేమ్ సి ప్రేమ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదైన ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంది రెస్పాన్స్ వచ్చింది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. సెప్టెంబర్ 28న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో కార్తి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



హీరో కార్తి

**సత్యం సుందరం ప్రాజెక్ట్ ఎలా స్టార్ట్ అయింది? కథ ఎలా ఉండబోతోంది?**

96 సినిమా తర్వాత డైరెక్టర్ ప్రేమ్ కుమార్ చేస్తున్న సినిమా ఇది. 96కి చాలా ఫాలోయింగ్ ఉంది. దాదాపు ఆరేళ్ల తర్వాత ఆయన నుంచి వస్తున్న సినిమా. రెండేళ్ల క్రితం నా కోసం ప్రేమ్ దగ్గర ఓ కథ ఉందని నా ఫ్రెండ్ చెప్పారు. కానీ ఆయన నాకు చెప్పడానికి భయపడుతున్నారు. నేనే మెసేజ్ చేశాను. అప్పుడాయన ఈ స్క్రిప్ట్‌ని చదవమని ఇచ్చారు. స్క్రిప్ట్‌ని ఒక అద్భుతమైన నవల రాశారు. మొత్తం చదివాను. చాలా చోట్ల ఆనందంలో కన్నీళ్లు వచ్చాయి అన్నారు.

**ఈ కథలో మిమ్మల్ని ఆకట్టుకున్న కోర్ ఎలిమెంట్ ఏమిటి?** అన్ కండీషనల్ లవ్. మనకి ఫ్యామిలీ నుంచే అన్ కండీషనల్ లవ్ దొరుకుతుంది. అలాంటి అన్ కండీషనల్ లవ్‌ని చూపించే సినిమా ఇది. మన కల్చర్, రూట్స్‌కి సంబంధించిన స్టోరీ. చాలా మంచి హ్యూమర్ ఫీలింగ్ ఉన్న ఎమోషనల్ కంటెంట్. చాలా చోట్ల హ్యాపీ టియర్స్ వస్తాయి. ఊపిరి సినిమా చూసినప్పుడు చాలా బ్యూటీఫుల్ ఎమోషన్ ఉంటుంది కదా, అలాంటి హ్యాపీ ఎమోషన్ ఉన్న కథ. **తెలుగులో కంటే తమిళ్ ఒక రోజు ముందు రావడానికి కారణం?** తెలుగు దేవర ఉంది. అది చాలా పెద్ద సినిమా. మా సినిమా రోజు తర్వాత రావడం బెటర్. రెండు చాలా డిఫరెంట్ ఫిలిమ్స్. అది ఒక వార్ లా ఉంటుంది. మాది సీతమ్మ వాకిట్లో లాంటి సినిమా. **మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?** ఒక చిన్న పల్లెటూరులో శారీ షాప్ నడిపే ఇన్నోసెంట్ లాంటి క్యారెక్టర్. తనకి లైఫ్ మీద ఎలాంటి అంచనాలు ఉండవు. చాలా చలాకీగా మాట్లాడే క్యారెక్టర్. చాలా సింపుల్ అండ్ బ్యూటీఫుల్ క్యారెక్టర్. **గోవింద్ వసంత్ మ్యూజిక్ గురించి?** గోవింద్ వసంత్ మంచి కంపోజర్. ఈ కథ విని, ఈ సినిమా నా ట్యాలెంట్‌ని ఛాలెంజ్ చేస్తుందని అన్నారు. ప్రతి సాంగ్ మీనింగ్ ఫుల్‌గా ఉంటుంది. నేపథ్య సంగీతం హంటింగ్‌గా ఉంటుంది. మ్యూజిక్ మన చైల్డ్ డేస్‌కి తీసుకెళుతుంది. సి ప్రేమ్ కుమార్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది? ఆయన చాలా ప్లానింగ్‌తో ఉండే డైరెక్టర్. ప్రతిది రెడీగా ఉంచుతారు. ఆయనకి గొప్ప అండర్ స్టాండింగ్ ఉన్న డైరెక్టర్. అద్భుతమైన మాటలు రాశారు. ఈ కథ చదివినప్పుడు ఎలాంటి ఫీలింగ్ ఉండేదో యాక్ట్ చేసినప్పుడు కూడా అదే ఫీలింగ్ వచ్చింది. **సూర్య ఈ ప్రాజెక్ట్‌లో ఇన్వాల్ అయ్యారు?** సినిమా ప్రొడ్యూస్ చేయడం వరకే కానీ అన్నయ్య ఇన్వాల్ అవ్వరు. ఒక రోజు మాత్రం రాత్రి షూటింగ్‌కి రోలెక్స్ వచ్చారు. **ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ తెలుగులో రిలీజ్ చేయడం గురించి?** సునీల్ ఈ సినిమా చేయాలని అడిగనప్పుడు చాలా సర్‌ప్రైజ్ అయ్యాను. ఆయన రిలీజ్ చేయడం చాలా హ్యాపీగా ఉంది. ఆయన జడ్జ్మెంట్‌పై నాకు నమ్మకం ఉంది.

# 'లవ్ యువర్ ఫాదర్' షూటింగ్ పూర్తి

మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, అన్నపరెడ్డి స్టూడియోస్‌పై కిషోర్ రాఠీ, మహేష్‌రాఠీ, ఏ.రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో శ్రీహర్ష, కషిక్ కపూర్ జంటగా వస్తున్న సినిమా లైఫ్ (లవ్ యువర్ ఫాదర్). ఎస్.పి.చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా, సంధ్య ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. మణిశర్మ సంగీతం సమకూరుస్తున్న ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. దర్శకుడు పవన్ కేతరాజు మాట్లాడుతూ, కొడుకు బాధ్యత తీర్చేందుకు, తండ్రి పడే ఆరాటం తండ్రి కోసం కొడుకు చేసే పోరాటం మా ఈ లైఫ్ సినిమా. కథ అంతా కాశి బ్యాక్ డ్రాప్‌లో జరుగుతూ శివతత్వాన్ని చూపించే చిన్న ప్రయత్నం చేశామన్నారు. ఒకమంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమాగా ఈ సినిమాని తీస్తున్నాం. హీరో శ్రీహర్ష మొదటి సినిమ అయినా చాలా బాగా నటించాడు అన్నారు. కొరియోగ్రాఫర్ మోయిన్ మాట్లాడు తూ, ఈ సినిమాలో 5 సాంగ్స్ నేనే కొరియోగ్రఫీ చేశాను. నన్ను నమ్మి సింగిల్ కార్డ్ కొరియోగ్రఫీ అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్‌కి ప్రొడ్యూసర్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను అన్నారు. హీరోయిన్ కషిక కపూర్ మాట్లాడుతూ, ఈసినిమాలో నాకుఅవకాశం ఇచ్చిన మా డైరెక్టర్‌కి ప్రొడ్యూ



సర్స్‌కి కృతజ్ఞతలు అన్నారు. హీరో శ్రీహర్ష మాట్లాడుతూ లైఫ్ తండ్రి కొడుకుల మధ్య బంధాన్ని చూపించే ఒకమంచి సినిమా. ఈ సినిమా షూటింగ్ లాస్ట్ డే. సినిమ అయితే చాలాబాగా వచ్చింది అన్నారు. నిర్మాతఅన్నపరెడ్డి రామస్వామి రెడ్డి మాట్లాడుతూ, ఆరునెలల క్రితం ఈసినిమా షూటింగ్ స్టార్ట్ చేశాం. షూటింగ్ మొత్తం కంప్లీట్ చేసుకున్నాం. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. డైరెక్టర్ పవన్, సినిమాటోగ్రఫీ శ్యామ్, మ్యూజిక్ మణిశర్మ చాలా కష్టపడ్డారు అన్నారు. నటీనటులు: శ్రీహర్ష, కషిక కపూర్, ఎస్.పి.చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా, సంధ్య తదితరులు.

# 'జటాధర' సెకండ్ పోస్టర్ రిలీజ్

వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో మెప్పిస్తోన్న నవ దళపతి సూధీర్ బాబు కథానాయకుడిగా రూపొందుతోన్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'జటాధర'. అనౌన్స్‌మెంట్ నుంచి పాన్ ఇండియా సినీ ప్రేక్షకులను ఆకట్టుకుని భారీ అంచనాలు క్రియేట్ చేసుకున్న ఈ చిత్రం 2025 శివరాత్రి విడుదలకు సన్నద్ధమవుతోన్న విషయం విదితమే. ఈ సినిమా నుంచి విడుదలైన కొత్త పోస్టర్ సినిమాపై ఎక్స్‌పెక్టేషన్స్‌ను మరింతగా పెంచుతోంది. పౌరాణిక, ఫాంటసీ, డ్రామా అంశాల కలయికగా ఈ చిత్రం తెరకెక్కుతోందని విడుదలైన పోస్టర్ చూస్తుంటేనే అర్థమవుతుంది. అలాగే అందులో సుధీర్ బాబు సరికొత్త లుక్‌తో, శక్తివంతమైన పాత్రలో కనిపించబోతు న్నారని తెలుస్తుంది. ప్రేరణ అరోరా సమర్ప ణలో సుధీర్ బాబు ప్రొడక్షన్ బ్యానర్‌పై జటాధర చిత్రం ఇండియన్ సినిమాల్లో ఓ బెంచ్ మార్కును క్రియేట్ చేసే లా రూపొందుతోంది. ఈ తరహా చిత్రాల రూపకల్పనకు ఇది నాంది పలికేలా కనిపిస్తుంది. సూపర్ నేచురల్‌శక్తితో అదరగొట్టే లుక్‌లో సుధీర్ బాబు కనిపిస్తున్నారు. అభిమానులు పోస్టర్‌ను చూసి సినిమాలో తన పాత్ర ఎలా ఉండబోతుందనే దానిపై ఇప్పటికే ఊహాగానాలు చేస్తున్నారు అన్నారు. నవ దళపతి సుధీర్‌బాబు మాట్లాడుతూ, జటాధర ఫస్ట్ లుక్ పోస్టర్‌కు వచ్చిన ఆదరణ వచ్చిన చూసి ఆశ్యర్య పోయాను. ఇంత గొప్ప స్పందన రావడంతో సంతోషమేసింది. ఆ సంతోషాన్ని మాటల్లో చెప్పలేను. ఈ సినిమాలోకి అడుగుపెట్టడం అనేది ఓ సరికొత్త ప్రపంచాన్ని నాకు పరిచయం చేసింది. నాకు ఇది ఎప్పటికీ మరచిపోలేని అనుభవం. శాస్త్రీయత, పౌరాణిక అంశాల కలయిక స్క్రిప్ట్‌ను రాశాను. ఈ రెండు జోనర్స్‌కు చెందిన ప్రపంచాలను రేపు ఆడియెన్స్ వెండితెరపై చూస్తున్నప్పుడు ఓ సరికొత్త సినిమా అనుభూతిని పొందుతారు. ఈ సినిమా సక్సెస్‌కై నా కారణం బలమై స్క్రిప్ట్. దీనికి మంచి టీమ్ తోడైతే అది మంచి సినిమాగా ప్రాణంపోసుకుంటుంది. మా సినిమా విషయంలో అదే జరుగుతుంది. ప్రేరణ అరోరా బెస్ట్‌టీమ్‌తో జటాధర సినిమాను ఆవిష్కరిస్తున్నారు అన్నారు. భారీబడ్జెట్‌తో అంచనాలను మించేలా ఓ అద్భుతమైన సరికొత్త చిత్రాన్ని రూపొందించడానికి నిర్మాతలు ప్రేరక్ష అరోరా, శివివన్ నారంగ్, నిఖిల్ నంద, ఉజ్వల్ ఆనంద్ అహర్నిశలు కష్టపడుతున్నారు. సినిమాలో హీరోయిన్‌గా ఓ ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ నటించనుంది అన్నారు.



# స్టోరీ, ఫన్ మూవీ 'శ్వాగ్'

కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ 'శ్వాగ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. శ్వాగ్ అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యలో డైరెక్టర్ హసిత్ గోలి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. **ఈ సినిమా అనౌన్స్‌మెంట్‌లో అచ్చ తెలుగు సినిమా అని చెప్పారు కదా. మరి శ్వాగ్ అనే ఇంగ్లీష్ టైటిల్ పెట్టడానికి కారణం? ఇందులో తెలుగు ఇంపార్టెన్స్ ఎలా ఉంటుంది?** ఈ సినిమా నెరేషన్ విన్న వివేక్ అచ్చ తెలుగు సినిమాలా ఉంది. టైటిల్ ఏమిటని అడిగారు. శ్వాగ్ అని చెప్పగానే ఆయన సర్‌ప్రైజ్ అయ్యారు అన్నారు. అలా అచ్చ తెలుగు సినిమాలా అనిపించడానికి కారణం ఉంది. **ఇందులో ఎలాంటి సందేశం ఉంటుంది?** సందేశం కోసం తీసిన సినిమా కాదు ఇది. మగ-ఆడ గొడవ ఎప్పటి నుంచో ఉంది. ఎప్పటికీ ఉంటుంది. ఎప్పటికీ ఉండేది వంశం. ఈ రెండింటిని లింక్ చేసినప్పుడు చాలా ఎక్సైటింగ్ కనిపించింది. **యయాతి, భవభూతి క్యారెక్టర్స్ గురించి?** యయాతి పేరు పురాణాలలో ఉన్నదే. యదు వంశానికి సంబంధించిన రాజు. ఈ సినిమాలో పేరలని రిథమిక్‌గా పెట్టాలని అనుకున్నాం. అందుకే భవభూతి. యయాతి పేర్లని క్యారెక్టర్స్‌కి పెట్టాం. ఇందులో నాలుగు క్యారెక్టర్లకి సేమ్ ఇంపార్టెన్స్ ఉంటుంది. **మొత్తం నాలుగు క్యారెక్టర్స్ ఉన్నాయి కదా..స్క్రీన్‌ప్లే ఎలా ఉంటుంది?** స్క్రీన్‌ప్లేలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. ఈ కథ రాస్తున్నప్పుడే అందరికీ అర్థమయ్యేలా చెప్పాలని అనుకున్నాం. స్క్రీన్‌ప్లే చాలా ఎంగేజింగ్‌గా ఉంటుంది. **రీతూ వర్మ క్యారెక్టర్ గురించి?** రీతూకి స్ట్రాంగ్ లేడీ స్క్రీన్ పర్సోనా ఉంది. వింధ్యామర వంశ రాణిగా కనిపిస్తారు. ఈ క్యారెక్టర్‌ని ఆమె చేస్తేనే పర్ఫెక్ట్ అనుకున్నాం. చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. **శ్రీ విష్ణు ఇలాంటి గెటప్స్‌తో సినిమా చేయడం ఇదే తొలిసారి కదా ఎలా ప్రిపేర్ అయ్యారు?** శ్రీ విష్ణుకే కాదు, మా టీమ్ అందరికీ ఇలాంటి గెటప్స్‌తో ఉన్న కథ చేయడం కొత్త. అందరం ఒక ఛాలెంజ్‌లా తీసుకుని సినిమా చేశాము. శ్రీ విష్ణు చాలా ఎనర్జిటిక్‌గా పెర్ఫార్మ్ చేశారు. విష్ణు కాకుండా ఆయన చేసిన క్యారెక్టర్స్ కనిపించాయి.



డైరెక్టర్ హసిత్ గోలి

# 'ప్రణయ గోదావరి' పాట విడుదల

సినిమాలు బాగుంటే అది చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేకుండా వాటిని ఆదరిస్తున్నారు తెలుగు ప్రేక్షకులు. అందుకే కంటెంట్ ఈజ్ కింగ్ అంటూ చిన్న సినిమాలు వినూతన కాన్సెప్ట్‌తో, ఆకట్టుకునే కథలతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాయి. ఇప్పుడు ఆ కోవలోనే న్యూ కంటెంట్‌తో రిఫ్రెషింగ్ ఫీల్‌తో రూపొందుతున్న చిత్రం ప్రణయగోదారి. పి.ఎల్.విఘ్నేష్ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని పారమళ్ల లింగయ్య నిర్మిస్తున్నారు. డిఫెరెంట్ కంటెంట్‌తో ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు మేకర్స్. ఈ చిత్రంలో సదన్ హీరోగా, ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన కంటెంట్ అందరినీ ఆకట్టుకుంది. ఇటీవల గణేష్ మాస్టర్ చేతుల మీదుగా విడుద చేసిన గు..గుగ్గు అనే పాటకు కూడా మంచి స్పందన వస్తోంది. తాజాగా ఈ చిత్రం నుంచి మరో బ్యూటీఫుల్ మెలోడి సాంగ్ చూడకయ్యో..నెమలికళ్ల అనే పాటను



ఆస్కార్ అవార్డ్ విన్నర్ ప్రముఖ లిరిసిస్ట్ చంద్రబోస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పుడే పాట విన్నాను. చూడకయ్యో..నెమలికళ్ల తూగుతున్న తూనీగల్లా అనే పల్లవితో కొనసాగే ఈ పాటలో మంచి సాహిత్యం, సంగీతం ఉంది. మార్కండేయ ఈ పాటకు చక్కని సాహిత్యంతో పాటు ఆకట్టుకునే స్వరకల్పన చేశాడు. చక్కటి జానపద సాహిత్యం ఇది. అందరికి చేరువయ్యే తేలికైన మాటలతో వినగానే రసానుభూతి కలిగించేలా మంచి సాహిత్యం అందించారు. పాట బాణీతో పాటు నడక, దాని వెనకలా వచ్చే బీట్ కూడా నాకు బాగా నచ్చింది. గాయనీ సునీత, సాయిచరణ్ తన గాత్రంతోపాటకు జీవం పోశారు. నాకు ఈ మధ్య కాలంలో అమితంగా నచ్చిన పేరు ప్రణయగోదారి టైటిల్ చాలా కవితాత్మకంగా ఉంది. చిత్రం కూడా అంతే ఉంటుందని అనుకుంటున్నాను. తప్పకుండా ఈ పాటతో చిత్రం కూడా విజయవంతం అవ్వాలని ఆశిస్తున్నాను.

# 'విశ్వం' నుంచి సెకండ్ సింగిల్ సాంగ్

మాచో స్టార్ గోపీచంద్, కావ్యా థాపర్, శ్రీను వైట్ల, టిజి విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ విశ్వం నుంచి హార్ట్ టచ్చింగ్ సెకండ్ సింగిల్ మొండి తల్లి పిల్ల నువ్వు సాంగ్ రిలీజ్. మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ విశ్వం. రీసెంట్‌గా రిలీజైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై అంచనాలు మరింతగా పెంచింది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ మొరాకో మగువాకు ట్రెమండస్ రెస్పాన్స్ రావడంతో మ్యూజికల్ ప్రమోషన్స్ చార్ట్ బస్టర్ నోట్‌లో స్టార్ట్ అయ్యాయి. మేకర్స్ సెకెండ్ సింగిల్ మొండి తల్లి పిల్ల నువ్వు సాంగ్‌ని రిలీజ్ చేశారు. చేతన్ భరద్వాజ్ మదర్ ఎమోషన్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేసే హార్ట్ టచ్చింగ్ నంబర్‌గా ఈ సాంగ్‌ని కంపోజ్ చేశారు. అడుగే తడబడితే ఇదిగో..నీ వెనకే ఉంటానులే..చిన్నారి తల్లీ! కలకో భయపడకు..ఎపుడూ నీ కునుకై ఉంటానులే..చిన్నారి తల్లి! మొండి తల్లి పిల్ల నువ్వు అంటూ శ్రీ హర్ష ఈమని రాసిన లిరిక్స్ మనసుని హత్తుకున్నాయి. సాహితీ చాగంటి తన లవ్లీ వోకల్స్‌తో కట్టిపడేశారు. మదర్, డాటర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చే ఈ సాంగ్ కథలోని ఎమోషనల్ డెప్త్‌ని తెలియచేస్తోంది. ఈ పాటలో పాపతో హీరో గోపిచంద్‌కు ఉన్న బాండింగ్‌ని రివిల్ చేయనప్పటికీ, వారి మధ్య ఉండే ఎమోషన్ చాలా క్యురియాసిటీని పెంచింది. ఈ చిత్రానికి కెవి గుహన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, శ్రీనువైట్ల పలు బ్లక్‌బస్టర్స్‌తో అనుబంధం ఉన్న గోపీ మోహన్ స్క్రీన్‌ప్లే రాశారు. ఎడిటర్‌గా అమర్‌రెడ్డి కుడుముల, ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ మన్నె. దసరా కానుకగా అక్టోబర్ 11న సినిమా గ్రాండ్‌గా విడుద కానుంది.



# 'ముడా' స్కాంలో సిద్ధరామయ్యకు షాక్

**బెంగళూరు, సెప్టెంబరు 24:**కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంయుడిఏ) కేసులో హైకోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసులో కర్ణాటక హైకోర్టు ఊరట మనం కల్పించలేదు. సిఎం సిద్ధరామయ్యపై విచారణకు హైకోర్టు ఆమోదం తెలిపి, పిటిషన్‌లో పేర్కొన్న వాస్తవాలపై దర్యాప్తు చేయాల్సిన అవసరముందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నెల 12న కేసు విచారణను పూర్తి చేసిన తర్వాత హైకోర్టు తనతీర్పును రిజర్వ్ చేసింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంయుడిఏ) కేసులో తనపై దర్యాప్తునకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ఇచ్చిన ఆమోదాన్ని సిద్ధరామయ్య ఈ పిటిషన్‌లో సవాల్ చేశారు.

**గవర్నర్ విచారణ:** మంగళవారం ముడా కేసుపై తీర్పును వెలువరిస్తూ గవర్నర్ ఈ కేసును చట్ట ప్రకారం విచారించవచ్చని హైకోర్టు తెలిపింది. జస్టిస్ ఎం.నాగప్రసన్నతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరిస్తూ గవర్నర్ స్వతంత్ర నిర్ణయం తీసుకోవచ్చని వెల్లడించింది. గవర్నర్ ఉత్తర్వు మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయాలన్నారు. గవర్నర్ చర్యలో ఎలాంటి లోపం లేదన్నారు. అంతకుముందు సిద్ధరామయ్య తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ సహా పలువురు సీనియర్

## కర్ణాటక సిఎంపై విచారణకు ఆమోదం తెలిపిన హైకోర్టు గవర్నర్ ఉత్తర్వు మేరకు సిఎంను ప్రాసిక్యూట్ చేయాలని ఆదేశం



న్యాయవాదులు వాదనలు వినిపించారు. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. దీంతో పాటు ఫిర్యాదుదారుల తరఫు న్యాయవాదులు స్నేహమయి కృష్ణ, టిజె అబ్రహాం కూడా తమ వాదనలు వినిపించారు.

**ఆగస్టు 19న తాత్కాలిక ఉపశమనం:** ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్యకు మైసూరులోని ఒక ప్రధాన ప్రాంతంలో ముడా అక్రమంగా 14 ప్లాట్లను కేటాయించిందని ఫిర్యాదుదారులు ఆరోపించారు. ఆ క్రమంలో కర్ణాటక హైకోర్టు ఆగస్టు 19న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల్లో సిద్ధరామయ్యకు తాత్కాలిక ఉపశమనం కలిగించింది. దీంతో పాటు బెంగళూరులోని ప్రత్యేక కోర్టు తదుపరి విచారణను వాయిదా వేయాలని, గవర్నర్ ఇచ్చిన ఆమోదానికి అనుగుణంగా తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కుంభకోణంలో కర్ణాటక ముఖ్యమంత్రి కె.సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి 'చర్చల' తర్వాత అనుమతి లభించిందని ఆగస్టు 31న కర్ణాటక గవర్నర్ కార్యాలయం హైకోర్టుకు తెలిపింది.

**కాంగ్రెస్ ఎమ్మెల్యేల 'రాజ్‌భవన్ చలో' నిరసన**

కానీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి కర్ణాటక గవర్నర్ గెహ్లాట్ గెహ్లాట్ కు అనుమతి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఆగస్టులో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 'చల్ రాజ్‌భవన్' నిరసన చేపట్టారు. గవర్నర్ పక్షపాతపూరితంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తూ, అనేక ఇతర కేసులు కూడా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అయితే వాటిపై ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఇదిలా ఉండగా, ఆరోపించిన ముడా కుంభకోణంపై పత్రాలతోపాటు వివరణాత్మక నివేదికను అందించాలని గవర్నర్ గెహ్లాట్ గత వారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి షాలిని రజనీషను కోరారు. ఈ నేపథ్యంలో కర్ణాటకలో భూ కేటాయింపుల కుంభకోణంలో సిఎం సిద్ధరామయ్యకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. దీంతో గవర్నర్ ఉత్తర్వులను సిఎం సిద్ధరామయ్య హైకోర్టులో సవాల్ చేశారు. విచారణను హైకోర్టు ఆగస్టు 31నవాయిదా వేసింది. ఆగస్టు 19నాటి మధ్యంతర ఉత్తర్వులను కూడా కోర్టు పొడిగించింది. ఇందులో సిఎం సిద్ధరామయ్యపై వచ్చిన ఫిర్యా దుల విచారణను తదుపరి విచారణ వరకు వాయిదా వేయాలని ప్రత్యేక కోర్టును హైకోర్టు కోరింది.

# శ్రీలంక కొత్త ప్రధానిగా హరిణి అమరసూర్య ప్రమాణం

**కొలంబో, సెప్టెంబరు 24:** శ్రీలంక నూతన ప్రధానిగా హరిణి అమరసూర్య నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆమె ప్రమాణస్వీకారం చేశారు. సిరిమావో బండారు నాయకే (1994–2000) తర్వాత ప్రధాని పదవి చేపట్టిన మహిళా నేత హరిణి కావడం విశేషం. నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి)కి చెందిన హరిణి (54)తో ఆ దేశాధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే, మరో ఇద్దరిని కేబినెట్ మంత్రులుగా నియమించారు. దీంతో శ్రీలంకలో దిసనాయకేతో పాటు మొత్తం నలుగురితో కూడిన కేబినెట్ కొలువుదీరింది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన హరిణికి న్యాయ, విద్య, కార్మిక, పరిశ్రమలు, శాస్త్ర సాంకేతిక శాఖ, ఆరోగ్యం, పెట్టుబడులు వంటి కీలక శాఖలను అప్పగించారు. అధికార మార్పిడిలో భాగంగా దినేష్ గుణవర్ధన తన ప్రధాని పదవికి సోమవారం రాజీనామా చేసిన విషయం తెలిసిందే. శ్రీలంకలో హక్కుల కార్యకర్తగా, యూనివర్సిటీ



అధ్యాపకురాలిగా గుర్తింపు పొందిన హరిణి ఆ దేశ మూడో మహిళా ప్రధానిగా చరిత్ర లిఖించారు. మరోవైపు, ఎన్‌పిపికి చెందిన ఎంపిలు విజిత హెరాత్, లక్ష్మణ్ నిపుణరచిచి కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల జరిగిన శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో దిసనాయకే సంచలనం విజయంతో శ్రీలంక నూతన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత పార్లమెంట్‌ను రెండురోజుల్లో రద్దు చేస్తామని దిసనాయకే సోమవారం చెప్పడంతో శ్రీలంకలో ముందస్తు పార్లమెంట్ ఎన్నికలు నవంబరులో జరిగే అవకాశం ఉంది.

# ఇండియా-చైనా మధ్య మేం నలిగిపోదల్చుకోలేదు

## శ్రీలంక కొత్త అధ్యక్షుడు దిసనాయకే

**కొలంబో, సెప్టెంబరు 24:** భారత్–చైనాల మధ్య తాము నలిగిపోదల్చుకోలేదని శ్రీలంక నూతన అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే వెల్లడించారు. అసలు ఏ రెండు దేశాల మధ్య తాము ఒత్తిడికి గురికావాలని కోరుకోవడం లేదని తేల్చి చెప్పారు. ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన విదేశాంగ విధానంపై తన వైఖరిని స్పష్టం చేశారు. భౌగోళిక రాజకీయ శత్రుత్వాల మధ్య చిక్కుకొనే పరిస్థితులకు కొలంబో వీలైనంత దూరంగా ఉంటుందని తేల్చి చెప్పారు. తాము ఓ వర్గం పక్షం వహించమన్నారు. భారత్–చైనాతో సంబంధాలను ఎన్‌పిపి ప్రభుత్వం సమతుల్యం చేసుకొంటూ వెళ్లాలని నిర్ణయించింది. 'భౌగోళిక రాజకీయ యుద్ధంలో మేము పోటీదాలం కాదు. భవిష్యత్తులో వాటిల్లో భాగస్వామి కాబోము. వీటిల్లో శాండ్‌విచ్ వలే నలిగిపోవాలనుకోవడం లేదు. ముఖ్యంగా భారత్–చైనా మధ్య ఇబ్బంది పడాలనుకోవడం లేదు. ఇరు దేశాలు మాకు విలువైన మిత్రులే. ఎన్‌పిపి ప్రభుత్వ హయాంలో మా స్నేహం మరింత బలపడుతుందని భావిస్తున్నాను. అదే సమయంలో ఐరోపా, పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాలతో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్నాం' అని తన విదేశాంగ విధానంపై దిసనాయకే కీలక విషయాలు వెల్లడించారు.

ప్రాంతీయ ఉద్రిక్తలు పెరుగుతున్న వేళ శ్రీలంక



సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి తటస్థ వైఖరి చాలా కీలకమని దిసనాయకే అభిప్రాయపడ్డారు. ప్రపంచ శక్తుల ఆధిపత్య పోరుకు శ్రీలంక దూరమన్నారు. అదే సమయంలో ఉభయ పక్షాలకు ప్రయోజకరంగా ఉండేలా దౌత్య, భాగస్వామ్యాలను కుదుర్చుకోవడంపై తాము దృష్టి పెడతామని పేర్కొన్నారు.

ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన దిసనాయకే సోమవారం బాధ్యతలు చేపట్టారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జయంత జయసూరియా దేశ 9వ అధ్యక్షుడిగా ప్రమాణం చేయించారు. అధ్యక్ష సచివాలయం ఇందుకు వేదికైంది. అనంతరం దిసనాయకే జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజాతీర్పును గౌరవిస్తూ అధికార మార్పిడి శాంతియుతంగా సాగేందుకు సహకరించిన తాజా మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేకు కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సింగ్ విద్యార్థిని కిడ్నాప్, గ్యాంగ్ రేప్

**దిండిగల్, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** తమిళనాడులో ఓ నర్సింగ్ విద్యార్థినిని దుండగులు ఎత్తుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. దిండిగల్ జిల్లా థేనిలో ఈ దారుణం జరిగింది. కళాశాల నుంచి ఆ యువతిని ఎత్తుకెళ్లిన దుండగులు మరొక ప్రాంతానికి తీసుకెళ్ళి అత్యాచారం చేశారు. ఆమెను అపస్మారక స్థితిలో ఉండగా దిండిగల్ రైల్వేస్టేషన్ వద్ద పోలీసులు కనుగొన్నారు. అనంతరం బాధితురాలిని దిండిగల్ పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. ఆమె పరిస్థితి విషమంగా వుంది. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు దిండిగల్ ఎస్‌పి తెలిపారు.

# యుఎస్‌కు బాగా దగ్గరైన భారత్ పిఎం

## అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి ప్రశంసలు

**న్యూయార్క్, సెప్టెంబరు 24:** భారత ప్రధాని అమెరికా పర్యటన సందర్భంగా అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. భారత దేశ చరిత్రలో అమెరికాకు బాగా దగ్గరైన ప్రధాని మోడీ అని, యుస్ చరిత్రలో భారత్‌కు బాగా దగ్గరైన అధ్యక్షుడు బైడెన్ అని ఆయన కొనియాడారు. ఇరు దేశాల ప్రజలకు ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న వీరిరువురి మధ్య చాలా స్నేహపూరిత సంబంధాలున్నాయని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న సాన్నిహిత్యానికి, సంబంధాలకు వీరి మధ్య ఉన్న స్నేహమే కారణమని పొగిడారు. భారత్ అమెరికా మధ్య పెరుగుతున్న స్నేహపూర్వక సంబంధాలు రెండు దేశాల్లో వ్యూహాత్మక, ఆర్థిక, సాయుధ, సాంస్కృతిక సహకారంలో వృద్ధికి సహకరిస్తాయని గార్సెట్టి అన్నారు. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌లు సభ్య దేశాలుగా ఉన్న క్వాడ్ శిఖరాగ్ర సదస్సును ఇండో–పసిఫిక్ ప్రాంతంలో సహకారానికి శక్తివంతమైన వేదికగా పేర్కొన్నారు. 'క్వాడ్ సదస్సు సభ్యదేశాల మధ్య ఒక విజన్, అభివృద్ధి, సహకారం, సమస్యల పరిష్కారం గురించి చర్చించే వేదిక. ఇండో–పసిఫిక్ సమస్యలకు పరిష్కారాలను రూపొందించడానికి మేము చురుగ్గా పని చేస్తున్నాం' అని గార్సెట్టి పేర్కొన్నారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నివాసంలో క్వాడ్ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇండో–పసిఫిక్ ప్రాంతంలో భాగస్వామ్య ఆందోళనలు, వ్యూహాలు, కూటమిలో భాగస్వాముల మధ్య సహ



కారం, భవిష్యత్తులో వేయాల్సిన అడుగులపై సదస్సులో నేతలు సమగ్రంగా చర్చించారు. సదస్సు సందర్భంగా 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరుతో సభ్య దేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. నాలుగు దేశాల కూటమి బలం ముందుకంటే పెరిగిందని క్వాడ్ పేర్కొంది.




# పుణె విమానాశ్రయం పేరు మార్పు!

**ముంబయి, సెప్టెంబరు 24:** పుణె విమానాశ్రయం పేరును జగద్గురు సంత్ తుకారాం మహరాజ్ పుణె అంతర్జాతీయ విమానాశ్రయంగా మారుస్తూ చేసిన ప్రతిపాదనలకు మహారాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్ర కేబినెట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తెలిపారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. ఒబిసి జాబితాలో మూడు కుంబి ఉపకులాలను చేర్చాలనే మరో కీలక నిర్ణయాన్ని కూడా మంత్రివర్గం తీసుకున్నట్లు సిఎం చెప్పారు. రూ.1,484 కోట్లతో శిరూర్ నుంచి ఛత్రపతి శంభాజినగర్ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. పన్ను చెల్లింపుదారుల ప్రయోజనాలను పరిరక్షించే జివిస్టీ యాక్ట్‌కు సవరణలు చేయడం, సకల సదుపాయాలతో స్పోర్ట్ ఫెసిలిటీ ఏర్పాటుకు క్రికెటర్ అజింక్య రహానేకు బాంద్రాలో స్థలం కేటాయించాలని కూడా మంత్రివర్గం నిర్ణయించినట్లు ఏక్‌నాథ్ షిండే చెప్పారు.

# వేతనంతో కూడిన నెలసరి సెలవు కావాలి

## ఐక్యరాజ్యసమితి వేదికపై గళమెత్తిన భారత మహిళ

**న్యూయార్క్, సెప్టెంబరు 24:** నెలసరి రోజుల్లో మహిళలకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలంటూ ఐక్యరాజ్యసమితి సమావేశంలో ఒడిశాకు చెందిన సామాజిక ఉద్యమకారిణి రంజితా ప్రియదర్శిని గళం విప్పారు. అప్పుడే మహిళలు జీతంలో కోత పడుతుందని ఆలోచించకుండా సెలవు తీసుకోగలుగుతారని వెల్లడించారు. అమెరికాలో న్యూయార్క్ నగరంలో 79వ సర్వసభ్య ప్రతినిధి సభలో సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నెలసరి విషయంలో సమాజంలో ఉన్న అపోహలను తొలగించేందుకు ఆమె కృషి చేస్తున్నారు. రెండోసారి ఐక్యరాజ్యసమితి సదస్సుకు హాజరైనందుకు గర్వంగా ఉంది. నెలసరి రోజుల్లో వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలన్నదే నా ప్రధాన లక్ష్యం. ఆ రోజుల్లో ఒకటి నుంచి రెండు రోజులు సెలవులు ఇవ్వాలి. జీతం ఇవ్వకపోతే ఏ మహిళ కూడా ఆ సెలవు తీసుకోదు. కెన్యాలో జరిగిన ఐక్యరాజ్యసమితి సదస్సులో తొలిసారి



ఈ విషయం గురించి ప్రస్తావించాను అని ప్రియదర్శిని తెలిపారు. కెన్యా సదస్సు అనంతరం ఒడిశా ప్రభుత్వం ఈ దిశగా నిర్ణయం తీసుకుందని ఆమె తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి పెయిడ్ పీరియడ్ లీవ్ ఇన్షియేటివ్‌ను అమలు చేసింది. అలాగే కర్ణాటక ప్రభుత్వం ఏడాదికి ఆ తరహాలో ఆరు సెలవులు ప్రకటించింది. కర్ణాటక ప్రభుత్వం చర్యను అభినందించిన ఆమె ఆ సెలవుల సంఖ్యను 12కు పెంచాలని తన పోరాటం వెనుక వ్యక్తిగతంగా ఎదుర్కొన్న అనుభవాలు కారణమని ఆమె తెలిపారు. ఆ సమయంలో తాను సెలవు కోరినందుకు తన మేనేజర్ నుంచి అవమానం ఎదుర్కొన్నానని, ఆ తర్వాత తాను ఉద్యోగానికి రాజీనామా చేశానని వెల్లడించారు. ఆమె ప్రయత్నాలు నెలసరి ఆరోగ్యం గురించి చర్చించేలా, ఆ దిశగా నిర్ణయాలు తీసుకునేందుకు దోహదం చేస్తున్నాయి.

ఇదిలా ఉంటే స్వాతంత్ర్య దినోత్సవం వేళ ఒడిశా ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పిన సంగతి తెలిసిందే. ఉద్యోగినుల కోసం ఒక రోజు నెలసరి సెలవు పాలసీని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఇది వరిస్తుందని వెల్లడించింది. ఈ పాలసీ తక్షణమే అమల్లోకి వస్తుందని అప్పట్లో ప్రభు త్వం పేర్కొంది. మహిళా ఉద్యోగులు ప్రతినెల తమ రుతుక్రమంలో తొలి లేదా రెండో రోజు ఈ సెలవును తీసుకునేలా దీన్ని రూపొం దించినట్లు తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్యం, శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ నిర్ణయం తీసు కున్నట్లు వెల్లడించింది.

# బీరూట్‌పై ఇజ్రాయెల్ మెరుపు దాడులు : 274 మంది మృతి

**జెరూసలెం, సెప్టెంబరు 24:** హెజ్బుల్లా ఉగ్రవాదులకు ఇజ్రాయెల్ సైన్యం చుక్కలు చూపిస్తున్నది. 2006 తర్వాత అత్యంత భీకరంగా దాదాపు 300 లక్ష్యాలపై దాడులు జరిపింది. ఇందులో 274 మంది మరణించగా, సుమారు 1,000 మంది గాయపడ్డారు. హెజ్బొల్లాపై గగనతలం నుంచి విరుచుకుపడతామని, ఇళ్లను ఖాళీచేసిన వెళ్లిపోవాలని దక్షిణ, తూర్పు లెబనాన్ ప్రజలను ఇజ్రాయెల్ సైన్యం హెచ్చరించింది. హెజ్బొల్లా ఆయుధగారాలపై దాడుల చేస్తామని చెప్పింది. దీంతో ప్రజలు లెబనాన్ రాజధాని నగరం బీరుట్ వైపు హుటాహుటిన కార్లు, తదితర వాహనాల్లో పరుగులు తీశారు. గత ఏడాది అక్టోబర్ నుంచి గత మంగళవారం పేజర్ల పేలుళ్లు జరిగే వరకు ఇజ్రాయెల్ దాడుల్లో సుమారు 600 మంది లెబనాన్ ప్రజలు మరణించారు. వీరిలో 100 మందికిపైగా సాధారణ ప్రజలు, మరిన్ని దాడులు చేయడానికి సైనిక ప్రధాన కార్యాలయం నుంచి ఆమోదం లభించిందని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. గలీలీలోని




ఇజ్రాయెల్ సైనిక స్థావరంపై డజన్లకొద్దీ రాకెట్లను ప్రయోగించామని హెజ్బుల్లా తెలిపింది. ఇజ్రాయెల్ చర్యలు సమూల నాశనం కోసం యుద్ధంతో సమానమని లెబనాన్ ప్రధానమంత్రి ఆరోపించారు. అక్టోబర్ 7 నాటి దాడుల రూపకర్త, హమాస్ అధినేత యాహ్యా సిన్వార్ మృతి చెందినట్లు ఇజ్రాయెల్ దళాలు అనుమా నిస్తున్నాయి. సుదీర్ఘ కాలంగా అతడి కదలికలు లేకపోవటంతో అతడు సజీవంగా ఉండచకపోవచ్చునని భావిస్తున్నాయి. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి.

# ఆహారంలో కల్తీ ఘటనలను సహించం

## ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ వార్నింగ్

**లక్నో, సెప్టెంబరు24:** సామాన్య ప్రజానీకం అనునిత్యం తీసుకునే జ్యూస్‌లు, పప్పుధాన్యాలు, బ్రెడ్ వంటి ఆహార పదార్థాలలో మానవ వ్యర్థాలు కలుస్తున్న ఘటనలు ఇటీవల కాలంలో తరచు వెలుగుచూస్తుండటంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సీరియస్ అయ్యారు. వీటిని అసహ్యకరమైన చర్యలుగా పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని, వీటివల్ల ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. ఆహారంలో కల్తీ ఘటనలపై మంగళవారం అత్యున్నత స్థాయి సమావేశాన్ని యోగి ఆదిత్యనాథ్ ఏర్పాటు చేశారు. అన్ని హోటళ్లు, దాబాలు, రెస్టారెంట్లు సహా ఆహార విక్రయశాలలపై తక్షణమే సమగ్ర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, పోలీస్, స్థానిక యంత్రాంగం మధ్య పూర్తి సమన్వయంతో తనిఖీలు జరపాలి. ఆహార భద్రత విషయంలో ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి యోగి స్పష్టం చేశారు.



# శంషాబాద్ నుంచి ఆరు నగరాలకు ఇండిగో సేవలు

## రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సిఇఒ ప్రదీప్ పణికర్




విమానాశ్రయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న పలువురు ప్రతినిధులు

**శంషాబాద్ సెప్టెంబరు24,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి దేశంలోని ఆరు నగరాలకు ఇండిగో విమాన సేవలను ప్రారంభించనున్నట్లు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సీఈవో ప్రదీప్ పణికర్ ప్రకటించారు. దేశియ విమాన కనెక్టివిటీని పెంచి విభిన్న సాంస్కృతిక గమ్యస్థానాలను అన్వేషించే ప్రయాణీకులకు హైదరాబాద్‌ను కేంద్రంగా మార్చడానికి ఇది ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అగర్తలాకు వారానికి నాలుగు సార్లు విమానాలు నడపనున్నారు. అదేవిధంగా మంగళవారం నుండి జమ్మూకు వారానికి మూడుసార్లు విమానాలు నడుస్తాయని ప్రకటించారు. సెప్టెంబరు 28 నుంచి ఆగ్రాకు వారానికి మూడుసార్లు విమానాలు నడుస్తాయి కాన్పూర్‌కు సెప్టెంబరు 27 నుండి వారానికి నాలుగుసార్లు అనుసంధానించబడుతుందని, సెప్టెంబరు 27నుంచి అయోధ్యకు వారానికి నాలుగు సార్లు ,ప్రయాగ్ రాజ్‌కు వారానికి మూడుసార్లు సెప్టెంబరు 28 నుంచి విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని తెలిపారు. కొత్త నెట్ వర్క్ గురించి జిహెచ్ ఐఎల్ సిఇఒ ప్రదీప్ పణికర్ మాట్లా డుతూ ప్రయాణీకులకు ప్రయాణ ఎంపికలకు మెరుగు పరిచే కొత్త దేశియ మార్గాలను ప్రవేశపెట్టడానికి మేము సంతోషిస్తున్నామని తెలిపారు. కనెక్టివిటిని మెరుగుపరచడానికి హైదరాబాద్‌కు అక్కడి నుండి అంతరాయంలేని ప్రయాణాన్ని సులభతరం చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# తమిళనాడులో ఎన్ఐఎ దాడులు


## హెచ్‌యుటి ఉగ్రవాద సంస్థ భర్తీలపై పక్కా సమాచారంతో కీలక పత్రాల జప్తు

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** భారత్‌లో ఐసిస్‌కు అనుకూల సంస్థగా పేరున్న హిజ్బ్ ఉత్ తహ్రీర్ (హెచ్‌యుటి) అనే నిషిద్ధ ఉగ్రవాద సంస్థ కార్యకలాపాల కోసం కొత్తగా భర్తీలు చేబట్టిన ట్లు అందిన వార్తలపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) తమిళనాడులో మంగళవారం నాడు ఏకంగా 11 చోట్ల దాడులు నిర్వహించింది. భారత్‌లో ఇస్లామిక్ పాలనకు కుట్ర పన్నుతున్నందుకు, ఐసిస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నందుకు హెచ్‌యుటిపై కేంద్రం ఇప్పటికే నిషేధం విధించడం తెలిసిందే. ఇంతకు ముందు మధ్యప్రదేశ్‌లో విధ్వంసం సృష్టించేందుకు ఈ సంస్థ చేసిన కుట్రలను ఎన్ఐతో పాటు ఆ రాష్ట్ర పోలీసులు భగ్నం చేయడంతో పాటు 16 మందిని అరెస్టు చేయడం తెలిసిందే. భారత్‌కు చెందిన యువతను జిహాద్‌కు వైపు మళ్లించేందుకు కట్ర పన్నడం, ఎంపిక చేసిన వారికి ఆయుధాల వినియోగం, పేలుడు పదార్థాల వాడ కంపై శిక్షణ ఇవ్వడం ఈ సంస్థ ఉగ్రవాదులు చేబట్టారు. తాజాగా తమిళనాడులో ఆ సంస్థ కొత్తగా భర్తీలు చేబట్టినట్లు అందిన వార్తలపై ఎన్ఐఎ పక్కా సమాచారంతో దాడులు నిర్వహించింది. ఈ సంస్థకు చెందిన ఉగ్రవాదులు జీవాయుధ ఆయుధాల వినియోగంలో కొత్తవారికి శిక్షణ ఇస్తున్నట్లు సమాచారం అందింది.

ఈ సంస్థపై చెన్నై సెంట్రల్ క్రైం బ్రాంచ్‌లో ఇప్పటికే కేసు నమోదు కాగా దీని ఆధారంగా ఎన్ఐఎ అధికా రులు మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చెన్నై, కన్యాకుమారి, పుదుకొట్టై తదితర ప్రాంతాలలో సోదాలు చేబట్టారు. ఈ సందర్భంగా కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ఉగ్రవాద సాహిత్యం, ఇతర వస్తువులను జప్తు చేశారు. అదుపులోకి తీసుకున్న వారిని రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు.

# హర్యానా యువత 'డంకీ'లుగా మారుతున్నారు: రాహుల్

**చండీగఢ్, సెప్టెంబరు 24:** హరియాణాలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ తీవ్రమైన విమర్శలు చేశారు. యువతకు బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి వైఖరి వల్లే హరియాణా యువత "డంకీ"లుగా మారుతున్నారన్నారు. రాష్ట్రంలోని యువతకు బిజెపి ప్రభుత్వం ఉపాధిని కల్పించకపోవడం వల్ల వారు గత్యంతరం లేక విదేశాలకు వెళ్తున్నారని పేర్కొన్నారు. అక్కడ వారు సరైన వసతి, ఆహారం లేకపోవడమే కాకుండా, చిత్రహింసలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా పర్యటన సమయంలో వారు తమ సమస్యలు చెప్పుకొని బాధపడ్డారని తెలిపారు. హరియాణా నుంచి విదేశాలకు వెళ్లిన వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పేర్కొంటూ వారు మాట్లాడిన వీడియోను షేర్ చేశారు. వీడియోలో కొందరు యువత మాట్లాడుతూ– తమ సొంత రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య



ఉండటం వల్ల తాము ఉపాధి కొసం విదేశాలకు వెళ్ళే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అక్కడ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని తెలిపారు. రాహుల్ గాంధీ వీడియోను షేర్ చేస్తూ 'హరియాణా ప్రజలు 'డంకీ'లుగా ఎందుకు మారుతున్నారు?' అంటూ ప్రశ్నించారు. బిజెపి చేస్తున్న తప్పుకు యువత తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ శిక్ష అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కారణంగానే వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లిదండ్రులను చూసుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోయిందని అన్నారు. హరియాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే యువత తమ కుటుంబాలకు దూరంగా ఉండే పరిస్థితి ఏర్పడకుండా ఇక్కడే ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఉద్యోగావకాశాలు లేకపోవడంతో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలి వెళ్లే వారిని 'డంకీ'లుగా పిలుస్తారు. అక్టోబర్ 5న హరియాణా ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికారంలో ఉన్న బిజెపి నుండి అధికారాన్ని హస్త గతం చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తోంది. రైతుల సమస్యలు, నిరుద్యోగాన్ని అస్త్రాలుగా చేసుకొని పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తోంది.

# బద్లాంపూర్‌లో అత్యాచార నిందితుడు ఎన్‌కౌంటర్

## మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర పడ్నవీస్ వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** మహారాష్ట్రలో గత ఆగస్టు నెలలో సంచలనం రేపిన బద్లాంపూర్‌లో నాలుగేళ్ల వయస్సు గల ఇద్దరు చిన్నారులపై అత్యాచార ఘటనలో నిందితుడు పోలీసుల ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. సోమవారం సాయంత్రం ముంబ్రా బైపాస్ రోడ్డు వద్ద ఈ ఘటన జరిగినట్లు మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర పడ్నవిస్ మంగళవారం మీడియాకు తెలిపారు. బద్లాంపూర్ అత్యాచార ఘటన అప్పట్లో మహారాష్ట్రలో పెను సంచలనం రేపింది. స్థానిక పాఠశాలలో చదువుకునే ఇద్దరు చిన్నారులపై అదే పాఠశాలలో స్వీపర్‌గా పనిచేసే అక్షయ్ షిండే దారుణానికి ఒడిగట్టగా ఆ ప్రాంత ప్రజలు వేల సంఖ్యలో పాఠశాల వద్ద ధర్నాకు ది గడం దుమారం రేపింది. అప్పట్లో ఆందోళనకు దిగిన వారిని సముదాయించేందుకు స్వయంగా సిఎం ఏక్‌నాథ్ షిండేతో పాటు ఇతర మంత్రులు రంగంలో దిగాల్సి వ చ్చింది. ఈ ఘాతుకానికి పాల్పడ్డ అక్షయ్ షిండేను వెంటనే అరెస్టు చేయగా అక్కడే చంపేయాలని స్థానికులు గొడవకు దిగగా అతికష్టం మీద నిందితుడిని పోలీసులు జైలుకు తరలించారు.

కాగా నిందితుడిని సోమవారం సాయంత్రం నవీ ముంబైలోని తలోజ జైలు నుంచి థానే జిల్లా నుంచి బద్లాంపూర్‌కు తీసుకు వెళుతుండగా 6.15 గంటల సమయంలో బైపాస్ రోడ్డు వద్ద ఏఎస్ఐ నీలేష్ మోరే వద్ద వున్న రివాల్వర్‌ను లాక్కుని కాల్పులకు దిగి పారిపోయేందుకు యత్నించాడు. ఈ ఘటనలో ఏఎస్ఐ తృటిలో తప్పించుకోగా పక్కనే వున్న మరో పోలీసు అధికారి అక్షయ్ షిండేపై నేరుగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ షిండేను వెంటనే సమీపం లోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను చని పోయినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనలో పోలీసులు ఆత్మరక్షణ కోసమే కాల్పులు జరి పారని దేవేంద్ర పడ్నవిస్ తెలిపారు. ఈ ఘట నపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# లెజెండ్స్ లీగ్‌లో సూపర్ స్టార్స్ హవా



## 26 పరుగుల తేడాతో గుజరాత్ గ్రేట్స్ ఓటమి

**ఢిల్లీ:** లెజెండ్స్ లీగ్ క్రికెట టోర్నమెంట్‌లో సదరన్ సూపర్ స్టార్స్ హవా కొనసాగింది. ఈ లీగ్‌లో భాగంగా సదరన్ సూపర్ స్టార్స్‌తో జరిగిన మ్యాచ్‌లో శిఖర్ ధవన్ సారథ్యం వహిస్తున్న గుజరాత్ గ్రేట్స్ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ధవన్ హాఫ్ సెంచరీతో రాణించినప్పటికీ దినేశ్ కార్తీక్ నేతృత్వంలోని సదరన్ సూపర్ స్టార్స్‌పై పైచేయి సాధించ లేకపోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన సూపర్ స్టార్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది. చతురగా డిసిల్వ 28 బంతుల్లో 53 పరుగులతో నాటౌట్‌గా, 6 ఫోర్లు, 2 సిక్సర్లతోఓ మెరుపు అర్ధ సెంచరీ చేసి రాణించాడు. మార్టిన్ గప్తిల్ 22 పరుగులు, హామిల్టన్ మసకద్జ 20 పరుగులు, దినేశ్ కార్తీక్ 18 పరుగులు చేశారు. కేదార్ జాదవ్ ఒక పరుగు, పార్థివ్ పటేల్ 4 పరుగులు, పవన్ నేగి 2 పరుగులతో సింగిల్ డిజిట్ స్కోరుతో విఫలమయ్యారు. గురజాత్ గ్రేట్స్ బౌలర్లలో మనన్ శర్మ ఏకంగా 6 వికెట్లు పడగొట్టాడు. ప్లంకెట్, ప్రసన్న తలో వికెట్ దక్కించుకున్నారు.. అనంతరం నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన గుజరాత్ గ్రేట్స్ శిఖర్ ధవన్ మినహా ఎవరూ రాణించలేకపోవడంతో నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 118 పరుగులు మాత్రమే చేయగలిగింది. ధవన్ 48 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 52 పరుగులు చేశాడు. గత మ్యాచ్‌లో సెంచరీ చేసిన మోర్నీ వాన్ విక్ ఈ మ్యాచ్‌లో 15 పరుగులకే ఔటయ్యాడు. లెండిల్ సిమన్స్ 7 పరుగులు, మొహమ్మద్ కైఫ్ 5 పరుగులు, అస్గర్ అఫ్ఘాన్ 3 పరుగులు, మనన్ శర్మ 10 పరుగులు చేశారు. సదరన్ సూపర్ స్టార్స్ బౌలర్లలో పవన్ నేగి 3 వికెట్లు, అబ్దుల్ రజాక్ 2 వికెట్లు, చతురంగా డిసిల్వ, కేదార్ జాదవ్ చెరో వికెట్ పడగొట్టారు.




# బంగ్లా టెస్ట్‌కు టీమిండియాలో మార్పు

## బరిలోకి అదనపు స్పిన్నర్ ఎంటర్

**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టు సిరీస్‌ను కూడా కైవసం చేసుకు నేందుకు టీమిండియా పట్టుదలను కనపరుస్తోంది. ఇందుకు టీమిండియా జట్టును మరింత పటిష్ట పరచే దిశాగా ప్లేయర్లకు బాధ్యతలు అప్పగించే యత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీ నుండి కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరగబోయే రెండో టెస్ట్ మ్యాచ్ కోసం టీమిండియాలో స్వల్ప మార్పు జరగనుంది. కాన్పూర్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలించే అవకాశం ఉండటంతో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు టీమిండియాలోకి అదనపు స్పిన్నర్‌ను బరిలోకి దించాలని యోచన చేస్తోంది.

ఈ లెక్కన తొలి టెస్టులో ఆడిన పేసర్ ఆకాశ్‌దీప్ స్థానంలో కుల్దీప్ యాదవ్ తుది జట్టులోకి వచ్చే ఛాన్స్ ఉంది. ఇప్పటికే అశ్విన్, జడేజా వంటి నాణ్యమైన స్పిన్నర్లు జట్టులో ఉన్నారు. వీరికి కుల్దీప్ తోడైతే స్పిన్ ఫ్రెండ్లీ ట్రాక్‌పై ప్రత్యర్థికి కష్టాలు తప్పవు. అశ్విన్, జడేజా, కుల్దీప్‌తో పాటు, పేసర్లుగా బుమ్రా, సిరాజ్ బరిలోకి దిగడం దాదాపు ఖారరైంది. బ్యాటింగ్ విషయానికి వస్తే ఈ విభాగంలో ఎలాంటి మార్పులూ ఉండకపోవచ్చు. తొలి టెస్టులో ఆడిన బ్యాటర్లే రెండో టెస్టులోనూ బరిలోకి దిగే అవకాశం ఉంది.

ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, రోమత్ శర్మ, వన్‌డౌన్‌లో శుభ్‌మన్ గిల్, నాలుగో స్థానంలో విరాట్ కోహ్లీ, ఐదో ప్లేస్‌లో రిషబ్ పంత్, ఆరో స్థానంలో కేఎల్ రాహుల్ బరిలోకి దిగడం దాదాపుగా ఖరారైంది. వీరిలో రోహిత్, కోహ్లీ, రాహుల్ మినహా మిగిలిన ముగ్గురూ మంచి టచ్‌లో ఉన్నారు. మొత్తంగా చూస్తే రెండో టెస్టులో భారత్ ఒకే ఒక మార్పుతో బరిలోకి దిగి అవకాశం ఉంది. కాగా, చెన్నై వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో టీమిండియా 280 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

ఫలితంగా రెండు మ్యాచ్ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో వెళ్లింది. ఈ మ్యాచ్ భారత్ అన్ని విభాగాల్లో సత్తా చాటి పర్యాటక జట్టుపై సంపూర్ణ ఆధిపత్యం చలాయించింది. తాజాగా త్వరలోకాన్పూర్‌లో జరగనున్న రెండోటెస్టు మ్యాచ్ లోనూ ఆధిక్యం సంపాదించే జోరులో టీమిండియా బరిలోకి దిగనుంది.

# మహిళల టెన్నిస్‌లో సహజ, రష్మికి బెస్ట్ ర్యాంకింగ్స్

**ఢిల్లీ:** మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో భారత్ రైజింగ్ స్టార్స్, తెలంగాణ కీడాకారిణులు యామలపల్లి సహజ, భమిడిపాటి శ్రీవల్లి రష్మిక కెరీర్ బెస్ట్ ర్యాంక్‌లను అందుకున్నారు. మహిళల టెన్నిస్ సంఘం ర్యాకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ తాజా ర్యాంకింగ్స్‌లో 23 ఏళ్ల సహజ మూడు స్థానాలు ఎగబాకి 295వ స్థానంలోనూ, 22 ఏళ్ల రష్మిక 22స్థానాలు పురోగతి సాధించి 318వ స్థానంలో నిలిచారు. కాగా సహజ భారత్ నెంబర్ వన్‌గా కొనసాగుతుండగా,రష్మిక భారత్ మూడో ర్యాంక ర్‌గా ఉంది. ఈ ఏడాది సహజ అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) సర్క్యూట్‌లో నిలక డగా రాణిస్తోంది. మొత్తం 23 టోర్నీల్లో పోటీ పడింది. 29 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, మరో 22 మ్యాచ్‌ల్లో పరాజయం పాలైంది. లాస్‌ఎంజెలిస్‌లో జరిగిన అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య మహిళల15 టోర్నీలో సహజ సింగిల్స్ విభాగంలో టైటిల్‌సాధించింది. మరోవైపు రష్మిక కూడా ఆకట్టుకునే ప్రదర్శన చేసింది. ఇండోర్‌లో జరిగిన టెన్నిస్ సమాఖ్య మహిళల 35 టోర్నీలో సింగిల్స్ టైటిల్‌ను రష్మిక సొంతం చేసుకుంది.



# ఉమెన్ వరల్డ్ కప్ మ్యాచ్‌లకు మహిళా అంపైర్లు

## ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ కీలక నిర్ణయం

**ఢిల్లీ:** వచ్చే నెల నుండి జరగబోతున్న ఐసీసీ మహిళల టీ20 వర్ద్ కప్-2024 టోర్నమెంట్‌ను ఈ సారి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ సరికొత్తగా నిర్వహించనుంది. అందులో భాగంగానే గత సీజన్లకు భిన్నంగా పలు మార్పులకు శ్రీకారం చుట్టింది. మరో 9 రోజుల్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ఈ క్రీడా పండుగ ఆరంభం కానుంది. ఇప్పటికే అధికారిక పాటను విడుదల చేసిన క్రికెట్ కౌన్సిల్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. మహళల వరల్డ్ కప్‌ను మరింత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున ఈ టోర్నమెంట్‌కు మహిళలనే అంపైర్లుగా ఎంపిక చేసింది. మెగా టోర్నీ మ్యాచ్ల బాధ్యతలను పూర్తిగా మహిళలకే అప్పగిస్తూ మంగళవారం క్రికెట్ కౌన్సిల్ సంచలన ప్రకటన చేసింది. ఈ టీ20 వరల్డ్ కప్ కోసం 10 మందితో కూడిన మహిళా అంపైర్లను ఎంపిక చేసింది. అంతేకాకుండా ముగ్గురు మ్యాచ్ రిఫరీలుగా కూడా మహిళలనే తీసుకుంది. వరల్డ్ కప్ మ్యాచ్లకు అంపైరింగ్ చేయనున్న వారిలో క్లెయిర్ పొలొసాక్ అందరి కంటే అనుభజ్ఞురాలు. మరో విశేషం ఏమిటంటే భారత్‌కు చెందిన జీఎస్ లక్ష్మి మ్యాచ్ రిఫరీగా అవకాశం లభించింది. కాగా మహిళల టీ29 వరల్డ్ కప్ టోర్నీ మహిళా అంపైర్లుగా రెస్ అగెస్‌బ్యాగ్, కిమ్ కాటన్, ఖనాఖ దంబనవన, అన్నా హ్యారస్, నిమలి పెరేరా, క్లెయిర్ పొలొసాక్, విందా రథీ, సూరెడ్‌ఫెర్నో, ఎలోసీ షెరిడాన్, జాక్విలిన్ విలియమ్స్ ఉన్నారు. అలాగే మ్యాచ్ రిఫరీలుగా శాంద్రే ఫ్రిట్జ్, జీఎస్ లక్ష్మి, మిచెల్ పెరేరా వ్యవహరించనున్నారు.

# వన్డే సిరీస్ భారత్ కైవసం

## 2-0తో చిత్తుగా ఓడిన ఆస్ట్రేలియా

## 26న నామమాత్రపు మ్యాచ్

**ఢిల్లీ:** ఆస్ట్రేలియా యువ జట్టుపై భారత్ అండర్-19 క్రికెట్ టీమ్ ఘన విజయం సాధించింది. పుదుచ్చేరి వేదికగా రెండో యూత్ వన్డేలో కంగారూ టీమ్‌ను 9 వికెట్ల తేడాతో భారత్ మట్టికరిపించింది. తద్వారా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. కాగా 3 వన్డేలు, 2 యూత్ టెస్టులు ఆడేందుకు ఆస్ట్రేలియా ఇండియా పర్యటనకు వచ్చింది. ఇందులో భాగంగా తొలి వన్డేలో భారత్ జట్టు ఆస్ట్రేలియాను 7 వికెట్ల తేడాతో ఓడించింది.

ఈ క్రమంలో జరిగిన రెండో వన్డేలోనూ ఆకాశమే హద్దుగా చెలరేగింది. పుదుచ్ఛేరిలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా తొలత బ్యాటింగ్ చేసింది. కంగారూ టీమ్‌లో బ్యాటింగ్ ప్రారంభించిన ఆడిషన్ షెరీఫ్ 39 పరుగులు చేశాడు. తదుపరి క్రిస్టియన్ హోవే 28 పరుగులు చేయగా, మగిలిన వాళ్లంతా చేతులెత్తేశారు. దీంతో 49.3 ఓవర్లలో ఆస్ట్రేలియా కేవలం 176 పరుగులు మాత్రమే చేసి ఆటౌట్ అయింది. భారతన బౌలర్లలో సమర్థ్ నాగరాజ్ 2 వికెట్లు, మొహ్మద్ ఎనాన్, 2 వికెట్లు, కిరణ్ చోర్మాలే 2 వికెట్లు పడగొట్టగా, యుధాజిత్ గుహ, హార్ధిక్ రాజ్‌లు ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన బరత్ అండర్-19 జట్టు 22 ఓవర్లలనే పని పూర్తి చేసింది. ఓపెనర్ సాహిల్ పరేఖ్ 75 బంతుల్లో 14 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 109 పరుగులతో అజేయంగా నిలిచాడు. మరో ఓపెనర్ రుద్ర పటేల్ 10 పరుగులు చేసి విఫలం కాగా, వన్‌డౌన్ బ్యాటర్ అభిజ్ఞాన్ కుందు మరో బ్యాటర్ సాహిల్ జోడీ స్కోరు బోర్డును పరుగులెత్తించారు. 50 బంతుల్లో 53 పరుగులతో నాటౌట్‌గా నిలిచి సాహిల్‌తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

వీరిద్దరి అద్భుత ప్రదర్శన కారణంగా భారత్ యువ జట్టు 9 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసి సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. సాహిల్ పరేఖ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించగా, ఇరు జట్ల మధ్య ఈ నెల 26వ తేదీన నామమాత్రపు మూడో వన్డే మ్యాచ్ జరగనుంది. మూడో వన్డేకు భారత్ తుది జట్టులో మహ్మద్ అమాన్ (కెప్టెన్), రుద్ర పటేల్, సామిలన పరేఖ్, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), కెపి కార్తికేయ, కిరణ్ చోర్మాలే, హార్ధిక్ రాజ్, నిఇచల్ కుమార్, మొహ్మద్ ఎనాన్, యుధాజిత్ గువా, సమర్థ్ నాగరాజ్ ఉన్నారు.

# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సరికొత్త రికార్డులు నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మంగళవారం నాటి ట్రేడింగ్‌లో సరికొత్త మైలురాళ్లను అందుకున్నాయి. సెన్సెక్స్ తొలిసారి 85వేల మార్కును దాటగా, నిఫ్టీ కూడా తొలిసారి 26వేల స్థాయిని దాటింది. సెన్సెక్స్ ఉదయం 84,860.73 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత లాభాల్లోకి వచ్చింది. రోజంతా ఒడుదుకుడులు ఎదుర్కొం ది. ఇంట్రాడేలో 85,163.23 పాయింట్ల జీవనకాల గరిష్టా లను నమోదు చేసింది. చివరికి 14.57 పాయింట్ల నష్టంతో 84,914.04 పాయింట్ల వద్ద ముగి సింది. నిఫ్టీ ఇంట్రాడేలో 26,011.55 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి కేవలం ఒక్క పాయింట్ లాభం తో 25,940.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.83.66గా ఉంది. టాటాస్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు లాభ పడ్డాయి. హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, టైటాన్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 75 డాలర్లు వద్ద, బంగారం ఔన్సు 2657 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. ఆర్కేడ్ డెవలపర్స్ మంగళవారం 37 శాతం ప్రీమియంతో లిస్టయ్యింది. ఇష్యూ ధర రూ.128 కాగా, బిఎస్‌ఇలో రూ.175.90 వద్ద ఈ స్టాక్ ట్రేడింగ్‌ను ఆరంభించింది. తర్వాత 48 శాతం వరకు లాభపడి రూ.190కు పెరిగింది. చివరికి 165.86 వద్ద ముగిసింది. ఎన్‌బిఎఫ్‌సి నార్త్ ఆర్క్ కేపిటల్ 33శాతం ప్రీమియంతో మంగళవారం ఎక్ఛేంజీల్లో లిస్టయ్యింది. ఇష్యూ ధర రూ.263 కాగా, బిఎస్‌ఇలో రూ.351 వద్ద నమోదైంది. ఆఖరికి రూ.322 వద్ద ముగిసింది.



లాజిస్టిక్ కంపెనీ వెస్టర్న్ క్యారియర్స్ లిమిటెడ్ ఒక శాతం డిస్కౌంట్‌తో లిస్టింగ్‌ను ఆరంభించింది. ఇష్యూ ధర రూ.172 కాగా, 170 రూపాయల వద్ద నమోదైంది. చివరికి 159.4 రూపాయల వద్ద షేర్ ధర ముగిసింది.

# అనిల్ అంబానీ కుమారుడిపై సెబి కొరఢా..




**ముంబై, సెప్టెంబర్ 24:** చరిత్ర ఊహించని పురోగతితో తిరిగి దివాలా తీసిన వ్యాపారవేత్త అనిల్ అంబానీ ఇటీవల వార్తల్లో నిలిచారు. అయితే కొన్ని వారాల కిందట మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి భారీ పెనాల్టీ విధించడంతో పాటు స్టాక్ మార్కెట్లలో పార్టిసిపేట్ చేయకుండా నిషేధం విధిం చిన విషయం విదితమే. ఈ క్రమంలో అనిల్ అంబానీకి మరో పెద్ద షాక్ తగి లింది. వాస్తవానికి అనిల్ అంబానీ కమ్ బ్యాక్ వెనుక అతని కుమారుడు జై అన్మోల్‌అంబానీ చాలా కీలకపాత్ర పోషిం చిన విషయంవిదితమే. తాజాగామార్కెట్ రెగ్యులేటరీ సంస్థ యువ వ్యాపారవేత్తపై రూ.కోటి పెనాల్టీ విధించింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ రుణాల విషయంలో గుర్తించిన అవకతవకల వ్యవహారంలో ఈ యాక్షన్ తీసుకుంది. జై అన్మోల్ మొత్తం జనరల్ పర్పస్ వర్కింగ్ కేపిటల్ లెండింగ్, రిలయన్స్ కేపిటల్‌తో సహా ఇతర రిలయన్స్ ఎడిఎజి గ్రూప్ కంపెనీలకు ఈ జిపిసిఎల్ సంస్థలు అందించే తదుపరి రుణాలకు సంబంధించి సహేతుమైన శ్రద్ధ చూపలేదని రెగ్యులేటర్ ఆరోపించింది. ఇదే క్రమంలో రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్ చీఫ్ రిస్క్ ఆఫీసర్ కృష్ణన్ గోపాలకృష్ణన్‌పై రెగ్యులేటర్ రూ.15 లక్షల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని 45 రోజుల్లోగా చెల్లించాలని ఇద్దరిని ఆదేశించినట్లు సెబి తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అంబానీ తనయుడు వీసా కేపిటల్ పార్టనర్‌లకు రూ.20 కోట్లు, అక్యురా ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.20 కోట్ల అన్‌సెక్యూర్డ్ లోన్ కోసం ఆమోదం తెలిపినట్లు సెబి తన దర్యాప్తులో గుర్తించింది. సెబి ఈ వ్యవహారానికి సంబంధించిన మెయిల్ కాన్వర్జేషన్ గుర్తించింది. దీనిప్రకారం జై అన్మోల్ అంబానీ కంపెనీకి చెందిన రోజువారీ కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోందని, అయితే తాను కంపెనీ రెగ్యులర్ కార్యక్రమాల్లో లేనని వెల్లడించడం అంగీకరించబడదని సెబి పేర్కొంది. దాదాపు 5యేళ్లకిందట రిలయన్స్‌హోమ్‌ఫైనాన్స్ నుంచి నిధుల మళ్లింపు వ్యవహారంతో మోసపూరిత పథకంలో పాల్గొన్నారని ఆరోపిస్తూ అనిల్‌అంబానీని సెక్యూరిటీస్ మార్కెట్ నుంచి సెబి 5యేళ్లు బ్యాన్ చేసింది. ఇదేక్రమంలో అనిల్‌అంబానీపై ఏకంగా రూ.25కోట్లు జరిమానా కూడా విధించింది. ఈ నిషేధ కాలంలో ఏదైనా లిస్టెడ్‌కంపెనీ లేదా మార్కెట్ మధ్యవర్తిలో కీలక మైన మేనేజర్ లేదా డైరెక్టర్ పాత్రలను నిర్వహించకుండా ఆదేశించింది.

# తొలిరోజే ఆర్కేడ్ డెవలపర్స్ ప్రీమియం లిస్టింగ్

**ముంబై, సెప్టెంబర్ 24:** ఆర్కేడ్ డెవలపర్స్ కంపెనీ మంగళవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. బిఎస్‌ఇలో ఇష్యూ ధర కంటే 37.5 శాతం ప్రీమియం ధర రూ.176 వద్ద ఒక్కో షేరు లిస్ట్ అయింది. ఇది వాస్తర గ్రేమార్కెట్ ప్రీమియం ధర కంటే తక్కువ రేటుకు మార్కెట్లో జాబితా అయింది. కంపెనీ ఫ్రెష్ ఇష్యూ, ఆఫర్ ఫర్ సేల్ కలిగి మార్కెట్ల నుంచి రూ.410 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఈ క్రమంలో ఇష్యూకి ఇన్వెస్టర్ల నుంచి భారీగా స్పందన రావడంతో 106 సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.122.40 కోట్లను సమీకరించింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపిఒను సెప్టెంబర్ 16 నుంచి సెప్టెంబర్ 20 వరకు ఓపెన్‌లో ఉంచింది. మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపిఒ, ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో విజయవంతంగా జాబితా అయ్యింది. ఈ క్రమంలో కంపెనీ తన స్టాక్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.121-128గా ఉంచింది. అలాగే లాట్ పరిమాణాన్ని 110 షేర్లుగా ప్రకటించింది. దీంతో రిటైల్‌ఇన్వెస్టర్లు కంపెనీ ఐపిఒలో పాల్గొనేందుకు రూ.14,080 ఇన్వెస్ట్‌చేశారు. అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులు ఆఫర్‌కు 163.16 రెట్లు, సంస్థాగతేతర పెట్టుబడిదారుల కోటా 162.75 రెట్లు, రిటైల్ వ్యక్తిగత పెట్టుబడిదారుల భాగం 50.65 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను పొందింది. కంపెనీ ముంబై అంతటా ప్రధాన ప్రదేశాల్లో బలమైన పట్టుతో ప్రాజెక్టులను నిర్వహిస్తోంది.

# విమానయాన రంగంలోకి కొత్త సంస్థ


**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** దేశ విమాన యాన రంగంలోకి మరో కొత్త సంస్థ ప్రవేశించబోతోంది. దేశీయంగా విమాన సర్వీసులు నడిపేందుకు శంఖ్ ఎయిర్‌కు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించేందుకే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) నుచి ఆమోదం తెల పాల్సి ఉంటుంది. కంపెనీ వెబ్‌సైట్ ప్రకారం, దేశంలోని ప్రధాన నగరాల మధ్య రాకపోకలు సాగించనున్నట్లు శంఖ్ ఎయిర్ పేర్కొంది. ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉన్న మార్గాలతో పాటు డైరెక్ట్ సర్వీసులు తక్కువగా ఉన్నమార్గాల్లో సేవలు అందించనున్నట్లు పేర్కొంది. ఎఫ్‌డిఐ, సెబి వంటి నియంత్రణ సంస్థల నుంచి కూడా ఆమోదం పొందాల్సి ఉంటుందని పౌర విమానయాన శాఖ తెలిపింది. దేశీయ విమానయాన రంగంలో ఇండిగో ప్రస్తుతం 63శాతం వాటాతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. మరోవైపు టాటాలకు చెందిన ఎయిరిండియా కూడా తన కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఓ వైపు పెద్ద పెద్ద ఎయిర్‌లైన్స్ మరింత వేగంగా ఎదుగుతుండగా,



చిన్న చిన్న సంస్థలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయి. గోఫస్ట్ సంస్థ గతేడాది కార్యకలాపాలు నిలిపివేసింది. స్పైస్‌జెట్ కూడా నష్టాలకు ఎదురీదుతోంది. ఈ క్రమంలో మార్కెట్ వాటాను కోల్పోతోంది. తాజాగా ఓ క్రెడిటర్ నుంచి దివాలా నోటీసు అందుకుంది. ఈ నేపథ్యంలో ఆకాశ ఎయిర్, ఫ్లై91 వంటి కొత్త సంస్థలు మార్కెట్లోకి ప్రవేశించగా, శంఖ్ ఎయిర్ ఎంట్రీకి సిద్ధమవుతోంది.

# ఇండియాలో విస్తరణకు చూస్తున్న జెపి మోర్గాన్

**ముంబై, సెప్టెంబర్ 24:** ప్రపంచదేశాలతో పోలిస్తే భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల చూపు భారత్‌పై పడింది. గత కొన్నేళ్లుగా దేశంలోకి వివిధ రంగాల్లో ఇన్వెస్ట్‌మెంట్‌లు భారీగా పెరుగుతున్నాయి. దీంతో వివిధ అంతర్జాతీయ సంస్థలు తమ కార్యకలాపాలను భారత్‌లో కూడా విస్తరించాలని చూస్తున్నాయి. తాజాగా ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ జెపి మోర్గాన్ భారతదేశంలో తన కార్యకలాపాలను పెంచుకోవాలని యోచిస్తోంది. దాని ఉన్నతాధికారి ఫిలిప్పో గోరీ మాట్లాడుతూ, భారత్‌లోకి వచ్చే క్లయింట్లతో చర్చలు జరపడానికి, డీల్స్ చేసుకోవడానికి అమెరికా తర్వాత ఇక్కడ కార్యకలాపాలను మరింత విస్తరించాలనిచూస్తున్నట్లు తెలిపారు. హెల్త్‌కేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలలో లావాదేవీలే కాకుండా, ఇండియా ఫర్ ఇండియా, ఇండియా ఫర్ ది వరల్డ్ వంటి డీల్ మేకింగ్ కార్య కలాపాల ద్వారా భారత్‌కు వచ్చే క్లయింట్ల సంఖ్య పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ఇక్కడి నుంచి అన్ని దేశాలతో వ్యాపార కనెక్టివిటీని పెంచుకోవడానికి విస్తరణ చాలా అవసరమని గోరీ చెప్పారు. ఒకప్పుడు అమెరికా తర్వాత చైనా వ్యాపార పెట్టుబడులకు గమ్యస్థానంగా ఉండగా, ఇటీవల కాలంలో ఆ ధోరణి పూర్తిగా మారిపోయింది. అక్కడి అంతర్జాతీయ సంస్థలు క్రమంగా భారత్‌కు తరలి వస్తున్నాయి. దాంతో ఇతర దేశాల ప్రతినిధులు, పెట్టుబడిదారులు భారత్‌కు వస్తుండడంతో ఇండియాను ముఖ్యమైన వ్యాపార నిర్వహణ దేశంగా జెపి మోర్గాన్ భావిస్తున్నట్లు గోరీ పేర్కొన్నారు. ఇప్పటికే చాలా కంపెనీలు చైనా నుంచి తమ కార్యకలాపాలను భారత్‌కు షిఫ్ట్ చేశాయి. ప్రస్తుతం ఈ తరలింపు తక్కువగా కనిపిస్తున్నప్పటికీ రానున్న 5, 10, 15 సంవత్సరాలలో ఇది మరింత ఎక్కువ అవుతుంది. ఎందుకంటే భారత్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ ఉన్న సానుకూల అంశాల కారణంగా పెట్టుబడిదారులకు భారత్‌కు ఒక పెద్ద గమ్యస్థానంగా మారుతుందని గోరీ అన్నారు.




# 5 కోట్ల మార్కు దాటిన ఫండ్ ఇన్వెస్టర్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** ఈయేడాది సెప్టెంబర్‌లో దేశీయ మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) పరిశ్రమ 5 కోట్ల ఇన్వెస్టర్ల మైలురాయిని చేరుకుంది. ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులకు ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తుండడం, ఎంఎఫ్ పరిశ్రమలో కొత్త ఫండ్ ఆఫర్లు పెరగడం ఇందుకు దోహదపడిందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. గడచిన 10 నెలల్లోనే కొత్తగా కోటి మంది ఇన్వెస్టర్లు ఎంఎఫ్ విభాగంలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. గతంలో పరిశ్రమ కోటి మంది పెట్టుబడిదారులను చేరేందుకు 21 నెలలు పెట్టగా, 2కోట్ల నుంచి 4 కోట్లకు చేరేందుకు 26 నెలల సమయం మాత్రమే పట్టింది. ఈక్విటీ పెట్టుబడులు పెరగడం వల్లనే ఎంఎఫ్‌లో కొత్త ఇన్వెస్టర్లు వేగంగా చేరుతున్నారని పరిశ్రమ ఎగ్జిక్యూటివ్‌లు స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా దేశంలో దీర్ఘకాలానికి పెట్టుబడులకు విశ్వాసం పెరుగుతోంది. ఈక్విటీ మార్కెట్లతో పాటు మూలధన మార్కెట్లలోనూ పెట్టుబడిదారులు సొమ్ము పెట్టాలని ఆశిస్తున్నామని మిరే అసెట్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ సిఇఒ స్వరూప్ ఆనంద్ మొహంతి అన్నారు. ఈక్విటీ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు గడచిన యేడాది కాలంలో దాదాపు 30శాతం పెరిగాయి. ఇదే సమయంలో ఫండ్ పరిశ్రమ కొత్త ఫండ్ ఆఫర్లు తీసుకొచ్చింది. దాని వల్ల గతనాలుగునెలల్లో పరిశ్రమ ఏకంగారూ.48,735 కోట్లను సేకరించాయని ఎస్‌బిఐ ఎంఎఫ్ జాయింట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పేర్కొన్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.